పోరాట స్ఫూర్తి మేడే

- కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొడుదాం
- 5 రోజుల పనిదినాలు..6గంటల పని దినం సాధించుకుందాం
- సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నేడు కార్మిక మహా ప్రదర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వాతంత్య్రం వచ్చి 75 ఏండ్లు దాటిన నేటికీ దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయ్.. కానీ తగ్గడం లేదు. అందుకని ఆర్థిక స్వాతంత్య్రం వచ్చినప్పుడు నిజమైన స్వాతంత్య్రం వచ్చినట్టే. మోడీ పదేండ్ల పాలనలో సంపాదన కేంద్రీకరణ తప్పిస్తే.. వికేంద్రీకరణ జరగలేదు. కార్పొరేట్ శక్తులకు లాభం తప్పా.. కార్మికులకు కష్టజీవులకు ఒరిగింది ఏమీ లేదు. నిజ వేతనాలు నానాటికీ దిగజారిపోతున్న పరిస్థితి. మోడీ ఎన్నికల ముందు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి..ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. పర్మినెంట్ జాబ్స్ లేవు. కేవలం టెంపరరీ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్స్, పీస్ రేట్ పద్ధతుల్లో ప్రయివేటు, ప్రభుత్వ సంస్థల్లో రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. ఫలితంగా దేశంలోని కార్మికుల బతుకులు గ్యారంటీ లేనివిగా తయారయ్యాయి. తుమ్మితే ఊడిపోయే ముక్కులాగా.. దినదిన గండం నూరేండ్ల ఆయుష్ష అన్నట్టుగా మారింది. కాబట్టి ప్రయివేటు లేదా ప్రభుత్వ రంగంలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు కావాలని సీఐటీయూ డిమాండ్ చేస్తున్నది. సమాన పనికి సమాన వేతనమివ్వాలని కోరుతున్నది. శ్రామిక మహిళలపై శ్రమ దోపిడి వేధింపులు, వివక్షత ఎక్కువయ్యాయి. అందుకు స్కీమ్ వర్కర్స్ ప్రత్యక్ష ఉదాహరణ అని చెబుతున్నది. కావునా మేడే స్ఫూర్తితో కార్మిక లోకం ఏకమై.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుదాం. మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను ఈ ఎన్నికల్లో ఓడిద్దామని కార్మికులకు సీఐటీయూ పిలుపునిస్తోంది.

ప్రస్తుతం పెరిగిన టెక్నాలజీ, ఉత్పత్తి.. మొత్తం కార్పొరేట్ శక్తుల అధీనంలో ఉంటుంది. 140 కోట్ల మంది ప్రజలకు ఈ టెక్నాలజీ ప్రతిఫలాలు దక్కడం లేదు. అందుకని 8 గంటల పనిదినం స్థానంలో 6 గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టాలని సీఐటీయూ డిమాండ్ చేస్తున్నది. వారానికి అయిదు రోజుల పనిని కల్పించాలి. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలో వారానికి 5 రోజులు.. రోజు 6 గంటల పనిదినం అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలు, హక్కులను రక్షించుకోవాలి. కార్మిక వర్గం ఐక్యతను మరింత బలపర్చాలి. మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్, మతోన్మాద బీజేపీ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి.

కార్మిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలి



గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ పరిధిలో ఉన్న అన్ని యూనియన్లు, అడ్డాలలో ఉదయం 9గంటలలోపు జెండా ఆవిష్కరణలు పూర్తి చేసుకోవాలి. 10గంటలకు వైఎంసీహెచ్ చౌరస్తా నారాయణగూడ నుంచి ప్రారంభం కానున్న ప్రదర్శనలో తప్పకుండా పాల్గొనాలని సమస్త కార్మిక వర్గానికి సీఐటీయూ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.

– ఎం. వెంకటేష్, కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్







హైదరాబాద్‌లో ఎండలు దంచి కొడుతున్నాయి. వేడి గాలులు వీస్తున్నాయి. ఎండల వేడితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 10 గంటలకే 40 డిగ్రీల ఎండ ఉష్ణోగ్రతలు నమోదుతున్నాయి. కావున ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అవసరమైతేనే బయటికి రావాలని.. వాతావరణ శాఖ సూచిస్తోంది. రానున్న మరో 5 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ ఉద్యోగుల పదవీ విరమణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ హాస్పిటల్‌లో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు మంగళవారం పదవీ విరమణ పొందారు. హాస్పిటల్‌లోని లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ నగరి బీరప్ప వారిని ఘనంగా సత్కరించి వారు హాస్పిటల్‌కు చేసిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందిన వారిలో నాలుగో తరగతి ఉద్యోగిని గడ్డం విమల, సీనియర్ పర్సనల్ సెక్రిటరీ డేవిడ్ రాజు, సీనియర్ సెక్రెటరీయల్ అసిస్టెంట్ టి.వి.ఎస్.ఆర్ కే శర్మ సీనియర్ సెక్రెటరీయల్ అసిస్టెంట్ (వీఆర్ఎస్) టి.విజయలక్ష్మి, హెడ్ నర్సు అరుణ పవలూరి, పార్వతి చిలువూరి, షేక్ బషీర్ అహ్మద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డాక్టర్ శాంతీవీర్, డాక్టర్ తేజ, డాక్టర్ నాగేశ్వర్‌రావు, వివిధ ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



గౌతమ్ మోడల్ స్కూల్ ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-కాప్రా

బొల్లారంలోని గౌతమ్ మోడల్ స్కూల్ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. అత్యుత్తమ ఉపాధ్యాయ బృందం ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వాళ్ళ విద్యార్థులు అధిక మార్కులు సాధించ గలిగారు అని ప్రిన్సిపల్ తెలియజేశారు

అర్బన్ వర్క్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్బన్ వర్క్, ఫ్లెక్సీ స్పేస్ పరిశ్రమలో ముదంజలో ఉన్న పేరు, వీరు తమ కొత్త కేంద్రాన్ని రహేజా మైండ్ స్పేస్, హై టెక్ సిటీ వద్ద ప్రారంభించారు. ఈ అత్యాధునిక వర్క్ స్పేస్ 50వేల చదరపు అడుగులు వ్యాపించి 900 మంది కూర్చునే సౌకర్యం కలిగిస్తుంది. ఈ చొరవ 50, 500 మధ్య ఉద్యోగుల సంఖ్య గల విస్తృత శ్రేణి సంస్థలకు సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ ట్రాక్ రికార్డ్‌కు అనుగుణంగా, కొత్తగా ప్రారంభించిన ఈ కేంద్రం నేటి వ్యాపారాలు, నిపుణుల విభిన్న అవసరాలను తీర్చగల చురుకైన పని వాతావరణాలను అందించడానికి అర్బన్ వర్క్ నిబద్ధతను సూచిస్తుంది.

శ్రమ లేకుండా ఏదీ వర్ధిల్లదు - సోఫోకిల్స్



కావలి మల్లేష్ (ఫైల్‌ఫోటో)

చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-శామీర్ పేట

చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో నీటమునిగి మృతి చెందిన ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మూఢుచింతలపల్లి మండలం ఆద్రాస్ పల్లి గ్రామ అనుబంధ గ్రామానికి చెందిన కావలి మల్లేష్ (55) ఈ నెల 29న ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎల్లగూడెం వాగు చెరువు లో చేపలు పట్టడానికి వెళ్లి సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు వాగు దగ్గర వెతకగా మల్లేశం బట్టలు, ఫోన్, వాహనం కనిపించాయి. అయితే మరుసటి రోజు 30న ఉదయం 8 గంటల ప్రాంతంలో ఎల్లగూడెం చెరువులో మల్లేశం మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో మృతదేహాన్ని బయటకు తీసి శవపరీక్ష నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

మేడే స్ఫూర్తితో కార్మికుల రక్షణ కోసం పోరాడుదాం..



- రైతు - కార్మిక వ్యతిరేకి బీజేపీని ఓడిద్దాం
- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మే డే స్ఫూర్తితో కార్మికుల రక్షణ కోసం పోరాడుదాం.. రైతు కార్మిక వ్యతిరేకి బీజేపీని ఓడిద్దాం అని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బీజేపీ వికసిత భారత్, రామరాజ్య స్థాపన వంటి నినాదాలతో ప్రజల ను మభ్యపెట్టి మళ్ళీ అధికారంలోకి రావడానికి జిమ్మిక్కులు చేస్తుందన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్య లు ప్రజలను వేధిస్తున్నాయనీ, ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం బాధ్యతగా ఆలోచించి కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించా లని సీఐటీయూ పిలుపునిస్తుందని తెలిపారు. కనీస వేతనం రూ.26వేలు ఇస్తే తప్ప నేడు కార్మికుడు కనీసం బతలేని పరిస్థితి ఉందనీ, బీజేపీ ప్రభుత్వం మినిమం వేజ్ రోజుకి రూ. 178గా నిర్ణయించిందన్నారు. ధరలు తగ్గిస్తాం అని అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచే విధంగా ధరలు పెంచిందన్నారు. గ్యాస్ ధర 2010లో రూ.410 ఉంటే, 2024లో రూ.895, పెసర పప్పు రూ.97 నుంచి రూ.180కి పెరిగిందన్నారు. మినప పప్పు రూ.79 నుంచి రూ.179 కి పెరిగిందన్నారు. కందిపప్పు రూ.75 నుంచి రూ.180 కి పెరిగిందనీ, కార్మికుల జీతాలు మాత్రం పెరగలేదన్నారు. పదేండ్ల నుంచి కనీస వేతనాల జీఓలను కూడా సవరించలేదన్నారు. 2014లో ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ, ప్రభుత్వరంగ సంస్థలు, పర్మినెంట్ ఉద్యోగాలను పోగొట్టిందన్నారు. కాంట్రాక్టు కార్మికులతో పని చేపిస్తున్నట్టు చెప్పారు. దేశం నిరుద్యోగ సమస్యతో తాండవిస్తుందన్నారు. విభజన చట్టంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధితో ఏర్పాటు కావాల్సిన ఐటీఐఆర్ ప్రాజెక్టును ఈ పదేండ్లలో ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఫండ్ ఇవ్వకుండా కేంద్రం అన్యా యం చేసిందన్నారు. ఏడా దికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అన్న వాగ్దానాలను తుంగలో తొక్కిన బీజేపీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చి 4 లేబర్ కోడ్స్ తెచ్చిన బీజేపీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీలకు రావా ల్సిన కేంద్ర ప్రభుత్వ గ్రాండ్లు ఇవ్వకుండా రాష్ట్రానికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. ఆశా, అంగన్‌వాడీ, ధ్యాహ్న భోజనం, దాదాపు 70 నుంచి స్కీంలకు బడ్జెట్‌ను తగ్గిస్తూ పేద ప్రజలు, స్కీం వర్కర్లు, ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ధరల పెరుగుదలకు కారణమైన బీజేపీని ఓడిద్దామని పిలుపునిచ్చారు.



మున్సిపల్, జీపీ కార్మికులకు బీజేపీ అన్యాయం

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస్



మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి. గ్రామ పంచాయతీ లు, మున్సిపాల్టీలకు రావాల్సిన కేంద్రం వాటాను ఇవ్వకుండా మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేస్తుంది.వ్యతిరేకంగా ఎన్నికల్లో బీజేపిని ఓడించాలి. మే డే స్ఫూర్తితో పోరాటం చేయాల్సిన అవసరం ఉంది.



స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి హేమలత, రేవతి కళ్యాణి



స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చి పదేండ్లు దాటింది. కానీ స్కీం వర్కర్లకు ఇంత వరకు జీతం పెంచడం కానీ, వారికి ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించడంలో విఫలమైంది. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు, రూ.10 వేలు పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి. మతతత్వ, కార్పొరేట్‌లకు మద్దతు పలుకుతున్న బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉంది. మే డే స్ఫూర్తితో పోరాటం చేయాలి.

అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి జి.సునిత, బి.శోభారాణి



అంగన్‌వాడీలకు బీజేపీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఏం చేసింది. ఇప్పటికే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి. కనీస వేతనం రూ. 26వేలు, పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలి. కానీ ఐసీడీఎస్‌లకు ఇవ్వాల్సిన బడ్జెట్‌ను తగ్గిస్తూ ఐసీడీఎస్‌ను నిర్వీరం చేస్తున్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదు. వారికి పని భారం పెంచుతూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. అంగన్‌వాడీలు తమ హక్కుల కోసం మేడే స్ఫూర్తితో పోరాటం చేయాలి. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి.





'సికింద్రాబాద్'లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం


- సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ఎమ్మెల్యే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం రామ్ నగర్ డివిజన్‌లోని అంబేద్కర్ నగర్, దాయారం చేపల మార్కెట్, రీసాల తదితర ప్రాంతాల్లో అభ్యర్థి దానం నాగేందర్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్ కల్పన యాదవ్, వాజీద్ హుస్సేన్, యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ తో కలిసి జీప్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎండను లెక్కచేయకుండా కార్యకర్త లు పెద్ద ఎత్తున తరలివచ్చారని, ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ చూపారన్నారు. సనత్ నగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో భారీగా చేరికలు జరిగాయని తెలిపారు. ఇదే పద్ధతిలో ఇంకో పది రోజులు కష్టపడాలన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని ఎన్నికల్లో తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయ మన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం లో ప్రజల నుండి అడుగడుగున మంచి స్పందన లభిస్తుంద న్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఇతర పార్టీ నాయకులు కనుమరుగవు తున్నారని ఓటమి భయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.













కార్మిక, కర్షకులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

- తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతెశోభన్ రెడ్డి,
- జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

బానిసత్వం, వెట్టిచారికికి వ్యతిరేకంగా, శ్రమదోపిడీని ఎదురిస్తూ కార్మికలోకం కీలక హక్కులు సాధించుకున్న రోజు మేడే అని శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనం, రోజుకు 8గంటల పని హక్కును కార్మికులు పోరాడి సాధించుకున్న (మే1)ను ఇండియా సహా వందలాది దేశాలు ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరు పుకొంటాయని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు నేత, సీనియర్ కాంగ్రెస్ నేత మోతె శోభన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత యూరో పి యన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించినట్లు తెలి పారు. అనేక దేశాలు ఇదే బాటలో నడిచా యని, చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆరోజునేఅమల్లోకి రావడం



మొదలయ్యాయన్నారు. రోజు లో ఉన్న 24 గంటలలో 8గంటలుపని, 8గంటలు విశ్రాంతి మరో 8గంటలు రిక్రీయేషన్ అనేవి ఈ పోరాటం ద్వారా కార్మికులు సాధించుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మిక, కర్షక సోదర సోదరిమనులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేశారు.

ఓయూకు సెలవులు రద్దు : ప్రొ.పి.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యా లయానికి సోమవారం ప్రకటిం చిన వేసవి సెలవులను రద్దు చేస్తున్నట్లు యూనివర్సిటీ రిజి స్ట్రార్ ప్రొఫెసర్ ప్రొ. లక్ష్మీనారా యణ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఓయూ గతంలో మాదిరి గానే హాస్టల్స్, మెస్ లో యథావి ధిగా కొనసాగుతాయని తెలి పారు. హాస్టల్ మరమ్మతులు, విద్యార్థులు తమ తల్లి దండ్రులతో గడపాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం వేసవి సెలవులు ఇస్తామని గుర్తు చేశారు. సెలవులు కూడా ఆ నేపథ్యంలోనే ప్రకటించామన్నారు. ఈ నెలలో గ్రూప్-1, గ్రూప్2, గ్రూప్3, డీఎస్సీ తదితర పోటీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యార్థుల విజ్ఞప్తి మేరకు సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. హాస్టల్స్ మెస్‌లు యథావిధిగా కొనసాగుతాయన్నారు. అంతకుముందు పలువురు విద్యార్థులు వివిధపోటీ పరీక్షలు ఉండటంతో ప్రిపరేషన్ కోసం హాస్టల్స్ మెస్ లు ఉంచాలని కోరిన విషయం తెలిసిందే.

ఓయూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నవతెలంగాణ-ఓయూ

ఓయూ ప్రతిష్టను ఇబ్బంది కలిగించే విధంగా కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఓయూ పీఎస్‌లో చీఫ్ వార్డెన్ డా.కె.శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు దీనితో వారిపై ఓయూ పోలీసులు కేసు నమోదు చేశారు. తమ సర్క్యులర్‌ను మార్చి వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్లలో ప్రచారం చేస్తు న్నారని, ఓయూ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్న అధికారుల కోరారు. దీంతో 207/ 2024 ఐపీసీ 466,468 ,469, 505 (1)(సీ) కేసు నమోదు చేసినట్లు చెప్పారు.


























కార్మిక చట్టాలు, హక్కులు ప్రమాదంలోకి..

•ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ(ఐఎన్‌టీయూసీ) అడిషనల్‌ జనరల్‌ సెక్రటరీ గొడిషాల అబ్రహం



నవతెలంగాణ-సిటీబ్యూరో

"ఎన్నో ఉద్యమాలు, రక్తతర్పణల ఫలితంగా కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను నేడు దేశంలోని మోడీ నాయకత్వంలోని ఫాసిస్టు ప్రభుత్వం కారణంగా ప్రమాదంలో పడినాయి. నిజానికి మోడీ కానీ, ఆయన నాయకత్వంలోని బీజేపీ కానీ ఆది నుంచి కూడా కార్మిక, శ్రామిక వ్యతిరేకతను నరనరాన నింపుకొని, బడా పెట్టుబడిదారుల తొత్తుగా వ్యవహరిస్తున్నది. అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు దేశంలోని అనేక పబ్లిక్‌ లిమిటెడ్‌ సంస్థలను కట్టబెడుతున్నది. గతంలో కాంగ్రెస్‌ పాలనలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నెలకొల్పబడి దేశానికి కీర్తి కిరీటాలుగా, సంపద సృష్టికర్తలుగా లక్షలాది మంది కార్మికులకు జీవన భృతి కల్పించిన బ్యాంకులు, పోర్టులు, విమానాశ్రయాలు, ఎయిర్‌ ఇండియా, గనులు, పెట్రోలియం, టెలిఫోన్‌, రైల్వేలను మోడీ సర్కారు అక్రమంగా, అన్యాయంగా ప్రయివేట్‌ పరం చేస్తూ..క్రమంగా దేశాన్ని ప్రయివేట్‌ వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి ప్రయత్నిస్తున్నది. మరోపక్క ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ప్రజలకు నిరంతరం ట్రాన్స్‌పోర్ట్‌ సేవలందించే ఆర్టీసీ వంటి సంస్థలకు మరణ శాసనం రచిస్తున్నది. ఆ దిశలో తీసుకువచ్చిన శాసనమే 106/2 చట్టం. ఈ చట్టం ప్రకారం ప్రమాదం జరిగితే డ్రైవర్‌కు అయిదేండ్లు జైలు, 10 లక్షల జరిమానా విధించవచ్చు. ఇలాంటి ఎన్నో పాశవిక చట్టాలు, కార్మిక హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతూ దేశంలో అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్‌ పరం చేస్తున్న కార్మిక ద్రోహి, ప్రజా విద్రోహి నరేంద్ర మోడీ ప్రభుత్వ చర్యలను నేటి మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మికవర్గం ముక్త కంఠంతో వ్యతిరేకించాలని, సమైక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి" అని ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ (ఐఎన్‌టీ యూసీ) తరపున ఆ సంఘం అడిషనల్‌ జనరల్‌ సెక్రటరీ గొడిషాల అబ్రహం కార్మిక వర్గాన్ని పిలుపునిచ్చారు. అఖిల భారత ఐఎన్‌టీ యూసీ అధ్యక్షులు డాక్టర్‌ జి.సంజీవరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని, మేడే సందర్భంగా యావత్‌ ఆర్టీసీ కార్మికులకు, సమస్త కార్మిక సోదరులకు శుభాకాంక్షలు, ఉద్యమ జేజేలు ఆయన తెలిపారు.

'వంశీ తిరుమల బ్యాంక్‌' ఉగాది కామధేను పురస్కారాల ప్రదానోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

1972 నుంచి వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వంశీ ఆర్ట్స్ థియేటర్స్‌ హైదరాబాద్‌, 25 ఏండ్లుగా బ్యాంకింగ్‌ రంగంలో సేవలు అందిస్తున్న తిరుమల బ్యాంక్‌తో కలసి మొట్టమొదటిసారిగా తెలుగు ఉగాది సందర్భంగా "వంశీ తిరుమల బ్యాంక్‌ ఉగాది కామధేను పురస్కారాలను" వివిధ రంగాలకు చెందిన 100 మంది దేశ విదేశీయ ప్రముఖులకు బహూకరించారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తిరుమల బ్యాంకు ఫౌండర్‌ చైర్మెన్‌, వంశీ ఆర్ట్స్ థియేటర్స్‌ చైర్మెన్‌ నంగనూరి చంద్రశేఖర్‌ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి భగవాన్‌ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్‌ ప్రత్యక్షంగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసనమండలి చైర్మెన్‌ గుత్తా సుఖేందర్‌ రెడ్డి, విశిష్ట అతిథిగా మురళీమోహన్‌, గౌరవాధ్యక్షులుగా డాక్టర్‌ మాడుగుల నాగఫణి శర్మ, సీనియర్‌ నటులు కోట శ్రీనివాసరావు, హీరో సుమన్‌, రోజా రమణి, దర్శకులు రేలంగి నరసింహారావు, నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సిల్వెల్‌ కార్పొరేషన్‌ అధినేత బండారు సుబ్బారావు తదితరులు హాజరయ్యారు. అమెరికా, ఖతార్‌, సింగపూర్‌ న్యూజిలాండ్‌,ఉగాండా దేశాల నుంచి కొంతమంది ప్రముఖులు ప్రవాస భారతీయ పురస్కారాలను అందుకున్నారు. వారితో పాటు భారతదేశం నుంచి సినీ రంగం, వైద్యరంగం, సాహిత్య రంగం, సంగీత రంగం, నాటక రంగం, పత్రికా రంగం, వ్యాపార రంగం, టీవీ రంగం మొదలైన వివిధ కళా, సాంఘిక రంగాల నుంచి 100 మంది ప్రతిభామూర్తులను ఉగాది కామధేను పురస్కారాలతో సత్కరించారు.

కెమికల్‌ రియాక్టర్‌ పేలి వ్యక్తి మృతి

నవతెలంగాణ- కీసర

కెమికల్‌ రియాక్టర్‌ పేలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌ రాష్ట్రంలోని అస్సాంపూర్‌ గ్రామానికి చెందిన సోను కుమార్‌ (23) కీసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని సాల్వ్‌ ఎక్స్‌ ప్లోజివ్‌ కెమికల్‌ కంపెనీలో పని చేస్తున్నాడు. కెమికల్‌ రియాక్టర్‌ పేలి నేలమట్టం అయింది. ప్లాంట్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్న సోను ప్లాంట్‌ లోపలే ఉండగా మృతుడు ఆనవాలు లభించలేదు. దీంతో దీంతో మృతుడి కుటుంబ సభ్యులు కీసర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

సేవ చేయడం గొప్ప అవకాశం

- విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి
- రాచకొండ సీపీ తరుణ్ జోషి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీసు కమిషనరేట్‌లో వివిధ విభాగాలల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన వారిని రాచకొండ సీపీ తరుణ్ జోషి ఘనంగా సన్మానించారు. ఎస్‌బీ అడిషనల్ డీసీపీ రఫీక్, సబ్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ అహ్మద్, ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ యలద్రిలు పదవీవిరమణ పొందారు. ఈ నేపథ్యంలో మంగళవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో సుదీర్ఘ కాలంగా అంకితభావంతో పని చేసి పదవీ విరమణ చేస్తున్న అధికారులకు అభినందనలు తెలియజేశారు. కర్తవ్య నిర్వహణ కోసం తమ సుఖసంతోషాలను త్యాగం చేసి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అంకి తం అవుతారని పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో కుటుంబసభ్యుల పాత్ర ఎంతో ఉంటుందని, రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని, వీలైతే సమాజసేవలో పాలు పంచుకోవాలన్నారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఖర్చు చేయాలన్నారు. ఈ సందర్భంగా కో ఆపరేటివ్ సొసైటీ బెనిఫిట్‌తోపాటు వారి పొదుపు డబ్బులకు సంబంధించిన చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర పదవీ విరమణ చేస్తున్న అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఆరోగ్యం పట్లశ్రద్ధ వహించాలని, వారికి పోలీసు శాఖ తరఫున అందాల్సిన ఇతర ప్రయోజనాలు అన్నీ త్వరగా అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీసీపీ కరుణాకర్, ఏసీపీలు శ్రీధర్ రెడ్డి, రమేష్, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ ప్రసన్న, సీఏఓలు సుగుణ, పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీ.హెచ్ భద్రా రెడ్డి, కో ఆపరేటివ్ సొసైటీ ట్రెజర్ బాలరాజు, డైరెక్టర్ సువర్ణ, కుటుంబ సభ్యులు కమిషనరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.































ఓ కార్మికుడా ఏమిచ్చినా నీ రుణం తీర్చుకోలేం.
ఎందరికో నీవు ప్రేరణాత్మకం.
నీ సేవల్ని ఎప్పటికీ స్మరించుకుంటాం.
నీకు మే డే శుభాకాంక్షలు

కార్మిక కర్షక లోకం వర్ధిల్లాలి
శ్రమ దోపిడీని అరికట్టాలి
నిజమైన న్యాయం జరగాలి
కార్మిక సోదర, సోదరీమణులకు
మే డే శుభాకాంక్షలు

అమలు కాని కార్మిక చట్టాలు, నేటికీ అందని సంక్షేమ ఫలాలు



కార్మికుల శ్రమకు తగ్గ ఫలితమే కాదు, కనీస భద్రత లేకుండా పోయింది. ప్రపంచ కార్మికుల పండుగ మేడే వస్తుంది, పోతుంది. ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. కానీ కార్మికుల బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఉపాధి, భద్రత కలగానే మిగులుతోంది. కండల్ని కరిగించినా కనీస వేతనం వారికి దక్కడం లేదు. సమాన వేతనాలు. క్రమబద్ధమైన పనివేళలు వారంతపు సెలవులు ఇలాంటివి నేటికీ వారికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో కార్మిక హక్కులు కనుమరుగవుతున్నాయి. లక్షలాది మంది కార్మికుల ఉపాధికి గండిపడుతోంది.

-శ్రీనివాస్ నాయక్ ,సీఐటీయూ నాయకులు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో తమ కష్టాలు పరిష్కారం కావాలని కార్మికులు సమ్మెలు ఆందోళనలు చేశారు. సమ్మె చేస్తున్న కార్మికులను పిలిచి చర్చలు చేయకపోగా, పనికిమాలిన సంఘాలటూ అవమానపరిచింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో కార్మికులకు లబ్ది చేకూరుతుందని కార్మికులు భావిస్తున్నారు. కంపెనీలలో పనిచేసే కార్మికులకు రెగ్యులర్ చేసేంతవరకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యాలను కల్పించాలి. దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న సుమారు మూడు లక్షల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలన్నారు.


- ఉయ్యాల ప్రవీణ్. ఐఎఫ్‌టీయూ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ

మేడే రోజు ఎర్ర జెండా మాత్రమే ఎగరేయాలి



మేడే రోజు ఎగుర వేయాల్సిన ఎర్ర జెండా, మేడే పోరాటంలో పాల్గొన్న కార్మికుల్ని పాలక వర్గ దుర్మార్గులు పోలీసులను ఉసిగొల్పి కాల్పులు జరిపితే ఆ కాల్పుల్లో కార్మికులు శరీరం చిద్రమై కారిన రక్తంలో తడిసి ముద్దయిన జెండా ఎర్రజెండా. ఎవ్వరైనా మేడే రోజు ఎర్ర జెండానే ఎగురవేయాల్సిందే. కాని నేడు బూర్జువా ట్రేడ్ యూనియన్లు ఎర్రజెండాను కాకుండా (పంచరంగుల) వారి పార్టీ జెండాలను ఎగురవేస్తున్నారు. ఇది ద్రోహపు చర్య. మేడే జెండా దిమ్మలకు కొబ్బరికాయలు కొట్టడం, అగర్ బత్తులు వెలిగిం చటం, కుంకుమబొట్లు పెట్టడం లాంటివి పాటిస్తున్నారు."మేడే" స్ఫూర్తితో పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చడానికి కార్మికులు ఒక్కరే కాకుండా రైతాంగం, వ్యవసాయ కార్మికుల్ని కూడా ఉద్యమాలకు కదిలించాలి.

- దర్శనం యాదగిరి, ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం.



ఒక రాజు ఒక
పనిని
ప్రారంభిస్తాడు..
ఒక సేవకుడు
దానిని ఒంటరిగా
పూర్తి చేస్తాడు..

- జోసెఫ్ జౌబర్ట్





కార్మిక శక్తికి వేడుక మేడే

పనికి విలువుందని
చెప్పిన రోజు
నవశకానికి నాంది
పలికిన రోజు
నిప్పుకణాల్లా చెమట
చుక్కలు
ఎగసి పడిన రోజు
మనుగడ కోసం నెత్తుటి
మడుగుల్లో పిడికిలి
బిగించిన రోజు
ఎర్రటి ఎండల్లో
నక్షత్రాల్లా మెరుస్తున్న
కూలీలు
బండను
కరిగించడంలో
బతుకు అందాన్ని
చూసిన రోజు
దాస్యశృంఖలాలను
తెంచి
అరుణ పతాకాన్ని
ఎగురవేసిన రోజు
మేడే అంటే ఆశ
మేడే అంటే శ్వాస

- ఈసరి భాగ్యం



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వికలాంగులకు అవకాశం కల్పించండి

- డెవలప్మెంట్ సొసైటీ ఆఫ్ డెఫ్ నేషనల్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వికలాంగులకు అవకాశం కల్పించండని డెవలప్మెంట్ సొసైటీ ఆఫ్ డెఫ్ నేషనల్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో రాష్ట్రంలో 20 లక్షలకు పైగా జనాభా కలిగిన వికలాంగుల సమస్యలు ప్రశ్నించే గొంతుకను అన్ని రాజకీయ పార్టీలు చట్టసభల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ సొసైటీ ఆఫ్ డెఫ్ నేషనల్ కో కన్వీనర్ కాటమోని వెంకటేష్, సత్యనారాయణ, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని వైష్ణవికి అభినందన



నవతెలంగాణ-ఘట్కేసర్:

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని అవుషాపూర్‌లో గల మెరిట్ స్కూల్ విద్యార్థిని మచ్చ వైష్ణవి 10/10 జీపీఏ సాధించారు. విద్యార్థిని వైష్ణవిని స్కూల్ ప్రిన్సిపల్ జి.పుష్పలత కరస్పాండెం ట్ జి.అభినందన్ రెడ్డి, డైరెక్టర్లు ఎస్.పద్మారెడ్డి, కే.బబుల్ రెడ్డి పుష్పగుచ్ఛ అందించి అభినందించారు.

మరోసారి సత్తా చాటిన ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్



నవతెలంగాణ-అంబర్‌పేట:

మరోసారి హిమాయత్ నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ 10వ తరగతి ఎస్-ఎస్‌సీ ఉత్తీర్ణలతో అత్యుత్తమ ఫలితాలను సాధించింది. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం 97శాతం, ధవల శ్రీనిధి 10 జీపీఏ పొందారు. 15 మంది విద్యార్థులు 9 జీపీఏ నుండి 9.8 జీపీఏ మధ్య స్కోర్ చేశారు. 25 విద్యార్థులు 8 జీపీఏ కంటే ఎక్కువ మార్కులు సాధించారు. 9 మంది విద్యార్థులు సోషల్ స్టడీస్‌లో 10 జీపీఏ, 11 మంది విద్యార్థులు ఆంగ్లంలో 10 జీపీఏ, 22 మంది విద్యార్థులు తెలుగు, హిందీలో 10 జీపీఏ సాధించారు. గణితంలో 13 సైన్సులో 10 జీపీఏ సాధించారు. ధవల శ్రీనిధిని ప్రదానోపాధ్యాయులు ఫ్మీమీదా ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. ఇది ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ మేనేజ్‌మెంట్ యొక్క క్రమశిక్షణ సాంకేతిక నైపుణ్యాల పెంపుదల, హాజరులో క్రమశిక్షణ, లైఫ్ సైన్సెస్, ఫైన్ ఆర్ట్స్, స్పోర్ట్స్ గేమ్‌ల యొక్క ఉన్నత ఉద్దేశ్యం యొక్క ఫలితం. వైస్ చైర్మెన్ ప్రార్థన మణికొండ చదువులో వ్యక్తిగతంగా పర్యవేక్షించి విద్యార్థులను ప్రోత్సహించి మరింత మెరుగ్గా రాణించగలమనే విశ్వాసాన్ని కల్పించారు. కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ ఎల్లప్పుడూ విద్యార్థులకు సకాలంలో మద్దతునిస్తూ, మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ రామాంజుల సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినీలు

- డీప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెహిదీపట్నం

పదో తరగతి పరీక్షలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభను చాటారని నాంపల్లి జోన్ డీప్యూటీ డీఈవో బానోత్ వెంకటేశ్వర్లు తెలిపారు. నాంపల్లి సుల్తాన్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిక్ష 10/10 క్రెడిట్స్ , పూజా శర్మ 9.8/10 క్రెడిట్స్ సాధించారని ఆయన చెప్పారు. కుంట రోడ్డు ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థిని భవాని 9.7/10 క్రెడిట్స్ సాధించిందని ఆయన తెలిపారు. విద్యార్థినులకు ఈ విధంగా మంచి క్రెడిట్స్ రావడం చాలా ఆనందకరమైన విషయమన్నారు. విద్యార్థినిలు సాధించిన ఈ ఉత్తమ ఫలితాలలో సంబంధిత ఉపాధ్యాయులు ఎంతో ముఖ్యమైన పాత్రను పోషించారని వారికి ఈ సందర్భంగా తన ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేసి విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

ఉస్మానియా ఆస్పత్రిలో చలివేంద్రం



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉస్మానియా ఆస్పత్రిలో బీఎంఎస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సార్ శివ కుమార్, ఏవో లక్ష్మి, సంతోష్, కృష్ణ, జంగేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీల విజయం





నవతెలంగాణ-ధూల్‌పేట్

నాంపల్లి మండల పరిధి లోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లోని విద్యార్థులు పదిలో ఘన విజయం సాధించారు. ఆ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినిలు మండలంలో వైజే ప్రతిక్ష 10జీపీఎ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. పూజ శర్మ 9.8జీపీఎ సాధించి రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మండల డీప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థుల ఉత్తీర్ణత పట్ల తీసుకున్న జాగ్రతలు, వారి కృషిని అభినందించారు.

కుంటరోడ్డు ప్రభుత్వ హైస్కూల్‌లో..



నాంపల్లి మండల పరిధిలోని కుంట రోడ్డు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని పదిలో బారి భవాని 9.7 జీపీఏతో ఉత్తీర్ణత సాధించింది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మండల డీప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి వెంకటేశ్వర్లు అభినందించారు.

పది ఫలితాలలో ఇంగ్లీష్ యూనియన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- ముషీరాబాద్

పదవ తరగతి ఫలితాల్లో ఇంగ్లీష్ యూనియన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. ఫలితాలలో ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్ 220 విద్యార్థులు 100కు 100% ఫలితాలు అందుకున్నారు. ఉత్తమ ఫలితాలు అందుకున్న విద్యార్థులను అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



129 కేసులలో నగదుకు ఆధారాలు లేవు

- 123 కేసులలో రూ.3,32,67,435 విడుదల
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను అధికారులు పక్కాగా అమలు చేశారు. నగదు, విలువైన వస్తువుల తరలింపుపై ప్రత్యేక నిఘా వేశారు. రూ.50 వేలకు మించి నగదును తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు చూపించిన వారికి చెందిన నగదును రిలీజ్ చేశారు. ఈ మేరకు జిల్లాలో 129 కేసులలో 50 వేల రూపాయలకు మించి ఆధారాలు లేని రూ. 4,48,63,435 నగదుకు సంబంధించి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సిఫారసు చేయగా, 123 కేసులకు సంబంధించి డీజీసీ ద్వారా రూ.3,32,67,435 విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లాలో రూ. 50 వేలకు మించి నగదును ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న 129 మందికి సంబంధించిన రూ.4,48,63,435 సీజ్ చేసిన అధికారులు డీజీసీకి సిఫారస్సు చేశారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సరియైన ఆధారాలు సమర్పించిన 123 మందికి 3,32,67,435/- రూపాయల నగదు విడుదల చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదు లో 10 లక్షలు మించి పట్టుబడిన మూడు కేసులకు సంబంధించి రూ. 49,47,000 ఆదాయ పన్ను, కమర్షియల్ టాక్స్ శాఖలకు రెఫెర్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా 3 కేసులలో రూ. 66,49,000/- ఆదాయపన్ను శాఖ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్‌కు సంబంధించి 9 కేసులలో రూ.47,55,815 సీజ్ చేసి డీజీసీకి సిఫారసు చేశారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సరైన ఆధారాలు చూపిన 6 మందికి రూ. 12,51,600 విడుదల చేసినట్లు తెలిపారు. మూడు కేసులకు సంబంధించి రూ.35,04,215 ఆదాయ పన్ను శాఖకు రెఫర్ చేసినట్టు డీఈఓ తెలిపారు. ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే గ్రీవెన్స్ కమిటీ చైర్మన్‌కు లేదా అడిషనల్ కమిషనర్ సెల్ నెంబర్ 9618888110 / కమిటీ కన్వీనర్ సెల్ నెంబర్ 9177872240లలో సంప్రదించాలని సూచిం చారు.

'ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి'



- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫ్రంట్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సేవ్ ఇండియా-సేవ్ డెమోక్రసీ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫ్రంట్ పిలుపు నిచ్చింది. లేని పక్షంలో దేశ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని, ప్రజలకు సమానత్వం ఉండదని ఫ్రంట్ ప్రతినిధులు ఆరోపించారు. మంగళవారం బషీర్ భాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫ్రంట్ చైర్మెన్ సనావుల్లాఖాన్, వివిధ సంఘాల ప్రతినిధులు సలీం అలీ, ఎస్.ఎస్.తన్వీర్, హైముద్దీన్ షకీల్, సలీం భాషా, వెంకటదాస్ తదితరులు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేండ్ల కాలంలో దేశంలో ప్రజాస్వామ్యం కరువైందని, మైనార్టిలకు నిధులు విడుదల చేయడం లేదని, రాజ్యాంగం అమలు జరగడం లేదని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఇండియా కూటమిని గెలిపిస్తే దేశంలో ప్రజాస్వామ్యం అమలు కొనసాగుతుందని, కూటమికి మద్దతు ఇస్తున్నామని వారు స్పష్టం చేశారు.

మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, మిత్ర పక్షాలను ఓడించండి

- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

రానున్న 18వ లోకసభ ఎన్నికలు అత్యంత కీలకమైనవనీ, అత్యంత సంక్లిష్ట పరిస్థితులలో జరుగుతున్నాయనీ, ఈ ఎన్నికలలో ఫాసిస్టు బీజేపీనీ, ఆర్‌ఎస్‌ఎస్ కూటమిని, ప్రజాస్వామిక, లౌకిక, వామపక్ష, ప్రజాశక్తులంతా కలసి ఓడించాలని సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ ప్రజా ప్రజాపంథా నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో సీపీఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ ప్రజా ప్రజాపంథా నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలిండియా సహాయ కార్యదర్శి పొట్టు రంగారావు, కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచందర్, కే.రమ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మతోన్మాద ఫాసిస్టు బీజేపీ కూటమిని ఓడించాలని, దానికి వ్యతిరేకంగా పార్లమెంటరీ ప్రత్యామ్నాయంగా ఉన్న ఇండియా కూటమిని బలపరచాలని సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ ప్రజలకు ముఖ్యంగా ఓటర్లకు పిలుపునిస్తున్నదని తెలిపారు. ఇండియా కూటమిలో భాగంగా సీపీఎం పోటీ చేస్తున్న అరకు పార్లమెంటు అభ్యర్థి పాచిపెంట అప్పల నరసు, రంపచోడవరంలో పోటీ చేస్తున్న లోత రామారావు (రాంబాబు), కర్నూలు జిల్లా పాణ్యంలో పోటీ చేస్తున్న గౌస్ దేశాయ్లను, సీపీఐ (ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ (యతేంద్ర కుమార్) నుంచి పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సరియం రామ్మోహన్ ను సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ బలపరుస్తూ, మద్దతునిస్తున్నది. ఇండియా కూటమి, ఇతర ప్రతిపక్షాలు దేశంలో రైతులకు ఎం.ఎస్.పి.కి గ్యారంటీ చట్టం చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించి, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉద్యోగ ఖాళీలను నింపాలని, ఆదివాసులు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఉపా లాంటి దుర్మార్గ చట్టాలను రద్దుచేసి, దాని కింద అరెస్టయిన వారందరిపై కేసులు ఎత్తివేయాలని, సమాన పనికి సమాన వేతన చట్టం అమలు చేయాలని తదితర డిమాండ్లపై ప్రజలకు నిర్దిష్ట హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే సూర్యం, ఎస్ ఎల్ పద్మ, హనుమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

'కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి'



- సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కేంద్రంలో అధికారంలోకి వస్తే హైదరాబాద్ నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తాయని వ్యాఖ్యలు చేయడాన్ని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి యాదవ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని, పలు రాష్ట్రాలలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు, కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నాయని, చివరకు రైల్వేను ప్రయివేటు రంగంలోకి తీసుకువచ్చిందని ఆయన ధ్వజమెత్తారు. అదే విధంగా దేశవ్యాప్తంగా 7 దశాబ్దాలకుపైగా కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి రిజర్వేషన్లను ఎత్తివేసి ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. అందు కోసం ప్రజలు ఆలోచించి ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సికింద్రాబాద్ లోక్ సభ స్థానం నుంచి రెండు సార్లు గెలిచి ఏలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్‌ను గెలిపించడం కోసం తమ పార్టీ ఇంటింట ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విక్రమ్ కుమార్ యాదవ్, బ్రహ్మయ్య, చిట్టిబాబు, లక్ష్మి, కుమారి, శంకర్, ఐలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పౌరుల హక్కులను భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకుందాం

- తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ముషీరాబాద్

పౌరుల హక్కులను భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకుందామని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ప్రజా సాస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు శ్రీ శ్రీ నుద్దేశించి మాట్లాడుతూ కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి అని కష్టజీవుల స్వేదానికి ఖరీదు కట్టే షరాబు లేడని సవాలు విసిరిన వారు శ్రీ శ్రీ అని అన్నారు. ప్రభువెక్కిన పల్లకి కాదు అది మోసిన బోయలేవ్వరు అని నిలదీశారన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ స్కాలర్స్ మహేందర్, ఎం జానీ, బొడిగె రవీందర్, శ్రీ లత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

'కృత్రిమ మేధతో స్కిన్ కేర్‌లో క్యూర్ స్కిన్ విప్లవం'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తన వినూత్న యాప్ ఉత్పతుల ద్వారా దేశవ్యాప్తంగా వినియోగదారులకు డెర్మటాలజీ సొల్యూషన్స్ ను అందజేస్తున్న ప్రముఖ ఏఐ పవర్డ్ డెర్మటాలజీ ప్లాట్ ఫారం క్యూర్ స్కిన్ ఇటీవల 1.5 కోట్ల కేసులకు చేరుకుందని క్యూర్ స్కిన్ సహ వ్యవస్థాపకులు కాకులపాటి గుణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ వినియోగదారులలో 90 శాతం మంది టైర్ 2, 3 నగరాల నుంచి వచ్చారని, ఈ ప్రాంతాలలో అర్హత కలిగిన చర్మవ్యాధి నిపుణులకు యాక్సెస్ లేకపోవటం గురించి క్యూర్ స్కిన్ కీలక పాత్రను హైలైట్ చేస్తుందన్నారు. ఆరు ప్రాంతీయ భాషలలో లభ్యత, భారతదేశం అంతటా 19 వేల పిన్ కోడ్స్ కవరేజ్ తో క్యూర్ స్కిన్ దేశవ్యాప్తంగా విభిన్న కమ్యూనిటీలకు సేవ చేయటానికి కట్టుబడి ఉందని, ఆధునాతన ఏఐ సాంకేతికతతో ఆధారితం, క్యూర్ స్కిన్ యాప్-3 సెకన్ల నిర్ధారణ ప్రతిస్పందన రేటు అందిస్తుందని, అసాధారణ ఖచ్చితత్వంతో విస్తృత శ్రేణి చర్మ సమస్యలను గుర్తించటానికి, పరిష్కరించటానికి మిలియన్ల కొద్ది చిత్రాలపై శిక్షణ పొందిన లోతైన అభ్యాస నమూనాలను అందిస్తుందని, ఇది 21కి పైగా ప్రత్యేకమైన చర్మం, జుట్టు పరిస్థితుల కోసం వ్యక్తిగతీకరించిన పరిష్కారాలను అందిస్తుందన్నారు. వినియోగదారులకు 65 వేలకు పైగా ప్రత్యేక ప్రొఫైల్స్ గా విభజించి తగిన చికిత్సల కోసం అందిస్తుందని, తమ లక్ష్యం చెక్ అప్‌ల నుండి ఒక కోటి కంటే ఎక్కువ మంది లాభపడుతుండటంతో ప్రత్యేకంగా డ్రైవింగ్ ఆవిష్కరణను కొనసాగించటానికి తాము సంతోషిస్తున్నామన్నారు. భారతదేశ మంతటా మిలియన్ల మందిని సానుకూలంగా ప్రభావితం చేస్తుందని వివరించారు.



నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎం ఓ డాక్టర్ ఏ రమా ఉద్యోగ విరమణ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.పి.సునీత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు. వైద్య సిబ్బంది తదితరులున్నారు.
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రూ. 19,67,06,705 నగదు పట్టివేత

- 24 గంటలలో రూ.46,63,220 నగదు సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ ఎన్ఫోర్స్మెంట్ బందాలు గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 46,63,220 నగదు, ఒక కోటి 21 లక్షల 01 వేల 867 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 152.49 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. ఏడుగురిపై కేసులు నమోదు చేసి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నగదు, ఇతర వస్తువులపై 17 ఫిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కారం చేశారు. 8 ఎఫ్.ఐ.ఆర్‌లు నమోదు చేశారని, లైసెన్స్ గల 41 ఆయుధాలను డిపాజిట్ చేసి నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం రూ. 19,67,06,705 నగదు, రూ. 9,43,95,567 విలువ గల వస్తువులు వివిధ ఎన్ఫోర్స్మెంట్ బందాలు పట్టుకొని సీజ్ చేశారని, 21,618.95 లీటర్ల మద్యంను పట్టుకొని 255 కేసులు నమోదు చేయగా 251 మందిని అరెస్ట్ చేసినట్లు డిఇఓ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా 3 కోట్ల 95 లక్షల 46 వేల 955 రూపాయలు, రూ. 28,64,550 విలువ గల ఇతర వస్తువులను పట్టుకున్నారని, ఇతర పోలీస్ అథారిటీ/ ఐటి ఎన్ఫోర్స్మెంట్ బందాలు 15 కోట్ల 45 లక్షల 71 వేల 200 రూపాయల నగదును, 8 కోట్ల 38,లక్షల31 వేల 018 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, ఎస్-ఎస్‌టి బందాలు రూ.25,88,550 నగదుతోపాటు రూ. 77 లక్షల విలువైన ఇతర వస్తువులు పట్టుకొన్నారని ఆయన వివరించారు. ఇప్పటి వరకు నగదు, ఇతర వస్తువులపై 537 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించినట్టు తెలిపారు. 346 మందిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. 3065 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు కమిషనర్ రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు.

పదవి విరమణ వ్యక్తి కే.. వ్యక్తిత్వానికి కాదు

- అర్థ గణాంక శాఖ సంచాలకులు దయానంద్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ వ్యక్తి కే కానీ వ్యక్తిత్వానికి కాదని అర్థ గణాంక శాఖ సంచాలకులు దయానంద్ అన్నారు. హైదరాబాద్ ముఖ్య ప్రణాళిక కార్యాలయంలో సూపరిండెంట్‌గా విధులు నిర్వహించే గీతాంజలి మంగళవారం పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ.. 37 సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతల నుండి పదవి విరమణ తీసుకుంటున్న గీతాంజలి ఎంతో నిబద్ధతతో పని చేసిందన్నారు. ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని, విరమణ అనంతరం వారి సేవలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని కోరారు. అనంతరం హైదరాబాద్ ముఖ్య ప్రణాళిక అధికారి డాక్టర్ ఎస్. సురేందర్ మాట్లాడుతూ గీతాంజలి విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండేదన్నారు. ఆమె వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, టీఎన్జీవో సంఘం కార్యదర్శి హరికృష్ణ, టీజీఓ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, డివైఎస్‌ఓలు ఆనంద్, మనోహర్, అరుణ,ఉమ మహేశ్వరి, ప్రమీల, ఎంపిఎస్‌ఓలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ శాలరీ ఇప్పించాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రెండో పీఆర్‌సీ కమిటీని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు కవ్వం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బూర నరేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు తెలంగాణ ఫస్ట్ పీఆర్‌సీలో బేసిక్ పే ఇవ్వకుండా అన్యాయం చేశారని కనీసం ఈ పీఆర్‌సీలోనైనా మాకు 100% గ్రాస్ శాలరీ శాలరీ ఇవ్వాలని, ప్రతి దినం వివిధ రకాల అంటువ్యాధులతో పోరాటం చేస్తున్నామని మా కుటుంబాలకు రక్షణగా రిస్క్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. పాత పీఆర్‌సీకి సంబంధించిన పీఆర్‌సీ ఏరియల్స్ ఇవ్వాలని అడగడం జరిగినదన్నారు. పీఆర్‌సీ కమిటీ చైర్మెన్ శివకుమార్ స్పందించి మీరు చెప్పినవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సమీ, వైస్ ప్రెసిడెంట్ రంజిత్, సత్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ హెూదాలల్లో పనిచేసిన 24 మంది పదవీవిరమణ పొందారు. బంజారాహిల్స్‌లోని సీసీసీలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ జే.పరిమళ హననూతన్, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ అఫీసర్ సుధారాణి, సిటీ పోలీస్ కోవాపరేటీవ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సెక్రెటరీ, సిటీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు నల్లా శంకర్‌రెడ్డి,ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు. పదవీవిరమణ పొందిన వారిని నగరసీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ముషీరాబాద్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి విజయం తథ్యమని దానికి గాంధీనగర్ డివిజన్ నుండి భారీ మెజారిటీని అందిస్తామని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్‌లోని చిక్కడపల్లి వివేక్ నగర్ బస్తీ, కాపు వాడ, పర్థివాడ, కల్లెపల్లి బ్రదర్స్‌వీధి, బాపు నగర్‌లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పది ఫలితాలల్లో లిటిల్ ఫ్లవర్100శాతం ఉత్తీర్ణత

- విద్యార్థులకు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఓల్డ్ ఆల్వాల్, టెంపుల్ ఆల్వాల్, వెంకటాపురంలో గల లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థలు పది ఫలితాలల్లో ప్రభంజనం సృష్టించాయి. ఈ సందర్భంగా మంగళవారం విడుదలైన తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులను లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కె.సదానంద్, ప్రిన్సిపాల్ జ్యోతి సదానంద్ డైరెక్టర్ సాహితీ సదానంద్, వైస్ ప్రిన్సిపాల్ శివిలి రాయి, హెడ్‌మాస్టర్ లక్కీ శామ్యూల్, నాగజ్యోతి తదితరులు10/10జీపీఏ సాధించిన ఎస్. ప్రీతి, వి.ఆనంద్ విద్యార్థులకు పుష్పగుచ్చాలను ఇచ్చి అభినందనలు తెలియ జేశారు. 9.8 సాధించిన 5గురు విద్యార్థులు, 9.7సాధించిన 8 మంది విద్యార్థులు, 9.5సాధించిన 10 మంది విద్యార్థులు,9.3 సాధించిన 5 మంది విద్యార్థులు, 9.2 సాధించిన సాధించిన ముగ్గురు విద్యార్థులకు 9పాయింట్స్ సంపాదించిన 9మంది విద్యార్థులకు, డిస్టింక్షన్ పొందిన విద్యార్థులకు, ఇతర విద్యార్థులకు పాఠశాల ఆవరణలో శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల పనితీరును విద్యార్థుల పట్ల వారు తీసుకుంటున్న శ్రద్ధను విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు. లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కె. సదానంద్ మాట్లాడుతూ. విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషి మహెూన్నతమైనదని కొనియాడారు.

బాలికలదే పైచేయి

- పదో తరగతి ఫలితాల్లో జిల్లాకు 30వ స్థానం
- 86.76 శాతం ఉత్తీర్ణత సాధింపు
- 9,691 మంది విద్యార్థులు ఫెయిల్
- జవాబు పత్రాల రీకౌంటింగ్, రీవాల్యుయేషన్‌కు అవకాశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదో తరగతి ఫలితాల్లో హైదరాబాద్ జిల్లాకు 30వ స్థానం దక్కింది. జిల్లాలో ఈసారి మొత్తం 73,202 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 63,511 మంది ఉత్తీర్ణత సాధించి 86.76శాతంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లో 30వ స్థానంలో నిలబెట్టారు. అయితే గత ఏడాదితో పోల్చితే ఈసారి 5శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక హైద రాబాద్ జిల్లాలో బాలికలు 37,818 మంది పరీక్షలకు హాజరుకాగా, 33,998 మంది ఉత్తీర్ణత సాధించి 89.90 శాతం నమోదు చేశారు. 35,384 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా, 29,513 మంది ఉత్తీర్ణత సాధించి 83.41 శాతం నమోదు చేసి, బాలికల కంటే 6 శాతం తక్కువ నమోదు చేసి వెనుకంజలో నిలిచారు.మొత్తంగా పదోతరగతి ఫలితాల్లో బాలికలే తమ హవా కొనసాగించారు. కాగా జిల్లాలోఈ పరీక్షల్లోబాల, బాలికలు కలిపి మొత్తం 9,691మంది విద్యార్థులు ఫెయిల్‌అయ్యారు. పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం నాంపల్లిలోని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్టీ) ప్రాంగణంలో విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి బుర్రావెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవ సేనా, ఆశాఖ ఉన్నతాధికారులతో కలిసి ఫలితాలు విడుదల చేశారు.

పర్వాలేదనింపిచిన ప్రభుత్వ విద్యార్థులు







పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో హైదరాబాద్ జిల్లాల్లోని సర్కారు పాఠశాలల్లోని విద్యార్థులు పర్వాలేదనిపించారు. ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ధీటుగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఫలితాలు మెరుగుపడడం విశేషం. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు జిల్లా అధికారి నుంచి మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, టీచర్ల కృషి, విద్యార్థుల కఠోర శ్రమే ఈ ఉత్తమ ఫలితాలకు కారణమని తెలిసింది. జిల్లాలో 182 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. వీటి నుంచి 7,445 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 5,873 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 78.89శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాదిలాగే ఈసారి కూడా పలు ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలావుంటే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులు 10కి10 జీపీఏ సాధించి రికార్డు సృష్టించారు. ఇందులో వి.ప్రతీక్ష (సుల్తాన్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల), డి.అక్షిత(అమీర్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల), బి.చరిత(హైదరగూడ ప్రభుత్వ సెయింట్ పీటర్స్ హైస్కూల్), జె.జోష్న ప్రియా(మాసబ్‌ట్యాంక్ రెడ్‌క్రాస్ ప్రభుత్వ బాలికల పాఠశాల)ఉన్నారు.ఇక నాంపల్లిజోన్ పరిధిలో 15 ప్రభుత్వ పాఠశాలల్లో.. రెండు సర్కారు బడులు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో ఒకటి గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ అలియా కాగా.. మరోకటి గోషామహల్ బజార్ ఘాట్ గవర్నమెంట్ హైస్కూల్. ఇదిలావుంటే నాంపల్లి మండంలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి వి.ప్రతీక్ష 10 జీపీఏ సాధించగా.. ఇదే స్కూల్‌కు చెందిన విద్యార్థి పూజ శర్మ 9.8 జీపీఏ సాధించింది. అలాగే కుంట రోడ్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన సుప్రియ 9.7, జి.తరుక్ 9.2 జీపీఏ సాధించారు. హైదరాగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశా లకు చెందిన శ్రీవిద్య 9.3 జీపీఏ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బి.భవాని 9.7జీపీఏ సాధించింది. ఇదిలావుంటే సైదాబాద్ మండంలోని జీహెచ్‌ఎస్ మలక్‌పేట్‌కు చెందిన విద్యార్థులు అంజనేయులు 9.7 జీపీఏ, పూజిత, స్పందన 9.5 జీపీఏ, హరిక, ఐశ్వర్య 9.2జీపీఏ సాధించి రికార్డు సృష్టించారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మండల విద్యాధికారులు అభినందనలు తెలిపారు. ఇదిలావుంటే జిల్లాలోని పలు మండలాల్లో చాలామంది విద్యార్థులు 9 నుంచి 9.5జీపీఏ సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఓవరాల్‌గా హైదరాబాద్ 86.76శాతం ఉత్తీర్ణత సాధించి 30వ స్థానంలో నిలిచింది. మొత్తం 73,202 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 63,511 మంది పాసయ్యారు. కాగా ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయిగా నిలిచింది.

జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

వచ్చే నెల 3 నుంచి 14 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16లోపు సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించేందుకు గడువు విధించినట్టు వెల్లడించారు. జవాబు పత్రాల రీకౌంటింగ్, రీవాల్యుయేషన్‌కు అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు.

పదో తరగతి ఫలితాలలో శ్రీసాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్

విద్యార్థుల ఉత్తమ ఫలితాలు



- 10/10 మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

పదవ తరగతి ఫలితాలలో శ్రీసాయిరాం గ్రూప్‌ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తమ ఫలితాలు సాధించారు. హైదరాబాద్ సిటీలోని అన్ని బ్రాంచీల నుండి 292 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 290 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. అన్ని బ్రాంచ్‌లలో 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. శ్రీకృష్ణనగర్ బ్రాంచ్ నుండి 193 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ బ్రాంచ్‌లో 10/10మార్కులతో 9 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ వెంకటేశ్వరరావు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా అన్ని బ్రాంచ్లలో 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, అందుకు చాలా సం తోషంగా ఉందని అన్నారు. అందుకు ప్రధాన కారణం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమ శిక్ష ణ, ప్రతినెల 10వ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహించటం వల్ల ఉపాధ్యాయుల కృషి, పట్టుదల ఉత్తమ ఫలితాలు సాధించుటకు ప్రధాన కారణమని చైర్మెన్ ఉపాధ్యాయులను అభినందించారు. మొదటగా ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి వేడుక చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వరనగర్ డివిజన్‌లో సికింద్రాబాద్ పార్లమెంటరీ ఎన్నికల బూత్ కమిటీ సన్నహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానమైన ఐదు అంశాలను నాయకులందరూ కలిసి చర్చ గోష్టి నిర్వహించి తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రథాలపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి, ఫోటోను ముద్రించాలని కోరారు., ఎన్నికల ప్రచార పాంప్లెట్లు స్టిక్కర్ల ఉండాలని, ఎంపీ అభ్యర్థి, నియోజకవర్గ ఇన్‌చార్జిలతో వెంటనే సమా వేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లో ఎక్కడ ప్రచార కార్యక్రమాలు ఏర్పాటు చేసిన భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రచారాన్ని ఎంపీ అభ్యర్థి నుండి ఆర్థరైజేషన్ లెటర్ ఇవ్వాలని సమావేశంలో తీర్మానించి ఇన్‌చార్జిలకు తీర్మాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్‌తో పాటు డివిజన్ కమిటీ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మంచి వికాస్ ప్రతినిధులు







నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఉప ఎన్నిక నేపథ్యంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డంఎబెల్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ బాబు ఇన్‌చార్జి రఘునాథ్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ వికాస్ మంచ్ సభ్యులు మాట్లాడుతూ కంటోన్మెంట్ లో శ్రీగణేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని, పోరాడుతున్న వికాస్ మంచ్ పోరాటానికి కాంగ్రెస్ మద్దతు తెలపడం శుభపరిణామమన్నారు. కంటోన్మెంట్‌ను జీహెచ్‌ఎంసీలో విలీన ప్రక్రియకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాను కూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కంటోన్మెంట్‌లో స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్లు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో అభ్యర్థి శ్రీగణేష్‌తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

చదువు సామాజిక న్యాయం అనే ఎజెండాతోనే టీఎస్‌ఏ ఆవిర్భావం



నవతెలంగాణ-ఓయూ

చదువు పోరాటం సామాజిక న్యాయం అనే ఎజెండాతో తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (టీఎస్‌ఏ), ఆవిర్భవించిందని, విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన పోరాడుతామని విద్యను వ్యాపారం చేసే కార్పొరేట్ శక్తులపై పోరాటం చేస్తామని టీఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల లో మంగళవారం టీఎస్‌ఏ నూతనంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధు లుగా రిటైర్డ్ హైకోర్ట్ జడ్జి జస్టిస్ చంద్ర కుమార్, అమరుడు శ్రీకాంత చారి తల్లి కాసోజు శంకరమ్మ, రాజారాం యాదవ్ యువజన సమాఖ్య అధ్యక్షులు పిల్లుట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ.సామాజిక న్యాయనికై పాటుపడాలని పేదలకు ఉచిత మెరుగైన విద్య వైద్యం ఈ సమాజం లో దొరకడం లేదని పాలకులు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఇది సమాజానికి పేద ప్రజలకు తీవ్ర నష్టం చేకూరుస్తుందన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యార్థి నాయకులు పోరాటం చేయాలన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి రాష్ట్ర కార్యదర్శి రంజిత్ వర్మ సిటీ ప్రెసిడెంట్ సిద్దు ఓయూ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

పది ఫలితాలలో సత్తా చాటిన

వివేకానంద విద్యార్థులు



- సత్కరిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని జ్ఞానిజైల్‌సింగ్‌నగర్ బస్తీలో ఉన్న వివేకా నంద స్కూల్‌లో ఇద్దరు విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. ఫిలింనగర్‌లోనే అత్యధికంగా ఈ పాఠశాలో నుంచి ఇద్దరు విద్యార్థులు గౌరీ, బి.హేమలతలు 10/10 జీపీఏ సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. మొత్తంగా 97శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రామచంద్రయ్య తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ అనంతరాములుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.

పది ఫలితాల్లో రేడియంట్ హైస్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, ఎల్లారెడ్డిగూడలోని రేడియంట్ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మెన్ ఉత్తీర్ణులైన విద్యార్థులను, అధ్యాప కుల ను, వారి తల్లిదండ్రులను జూబ్లీహిల్స్ రేడియంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అహ్మద్ అభినందించారు. అధ్యాపకులు పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థులలో క్రమశిక్షణ, ఉత్తమ ఫలి తాలు సాధించుటకు ప్రధాన కారణమన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించామని స్కూల్ చైర్మెన్ ఆనందం వ్యక్తం చేశారు.

పది ఫలితాలల్లో నూర్ గ్రూప్ ఆఫ్ హైస్కూల్‌లో ఉత్తమ ఫలితాలు



- జవహర్‌నగర్ నూర్ హైస్కూల్లో నూరు శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం జవహర్‌నగర్‌లో గల నూర్ హైస్కూల్లో పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా నూర్‌హై స్కూల్ చైర్మెన్ మహమ్మద్ కాజా కుద్బుద్దీన్ పలు వివరాలను తెలియజేశారు. ఆ పాఠశాల మూడు బ్రాంచ్‌లలో 125 మంది పదవ తరగతి పరీక్షలు రాశారని, అయితే 118 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అదేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

పది ఫలితాలల్లో సాయి కృప హైస్కూల్లో

నూరు శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, కృష్ణానగర్‌లోని సాయి కృప హైస్కూల్లో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ అంజన్ రావు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించటానికి ఉపాధ్యాయుల పట్టుదల, విద్యార్థుల కృషి ,తల్లిదండ్రుల ప్రోత్సాహం ముఖ్య కారణం అని ప్రిన్సిపాల్ వారిని అభినందించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థి కీర్తిక తెలుగు, హిందీలో10/10 మార్కులు సాధించింది. అదే విధంగా ప్రార్థన తెలుగు, బయాలజీ, హిందీలో10/10 సాధించినట్లు తెలిపారు.

పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన

శాంతినికేతన్ హైస్కూల్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్‌నగర్‌లోని శాంతినికేతన్ హై స్కూల్‌లో మంగళవారం వెలు వడిన పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రుద్రరాజు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను, వారి తల్లిదం డ్రులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపాధ్యాయుల పట్టుదల, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన ఉత్తమ ఫలితాలు సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. పలువురు విద్యార్థులు వర్ధిని యాదవ్ (9.7), బి.తనుష్క (9.5), ఎన్ నందిత, డి దేశిక్, ఎస్ స్వాతి ,ఎం . జయశ్రీ (9.3) జీపీఏలు సాధించారు.

పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌రోడ్ నెంబర్ 7 ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల, తెలుగు,మాధ్యమంలో చదువుతున్న విద్యా ర్థినీలు పదిలో సత్తా చాటారు. ఆంగ్ల మాధ్యమంలో రిషిత (9.2), వి.విజయ(9.2), శ్రీలేఖ(9.2) తెలుగు మీడియంలో మరియమ్మ పది ఫలితాలల్లో తమ ప్రతిభను కనబర్చారు.

ప్రయివేట్ యూనివర్సిటీలను ప్రోత్సాహించింది కేసీఆరే



నవతెలంగాణ-ఓయూ

ప్రభుత్వ యూనివర్సిటీలను భ్రష్టు పట్టించి ఆగం చేసి ప్రయివేట్ యూనివర్సిటీలకు రెడ్ కార్పెట్ వేసింది కేసీఆర్ అని ఓయూ జేఏసీ చైర్మెన్ లోకేష్ యాదవ్ అన్నారు. ఉస్మా నియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళా శాల వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఓయూలో వాటర్ కరెంట్ కొరత ఉందని మాజీ సీఎం కేసీఆర్ ట్విట్టర్ చేయడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం ఓయూలో వేసవి సెలవుల సందర్భంగా ఓయూ అధికారులు ఒక సర్క్యులర్ జారీ చేశారు. ఆ సర్క్యులర్ తప్పు పడుతూ కెసిఆర్ ట్విట్టర్ చేశారు. 9 సంవత్సరాలు కేసీఆర్ రాష్ట్రాన్ని పాలించి ఏ రోజు కూడా ఓయూ గురించి మాటాడని కేసీఆర్ ఈరోజు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం పెంచింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు. 17 లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బీఆర్‌ఎస్ పార్టీ గెలవదని, ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

'పది' ఫలితాల్లో సత్తా చాటిన సెరినిటి విద్యార్థులు



నవతెలంగాణ-కీసర

ఏప్రిల్ 30వ తేదిన వెలువడిన పదో తరగతి ఫలితాల్లో నాగారం సెరినిటి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 61 మంది విద్యార్థులు ఏ1 గ్రేడ్ పాయింట్లు సాధించి విజయ డంక మోగించారు. గజేంద్ర (10/10), అశోక్ కుమార్ బారిక్ (10/10), హేమంత కుమార్ శర్మ (10/10), గౌతమి (10/10), జ్యోతిక (10/10) జీపీఏ మార్కులు సాధించారు. రమ్యశ్రీ, ప్రణీత్ రెడ్డిలు 9.8 జీపీఏ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత, కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించి శాలువాతో సత్కరించారు.

'పది'లో కాప్రా విజయా స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-కాప్రా

కాప్రాలోని విజయ స్కూల్ విద్యార్థులు పదో తరగతిలంతో ఉత్తమ ప్రతిభ కనబరచి విజయ డంఖా మోగిం చారు. హర్షిత, మనోవికసిత, శ్రీనిత, బి.జగదీశ్వర్ పది జీపీఏ సాధించారు. మరో నలుగురు జీపీఏ 9.8, ముగ్గురు విద్యార్థులు జీపీఏ 9.7, ఐదుగురు విద్యార్థులు 9.5 జీపీఏ సాధించారు. నలభై మంది విద్యార్థులు 9.0 నుంచి 10 పాయింట్ల మధ్య ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్, డైరెక్టర్ కే.వీణ, ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, హెచ్ఎం పద్మావతి, అధ్యాపక బృందం అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన మహేంద్రహిల్స్ విద్యార్థులు



- మూడు స్వర్ణం, రెండు రజతం, నాలుగు కాంస్య పతకాలు కైవసం
- జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి
- ప్రిన్సిపాల్ విజయ లక్ష్మీ

నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని మహేంద్ర హిల్స్ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ..ఏప్రిల్ 28వ తేదీన సూర్యాపేట జిల్లాలోని ఎస్.వి డిగ్రీ కాలేజీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మిడిల్, లాంగ్ డిస్టెన్స్, స్ప్రింట్ అథ్లెటిక్స్ పోటీల్లో మహేంద్ర హిల్స్ గురుకుల డిగ్రీ కళాశాల క్రీడా అకాడమీ విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. మల్లిక (అండర్-20) 1500 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, ఎం.మనీషా (అండర్-20) 100మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, ఎం.పూజ (అండర్-20) 800 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం పతకాలు సాధించారు. ఎం.టబు (అండర్-18) 1500 మీటర్ల పరుగు పందెంలో రజతం, ఎస్.అనుష(ఉమెన్) 3000 మీటర్ల పరుగు పందెంలో రజతం, పీ. ఉషారాణి (అండర్-18) 3000మీటర్ల పరుగు పందెంలో కాంస్యం, జీ.కల్పన (అండర్-20) 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్యం, సాత్వికాంజలి (అండర్ -20) కాంస్యం, కే.మానస (అండర్-18) 1500 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాలు సాధించారు. వారిని స్పోర్ట్స్ ఆఫీసర్ రామలక్ష్మణ్, నోడల్ ఆఫీసర్ శేషు కుమారి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఓవరాల్ స్టేట్ ఛాంపియన్ ట్రోఫీతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, స్పోర్ట్స్ ఇన్‌చార్జి పద్మజా, అథ్లెటిక్స్ కోచ్ భిక్షపతి, పీడీ శోభ, హ్యాండ్ బాల్ కోచ్ పద్మిని గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం



- నాలాలు, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరిక
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ప్రథకాలను అధికారులే ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలి
- మిషన్ భగీరథ నీటిని ఇంటింటికీ అందేలా కృషి చేయాలి

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వ్యవసాయం, ప్రాథమిక విద్యా, వైద్య ఆరోగ్యం, గ్రామీణ నీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ, రెవెన్యూ, పౌరసరఫరాలు, రోడ్లు, భవనాలు, విద్యుత్, ఈజీఎస్, స్త్రీ, శిశు సంక్షేమం, అటవీ, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్ శాఖలపై అధికారులు నివేదికలు అందజేశారు. వేసవిలో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీళ్లను అందించేలా కృషి చేయాలని నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల దగ్గరికి అధికారులే తీసుకెళ్లాలని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కక్ర జంగమ్మ, ఎంపీడీవో గీతారెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామ్ రెడ్డి, ఎంపీటీసీలు శోభారెడ్డి, బొడ్డు వినోద, గట్టగల రవి, నిరుడు రామారావు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి



- కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి తనయుడు రినీష్‌రెడ్డి
- సీనియర్ సిటిజన్స్‌తో సమావేశం

నవతెలంగాణ-కాప్రా

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి తనయుడు రినీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కమలానగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మనిపాల్ రెడ్డి, రినీష్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రినీష్‌రెడ్డి మాట్లాడుతూ..మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. గెలిచిన వెంటనే సీనియర్ సిటిజన్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు. అనంతరం పావనీ రెడ్డి మాట్లాడుతూ కమలానగర్ సీనియర్ సిటిజెన్స్ అందరూ కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, బాలనర్సింహ, విల్సన్, నాగేశ్వర్‌రెడ్డి, రామలింగం, ఎల్లారెడ్డి, నారాయణరావు, పెద్ది నాగరాజు, పెంటయ్య, రామాచారి, వితలాచారి, రామచంద్రారావు, విజేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

లోక్ సత్తా రాష్ట్ర యూత్ అధ్యక్షులు బి.శివరామ కృష్ణ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శివరామకృష్ణ సామాజిక కార్యకర్తగా, యూత్ ఫార్ బెటర్ ఇండియా అధ్యక్షుడుగా, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా సేవలందించారు. ఆయనను పలువురు నాయకలు కలిసిశారు. కలిసిన వారిలో గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, రాంచందర్, శ్రీహరి, బాలయ్య బాల రాజ్, హరి, కనకరాజు, శ్రీకాంత్, అరుణ్, అశోక్ తదితరులు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి



నవతెలంగాణ- మేడ్చల్

ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుంచి మేడ్చల్‌లోని పలు కాలనీల మీదుగా వివేకానంద విగ్రహం వరకు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఉన్న ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి ఎమ్మెల్యేలు ఎవరూ లేరని, తనను గెలిపిస్తే సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవకపోతే 10 సంవత్సరాల అభివృద్ధి ఆగిపోతుందన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి అభివృద్ధికి తోడుపడలని కోరారు. అనంతరం మండల పరిధిలోని డబిల్ పూర్, రావల్ కోల్ లతో పాటు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జడ్పీటీసి శైలజ విజయా నందా రెడ్డి, కౌన్సిలర్లు, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సల్ల వెంకటేష్ యాదవ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,బాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సింగరేణి పోచయ్య, మల్లేష్ యాదవ్, రేగు రాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాలలో ప్రతిభను చాటిన శ్రీబ్రిలియంట్ టెక్నో హైస్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-బోడుప్పల్

పదో తరగతి ఫలితాల్లో బోడుప్పల్‌లోని శ్రీబ్రిలియంట్ టెక్నో హైస్కూల్ విద్యార్థులు అత్యధిక జీపీఏతో విజయదుందుభి మోగించారు. నూటికి నూరు శాతం ఫలితాలను సాధించి శ్రీబ్రిలియంట్ టెక్నో స్కూల్ బోడుప్పల్ ప్రాంతంలోనే నంబర్ వన్ నిలిచింది. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల్లో జె.శృతి (10 జీపీఏ), సింధూజ(9.8), సంహిత (9.7), భరద్వాజ్, కృష్ణవంశీ.యశ్వంత్ (9.5) శాలినీ, తేజస్వీ (9.3), వర్షిత, స్నేహిత (9.0), శ్రీచందు, తన్మయీ (8.7), భావన (8.5),కార్తీక్, దివ్యశ్రీ. జగదీశ్ (8.2) సోహెల్ (8.0. అభిజిత్(7.8), దేవహర్ష, యశశ్రీ, వివేక్ (7.7), మహేశ్ (7.0). జశ్వంత్ (6.8) జీపిఏని సాధించారని స్కూల్ కరెస్పాండెంట్ ప్రానుగోటి రవీందర్ రావు తెలిపారు. నూటికి నూరుశాతం ఫలితాలను సాధించినందుకు రవీందర్ రావు, రమాదేవి లు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలను విద్యార్థులను కరెస్పాండెంట్ రవీందర్ రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

'పది' ఫలితాల్లో విజయరత్న విజయభేరి

- ఉమ్మడి ఘట్కేసర్ మండలంలో టాప్‌గా నిలిచిన పాఠశాల



నవతెలంగాణ-బోడుప్పల్

ఏప్రిల్ 30న వెలువడిన 2024 పదో తరగతి ఫలితాల్లో మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని విజయరత్న పాఠశాల విజయభేరి మొగించిందని పాఠశాల డైరెక్టర్లు తెలిపారు. పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు 10/10 సీజీపీఏ సాధించి ఉమ్మడి ఘట్కేసర్ మండలంలోనే టాపర్‌గా నిలిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థుల ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.
45 మంది విద్యార్థులు 10/10 సీజీపీఏ సాధించారు.
30 మంది విద్యార్థులు 9.8 సీజీపీఏ సాధించారు.
23 మంది విద్యార్థులు 9.7 సీజీపీఏ సాధించారు.
7 మంది విద్యార్థులు 9.5 సీజీపీఏ సాధించారు.
22మంది విద్యార్థులు 9.3 సీజీపీఏ సాధించారు.
19 మంది విద్యార్థులు 9.2 సీజీపీఏ సాధించారు.
15 మంది విద్యార్థులు 9 సీజీపీఏ సాధించారు.
మొత్తంగా 161 మంది విద్యార్థులు 9.0 సీజీపీఏ పైగా సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. విద్యార్థుల కఠోర శ్రమ, తల్లిదండ్రుల తోడ్పాటు, ఉపాధ్యాయుల కృషి, నిబద్ధత ఈ విజయానికి మూల కారణమని పేర్కొన్నారు. విద్యా ప్రణాళికలో నూతన మార్పులు జరిగినా, ప్రశ్నాపత్రాల సరళి విధానం లో మార్పులు వచ్చినా వాటిని అధిగమించి నిర్దిష్ట ప్రణాళికతో ఎప్పటికప్పుడు అకాడమిక్ షెడ్యూల్స్ మార్చుకుంటూ ఉత్తమ ఫలితాలను రాబట్టడంలో అగ్రగామిగా నిలిచామని తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ వారి విజయాలకు నాంది అని పేర్కొన్నారు. పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు కె.విజయసేనారెడ్డి, యం.నరేంద్రనాథ్, యం.నరసింహారావు, కె.శ్రీనివాస్ రెడ్డి అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తరపున ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాత్రను కొనియాడారు.

పది ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

- విద్యార్థులకు ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అభినందన



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రణాళికాబద్ధమైన విద్యా బోధన, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల కఠోర శ్రమ కారణంగానే 2024 పదోతరగతి ఫలితాల్లో ఉప్పల్ డిపో శ్రీ చైతన్య పాఠశాల ప్రభంజనం సృష్టించిందని పాఠశాల ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రకటించిన పది ఫలితాల్లో పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు 10/10 జీపీఏ, 30 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 16 మంది 9.7 జీపీఏ, 21 మందికి 9.5 జీపీఏ, 14 మందికి 9.3 జీపీఏ, 12 మందికి 9.2 జీపీఏ, 13 మందికి వి 9.0 జీపీఏ మొత్తానికి 125 మంది విద్యార్థులు 9.0కి పైగా ఫలితాలను సాధించి విజయ కేతనాన్ని ఎగురవేశారని తెలిపారు. ఉపాధ్యాయులు, యాజమాన్యం నిరంతర పర్యవేక్షణలో విద్యార్థులు శ్రమించి ఈ ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం..బలగం

- కష్టపడి పని చేద్దాం.. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ-బోడుప్పల్

కార్యకర్తల పునాదులపై ఏర్పాటైన బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం-బలగమని కార్యకర్తల కృషితోనే పార్టీ ఈ స్థాయికి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామరావు అన్నారు. మంగళవారం బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో కార్పొరేటర్లు, నాయకులు కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కష్టపడి పని చేసే కార్యకర్తలే బలం-బలగమని అన్నారు. పార్టీ అధికారంలో లేదని ఎవరూ నైరాశ్యపడొద్దని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ విస్మరిస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించాలన్నారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 65 శాతం ఉత్తీర్ణత





నవతెలంగాణ-కీసర

కీసర మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 65శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని కీసర మండల విద్యాశాఖ అధికారి శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కీసర మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 624 మంది విద్యార్థులకుగాను 406 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 218 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని తెలిపారు. జడ్జీహెచ్ఎస్ బోగారంలో 33 శాతం, జడ్పీహెచ్ఎస్ చీర్యాలలో 62శాతం, జడ్పీహెచ్ఎస్ దమ్మాయిగూడలో 63శాతం, జడ్పీహెచ్ఎస్ కీసరలో 75శాతం, జడ్పీహెచ్ఎస్ నాగారంలో 63శాతం, జడ్పీహెచ్ఎస్ రాంపల్లిలో 65శాతం, జడ్పీహెచ్ఎస్ యాద్గార్‌పల్లిలో 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కీసర ప్రభుత్వ పాఠశాలలో కె. రామ్ చరణ్‌రెడ్డి 10 జీపీఏ, సాయి చరణ్ 9 జీపీఏ సాధించారని పేర్కొన్నారు.

షిరిడీ సాయిబాబా ఆలయంలో రజతోత్సవం



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని ధర్మపురి కాలనీలో ఉన్న సాయిబాబా ఆలయ రజతోత్సవ కార్యక్రమాల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన 1001 కలశాల పూజ చండీ హెూమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు గోపి, తదితరలున్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన వివేకానంద విద్యాపీఠ్ విద్యార్థులు



నవతెలంగాణ-ఉప్పల్

పది ఫలితాల్లో ఉప్పల్ వివేకానంద విద్యాపీఠ్ విద్యార్థులు సత్తా చాటారు. టి.పవన్ కుమార్ 10/9.8 జీపీఏ, మహమ్మద్ సిరాజ్ 10/9.8., ఈ. బాలపూర్ణిమ 10/9.7.ఈ దాక్షయిని 10/9.7 ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడూరు సుధాకర్, డైరెక్టర్ కోడూరి ఉష మాట్లాడుతూ.. కష్టపడి కాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడు ఫలితాలు వస్తాయని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసి పని చేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏకే. మురుగేష్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్ రావు, జేఏసీ వెంకన్న, రావుల అంజయ్య, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, నరేష్, ఉపేందర్, ప్రభాకర్‌గౌడ్, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, శ్రీధర్, అబ్దుల్ గఫార్, వంశీ, రాజు, వేణు, శ్రీకాంత్, జావేద్, ఖలీల్, బాబురావు, సంజీవ్, భరత్, దప్పు సాయి, నరేష్, సంతోష్, రమేష్ కుమార్ ,యామిని కుమార్, కృష్ణ, సంతోష్, విజయ్ కుమారి, కవిత, గాయత్రి, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరుగైన ఫలితాలు

- 9.5 గ్రేడ్ సాధించిన ప్రణీత్ చారి, హన్సిక గుప్తా, 9.3 గ్రేడ్ సాధించిన అర్పిత గుప్తా





నవతెలంగాణ - జవహర్ నగర్

పదో తరగతి ఫలితాల్లో జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాల నుంచి బాలురు 56, బాలికలు 77, మొత్తం 133 మంది విద్యార్థులకు బాలురు 34, బాలికలు 53 మొత్తం 87 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో బాలురు 60.7 శాతం, బాలికలు 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ పరీక్షల్లో బాలికలే పైచేయి సాధించారు. 9. 5 గ్రేడ్ ప్రణీత్ చారి, హన్సిక గుప్తా, లు సాధించి ముందు వరుసలో నిలిచారు. 9.3గ్రేడ్‌తో అర్పిత గుప్తా రెండో వరుసలో ఉన్నారు. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన హన్సిక గుప్తా, అర్పిత గుప్తాలు కవల పిల్లలు కావడం గమనార్హం. ఫైరింగ్ కట్ట వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని మొత్తం 159 మంది విద్యార్థులకు 98 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇద్దరు 9. 2 శాతం, మరో ఇద్దరు 9.0 శాతం సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన వారికి ప్రధానోపాధ్యాయులు అజామ్, నరసింహ గౌడ్, శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

- ఆహ్వానించిన తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులైన బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ నాలుగో డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు సురేష్ యాదవ్ నివాసంలో రాష్ట్ర నాయ కులు నక్క ప్రభాకర్ గౌడ్, పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్ మారగోని నాగరాణి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రవికుమార్ గౌడ్, సంగపాక ఆంజనేయులు, న్యాలపల్లి నరేందర్, పోలాస కిరణ్, జడల బాలకృష్ణ, జడల శేఖర్, లకు కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని, ప్రజలను మోసం చేశాయన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే అన్ని విధాల అభివృద్ధి పరచుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చిందని, మరికొన్ని ఎన్నికల తర్వాత నెరవేరుస్తామని పేర్కొన్నారు. ప్రజలందరూ ఎంపీగా సునీతమ్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగపాక రాము, తదితరులు పాల్గొన్నారు.



అనంతారంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-శామీర్‌పేట

మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు మల్లారెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మండలంలోని అనంతారం గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కాంగ్రెస్ అంటేనే పేద, బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, మండల నాయకులు బండి జగ్గనాథం, గుర్రం బస్వా రెడ్డి, శ్రీశైలం యాదవ్ ,తాండురి నర్సింహులు, వంగ లక్ష్మారెడ్డి, విష్ణుగౌడ్, కీసరి నర్సింహులు, పాపిరెడ్డి, శ్రీశైలం యాదవ్, కోరైపల్లి మహేష్ , రవీందర్ నాయక్, కటికెలగోపి, నర్సింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి : బండ కింది ప్రసాద్ గౌడ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సీనియర్ నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జవహర్ నగర్ అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రూ.2500 ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కే కే చారి, బోయినపల్లి నరసింహ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, ఛత్రపతి శివాజీ కాలనీకి చెందిన స్వరూపా, ఎల్లమ్మబండ మైనారిటీ యువ నాయకులు షఫీ, బషీర్ అలాగే వారితోపాటు సహచర మహిళలు, యువ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, సమ్మారెడ్డి, సయ్యద్, రాజు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముఖ్యమంత్రి రోడ్డుషోను విజయవంతం చేయండి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షోను విజయవంతం చేయాలని బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటిరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదిలో ప్రతిభ చాటిన పటేల్ హై స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్‌లోని పటేల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని కరస్పాండెంట్ రావుల వరప్రసాద్ అన్నారు. తమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులందరు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సానియా బేగం జీపీఏ 9.8, వై.చందన జీపీఏ 9.5, బి.సాయి చరణ్ జీపీఏ 9.3, జి.డి.శ్రీమన్నారాయణ జీపీఏ 9.2,యస్.జ్ఞానేశ్వరి జీపీఏ 9.0 గ్రేడ్, పాయింట్లు సాధించి ఈ ప్రాంతానికే తలమానికంగా నిలిచారన్నారు. మంగళవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కార్యాలయంలో అభినందించి జ్ఞాపికలను అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ స్ఫూర్తి కొనసాగించి ఎదగాలని విద్యార్థులను ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రావుల సునీత దేవి, ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయులు నవీన్, మూర్తి, నరేందర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే సంపూర్ణ అభివృద్ధి



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాయని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజల సహాయ సహకారాలతో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేశామన్నారు.కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి రాజకీయాలకే ప్రాధాన్యతనిస్తూ పాలిస్తున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని కొనసాగించాలంటే ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహుమానంగా అందజేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు కొలుకుల జైహింద్, బండ మహేందర్, శశిధర్ ముదిరాజ్, పాపులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఏ శక్తి ఆపలేదు...

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఏ శక్తి ఆపలేదని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండ, నరసింహ బస్తి,రావి నారాయ ణరెడ్డి నగర్, కట్ట మైసమ్మ బస్తి,దేవేందర్ నగర్‌లలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కరపత్రాలు పంచుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ శివారులోని బస్తీలల్లో, కాలనీలలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పిస్తూ మరోపక్క సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదటి నెలనే దాదాపు 46 లక్షల మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లను ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. అదేవిధంగా ప్రతీ పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్కరికి రూ.15 లు వేసిన పాపానా పోలేదన్నారు. ఇటువంటి నాయకుల వల్ల తెలంగాణ ప్రజలకు ఇటువంటి ఉపయోగం లేదని కేంద్రంతో కొట్లాడి మన నిధులను మనము తెచ్చుకుంటేనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. కాబట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మన నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఫాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నాయకులు శివ ముదిరాజ్, అజయ్ ప్రసాద్, చెట్ల వెంకటేష్ పాల్గొన్నారు.



పది ఫలితాల్లో సత్తా చాటిన జెడ్‌పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి 166 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాగా, 136 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఉత్తీర్ణత శాతం 82 శాతం కాగా, అత్యధిక జీపీఏ 9.8, 9 ఆపై జీపీఏ సాధించిన వారిలో 9 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురాచారి, మాట్లాడుతూ.. కూకట్‌పల్లి పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులను నవ రత్నాలుగా అభివర్ణించారు. మనిదీప్ తివారీ 9.8 జీపీఏ, బి.నితిన్ 9.7, లక్ష్మీ నవ్య శ్రీ 9.7, ఇ.లికిత్ కుమార్ 9.5, నాగ నందినీ 9.3, మదుశిక 9.3, యశశ్విని 9.0, సందీప్ 9.0, దనుష్ 9.0 ఈ విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించి ఆణిముత్యాలుగా నిలిచారు. పాఠశాల విద్యార్థులు సాధించిన ఫలితాల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురాచారి, ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరిచారు.

టెన్త్ ఫలితాల్లో విజయ భేరి మోగించిన నేతాజీ హై స్కూల్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పదవ తరగతి ఫలితాల్లో నేతాజీ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. మధ్యతరగతి విద్యార్థులతో 99 శాతం ఫలితాలు సాధించి, అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎస్. ధరణి 10/10, ఏ.సాయి చరణ్ 10/10, కె .సంజన యాదవ్ 10/10 జీపీఏ సాధించారు. అన్నపూర్ణ కుమారి - 9.8/10, ఎం.హసినీ 9.8/10 , ఆర్ లీలా 9.8/10, ఈ. సోనిక 9.8/10, బి. రాఘవేంద్ర 9.7/10, పీయూష 9.7/10, జీపీఏ సాధించారు. ఆపై దాదాపు 30 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించడం విశేషం. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్ చింతల మహేష్ , అకాడమిక్ డైరెక్టర్ నందిని.. మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా నేతాజీ హై స్కూల్ పనిచేస్తుందన్నారు. ప్రతిష్టమైన అకాడమీ ప్రణాళిక, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, విద్యార్థుల నిర్విరమ కృషి, తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహం వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు.

టెన్త్ ఫలితాలలో టీవీఆర్ మోడల్ హై స్కూల్ ప్రభంజనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పదవ తరగతి ఫలితాల్లో అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు మంగళవారం అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ప్రతీ ఏడాది లాగే ఈ సంవత్సరం సైతం పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో 10 జీపీఏ సాధించారు.134 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా...శ్రావణీ, యోగిత భాటి, అంజలి కుమారి, ఎస్.చాందిని, వర్ష వైష్ణవ్, నక్కిన హిమ హాసిని, ఎం.స్నిగ్ధ , బుక్క వరుణ్ తేజ్, కోసుని సూర్యతేజ వర్మ, శీలం మోహన్ కార్తిక్, ఈ. వర్షిత రెడ్డి, బొంతు చరణ్య, జడ్డు ఎస్.ఎస్.ఎన్ మహాలక్ష్మి 13 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. 22 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. 49 మంది విద్యార్థులు 9.7 సాధించగా, 29 మంది విద్యార్థులు 8.8 సాధించి, మిగిలిన 21 మంది విద్యార్థిని, విద్యార్థులు 7 జీపీఏ సాధించి.100 శాతం ఉత్తీర్ణతతో టీవీఆర్ మోడల్ హై స్కూల్ మరొకసారి విజయ దుందుభి మోగించింది. 10/10 జీపిఏ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టీ.కోటి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణ రెడ్డిలు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పనిచేస్తున్నాయ న్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

టెన్త్ ఫలితాల్లో దుమ్మురేపిన వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ ఎస్ఎస్‌సి - 2024 ఫలితాలలో వివేకానద విద్యా మందిర్ హై స్కూల్ విజయదుందుభి మోగించింది. ఎప్పటిలాగే వివేకానంద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 100 శాతం ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. వీరిలో ధనూష్ 9.8, విశాల్ 9.8, గ్రేడ్ లతో పాటు గంటా చందు 9.7 ధీరజ్ 9.7, తనీష్ 9.7 అమిత్ కుమార్ 9.5 భుక్య రిషిత 9.5, చందన 9.3 నెహబాటి 9.3 ఖుషి బర్ఫ 9.3, రోహిత్ 9.2, సరస్వతి 9.2, సాయి సంతోష్ 9.0 గ్రేడ్స్ సాధించి, అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ నేపథ్యంలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస గౌడ్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయుల బృందం పనిచేస్తుందన్నారు. 100 శాతం ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయుల బృందాన్ని, సిబ్బందిని కరెస్పాండెంట్ ఎం.సునీత అభినందించారు.



పది ఫలితాలలో యూనిక్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఐడీపీఎల్ సూర్య నగర్‌లోని యూనిట్ హై స్కూల్లో 22 మంది విద్యార్థులు జీపిఏ 10/10 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ పి.శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తమ పాఠశాల విద్యార్థులు కుత్బుల్లాపూర్ మండలంలోని అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, ఈ సంవత్సరం కూడా ఫలితాలలో 22 మంది విద్యార్థులు జీపీఏ 10/10 మార్కులు సాధించి, కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. పరీక్షకు హాజరైన147 విద్యార్థులలో 146 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 14 మంది విద్యార్థులు జీపీఏ 9.8, ఏడుగురు, 9.7 జీపీఏ, ఏడుగురు 9.5 జీపీఏ 12మంది 9.3 జీపీఏ, 12 మంది 9.2 జీపీఏ13 మంది, 9.0 జీపీఏ 13 మంది విద్యార్థులు సాధించారన్నారు. పాఠశాల మొత్తంలో 9/10 జీపీఏ 93 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ సందర్భంగా పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అందుకు సహాయ సహకారాలు అందించినటువంటి ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ పి.శివయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగభూషణం విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విజయభేరి మోగించిన భాష్యం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పది ఫలితాల్లో విజయదుందుభి మ్రోగించిన, వివేకానందర్ కాలని భాష్యం హై స్కూల్, ఈ సందర్భంగా వివేకానంద నగర్ భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ.. మా విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులై ఉత్తమమైన ఫలితాలు సాధించి, తమ సత్తా చాటారని తెలిపారు. పాఠశాల విద్యార్థులు అందరూ మంచి కృషి చేసి వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. వారు ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిల కృషి అభినందనీయం అని కోనియాడారు. అందరి కృషి వల్ల, విద్యార్థుల ప్రతిభ వల్ల ఈ ఫలితాలు సాధించగలిగామని పేర్కొన్నారు. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు 40 మంది, 41 మంది 9.8 ఉండగా,9 కి పైగా జీపీఏ సాధించిన విద్యార్థులు 238 మంది ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్ ఈ ఓ శిరీష, ప్రిన్సిపాల్ శ్రీదేవి, విజయలక్ష్మి, యమున విద్యార్థులకు పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు.

టీచర్స్ ప్రోత్సాహం వల్లే మాకు ఉత్తమ ఫలితాలు

ఉత్తీర్ణులైన విద్యార్థులు మాట్లాడుతూ.. మా టీచర్స్ అందరూ కూడా మా స్నేహపూర్వకంగా ఉంటూ, మోటివేశషనల్‌గా బోధిస్తూ,రివిజన్ పూర్తి చేసి ఎప్పటికప్పుడు మాతో పరీక్షలు రాయిస్తు, మమ్మల్ని ప్రోత్సహించడం వల్ల పరీక్షల్లో భయం లేకుండా సులువుగా రాసి, ఉత్తమ ఫలితాలు రాయొచ్చు అనుకునేలా మమ్మల్ని ప్రోత్సహించడం వల్లే ఉత్తమ ఫలితాలు వచ్చాయని విద్యార్థులు తెలిపారు.

పది ఫలితాలలో సీఎంఆర్ మోడల్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గాజుల రామారం డివిజన్ పరిధిలోని సీఎంఆర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జీపీఏ 10/10 ఇద్దరు విద్యార్థులు సాధించి విజయకేతనం ఎగరవేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఏ ఓ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి పరీక్షకు హాజరైనటువంటి 120 మంది విద్యార్థులలో జీపిఏ 10/10, ఇద్దరు విద్యార్థులు సాధించి టాపర్‌గా నిలవగా.9.8 జీపిఏ 9 మంది విద్యార్థులు,9.7జీపిఏ ముగ్గురు విద్యార్థులు సాధించగా ఏ1 గ్రేడ్ 36 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విజయం సాధించిన న్యూ ఎరా హై స్కూల్





నవతెలంగాణ-కూకట్‌పల్లి

పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసిన న్యూ ఎరా హై స్కూల్ విద్యార్థులు, మంగళవారం వెలువడిన పదవతరగతి ఫలితాల్లో, 23 మంది విద్యార్థులు 10/10 జీపీఏ పాయింట్లు సాధించగా,13 మంది 9.8 జీపీఏ సాధించగా, 27 మంది 9.7, మరో 13 మంది 9.5 జీపీఏ,22 మంది 9.2 మొత్తం 261 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై నవ శకంలోకి అడుగు పెట్టిన న్యూ ఎరా విద్యార్థులు.. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించి ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అందుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వాళ్ళను ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రేరణ అందించిన ఉపాధ్యాయులను డైరెక్టర్ వేణుగోపాల్ అభినందించారు.

కార్మిక వ్యతిరేక బీజేపీని,అవినీతి బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఓడిద్దాం

- ఐ.ఎన్.టి.యు.సి.రాష్ట్ర కార్యదర్శి

గూడ ఐలయ్య గౌడ్ కార్మికులకు పిలుపు

నవతెలంగాణ : జగద్గిరిగుట్ట.



కార్మిక వ్యతిరేక బీజేపీని అవినీతి బీఆర్ఎస్ ను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట,గాంధీనగర్ పారిశ్రామిక వాడలో కార్మికులను ఐఎన్‌టీయూసీ బృందంతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్మిక చట్టాలనురద్దుచేసి నాలుగు భాగాలుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు కార్మికుల హక్కులను తాకట్టు పెట్టిన మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి రాజ్యాంగ విరుద్ధంగా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రజాపాలన, కార్మిక సంక్షేమ పాలన,పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని కార్మిక రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని పునరుద్ఘాటించారు.మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కార్మికులకు కరపత్రాలు పంచుతూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.టి.యు. సి.నాయకులు యాదగిరి, చంద్రయ్య,శేఖర్, మహిళ కార్మికులబృందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
బుధవారం | మే 1, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్పొరేటర్



నవతెలంగాణ - మీర్‌పేట్
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ తీగల మాధవి సాయినాథ్ రెడ్డి మంగళవారం మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జిల్లెల నరేందర్ రెడ్డి, మీర్ పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, రవీంద్ర చారి, యాదిరెడ్డి ఉన్నారు.

పదిలో తిరుగులేని విజేత శాంతినికేతన్



నవతెలంగాణ - హయత్ నగర్
పదో తరగతి ఫలితాలలో హయత్ నగర్‌లోని శాంతి నికేతన్ విద్యా సంస్థల విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని విద్యా సంస్థల చైర్మన్ రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 10/10 పాయింట్లు 29మంది, 9.8పాయింట్లు 26మంది సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జన్సీ రాధాకృష్ణ, శేషారావు, సుధీర్, ఫణిశ్రీ ప్రబంజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదిలో పలు పాఠశాలల ప్రభంజనం

టెన్త్‌లో 'ఏమినెంట్ విద్యాసంస్థల' విజయకేతనం



నవతెలంగాణ - మీర్ పేట్
పదో తరగతి ఫలితాలలో 'ఏమినెంట్' విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని ఏమినెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ వి వి రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. దెంది సహస్ర రెడ్డి- 10/10 ఏ1 గ్రేడ్, గంటేల జ్యోస్న - 9.8/10, సుఖమేటి శ్రీష - 9.8/10, దెంది సహర్ష్ రెడ్డి - 9.5/10, ఎమ్మది వర్షిత - 9.5/10 పాయింట్లు సాధించారని చాలా సంతోషంగా ఉందన్నారు. మా పాఠశాలల్లో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులచే విశాల వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోకిల రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్‌లో లార్డ్స్ పాఠశాలల విజయ దుందుభి..



నవతెలంగాణ - మీర్‌పేట్
పదవ తరగతి ఫలితాలలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డితో కలిసి సిద్దాల బీరప్ప మాట్లాడారు. మొత్తం 138 మంది విద్యార్థులు ఎ1 గ్రేడ్‌ను సాధించి లార్డ్స్ ప్రభంజనాన్ని మరోసారి నిరూపించారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం పదో తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో లార్డ్స్ స్కూల్ విద్యార్థులది అందెవేసిన చెయ్యి అని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను లార్డ్స్ స్కూల్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పదిలో సత్తా చాటిన 'విశ్రా' విద్యార్థులు



నవతెలంగాణ - మీర్ పేట్
పదో తరగతి ఫలితాలలో 'విశ్రా' విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారని విశ్రా విద్యాసంస్థల డైరెక్టర్ దోర్బల హరినాథ్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. మొత్తం 43 మంది విద్యార్థులలో గణితం-9,సైన్స్-10, ఇంగ్లీషు-8, సాంఘిక శాస్త్రం- 9, హిందీ- 16, తెలుగు-5 మంది, 10/10 ఏ1 గ్రేడ్ పాయింట్లు సాధించారని చాలా సంతోషంగా ఉందన్నారు. మొత్తంగా 43 మందికి గాను 36 మంది విద్యార్థులు 'ఏ' గ్రేడ్లు సాధించారని అన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

విజయకేతనం ఎగరవేసిన ఎడుస్టార్ట్



నవతెలంగాణ- సిటీబ్యూరో
పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఎడుస్టార్ట్ స్కూల్ విద్యార్థులు 100% ఫలితాలు సాధించినట్టు స్కూల్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో 10/10 జీపీఏ ఒకరికి, 9.2 జీపీఏ ఇద్దరికి, 9.7 జీపీఏ ఇద్దరికి, 9.5 జీపీఏ ఇద్దరికి, 9.2 జీపీఏ ముగ్గురికి, 9 జీపీఏ 10 మందికి వచ్చాయని తెలిపారు. ఈ ఫలితాల పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీదండ్రులు ఎంతో సంతోషంగా హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బృందం కృషి వలనే మంచి ఫలితాలు వచ్చాయని కొనియాడారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా, ఏ విధంగా పరీక్షలకు ప్రిపేర్ కావాలో సూచించారు. విద్యార్థుల జీవితంలో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుటకు పదో తరగతి చాలా ముఖ్యమన్నారు. ఇప్పటినుండి క్రమ పద్దతిలో విద్యను కొనసాగిస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రిన్సిపల్ సంధ్యారెడ్డి, ఉపాధ్యాయులుచ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- సిటీబ్యూరో
మంగళవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను అందిస్తున్నామని, ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యను అందిస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా వారికి పాఠాలు బోధిస్తూ ఈ యొక్క ఫలితాలు సాధించామని అన్నారు. అనంతరం ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. సాయి సోహన్ 10/10, జస్వంత్ 9.7, జ్యోతి ప్రకాష్ 9.5, సాయి కృష్ణ 9.5, శ్రీ హారిక 9.5, హర్షవర్దన్ 9.2, మణికంఠ 9. ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన కేశవరెడ్డి హై స్కూల్



నవతెలంగాణ - సిటీబ్యూరో
పదో తరగతి పరీక్షా ఫలితాలలో కేశవరెడ్డి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని స్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఎమ్మెస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యం.సాహితి 10/10, అక్షయ్ కుమార్ 9.7, ఏం. లాస్య 9.3, కే. కావ్య 9.2, ఎన్. లక్ష్మీ ప్రసన్న 9.2, ఎన్. ప్రశాంతి 9.0 ఫలితాలు సాధించారని తెలిపారు. మా పాఠశాల యందు ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు లక్ష్యాలలో నిర్దేశిస్తూ వాటిని ఏ విధంగా చేరుకోవాలో సూచిస్తూ వారికి విద్య విలువను తెలియజేస్తూ చదువును ఇష్టంగా చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులు ఇప్పటినుండి క్రమ పద్ధతిలో చదువును కొనసాగిస్తే విజయ తీరాలకు చేరవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్
పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సంతోష్‌నగర్ భాష్యం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘన విజయాన్ని సాధించారని సీఈవో చైతన్య తెలిపారు. 17 మంది విద్యార్థులు 10/10 జీపీఏ, 16 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించినట్టు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను జెడ్ ఈవో అంకమ్మరావు అభినందించారు. ఈ సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ సునీత అభినందించారు.

సత్తా చాటిన గీతాంజలి విద్యాలయ విద్యార్థులు



నవతెలంగాణ - సంతోష్‌నగర్
పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గీతాంజలి విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ దయాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి. ప్రణీత్ 10/10 జీపీఏ సాధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విజయభేరి



నవతెలంగాణ-సిటీబ్యూరో
పదో తరగతి పరీక్ష ఫలితాల్లో లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విజయభేరి మోగించిందని స్కూల్ ప్రిన్సిపాల్ డైరెక్టర్ వారాల నరేందర్ రెడ్డి, డైరెక్టర్స్ బి.సౌమ్య డి. స్నేహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మా స్కూల్ అద్భుత విజయాలను కొనసాగిస్తుందన్నారు. ఏ .హనీ 10/10, కె.మనిషా రెడ్డి 10/10 సాధించారని, డి.నిషిత 9.8, కె .ప్రణీకా రెడ్డి 9.8, పి. అశ్విని 9.8, కె.మనీషా 9.8, 9.7 ముగ్గురు సాధించారని తెలిపారు. మొత్తం 65 మంది విద్యార్థులకు గాను 65 మంది విద్యార్థులు పాస్ అయ్యారని అన్నారు. విద్యార్థుల యొక్క జీవితం తరగతుల నుండి ప్రారంభమవుతుందని అన్నారు. పిల్లలు చిన్నప్పటి నుంచి చదువులో ముందుండాలని, లక్ష్యాన్ని నిర్దేశించినప్పుడు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని అన్నారు. మా స్కూల్ నందు ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులను పరిశీలిస్తూ.. విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా సలహాలు సూచనలు ఇస్తూ పిల్లల్ని చదువుపై శ్రద్ధ కనబరిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన ఆర్కేపురం భాష్యం



నవతెలంగాణ - చైతన్యపురి
ఆర్కేపురంలోని భాష్యం పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు భాష్యం హైదరాబాద్ సీఈవో చైతన్య తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మంగళవారం ఎల్బీ నగర్ జోన్ జెడ్ఈఓ అంకమ్మరావు పాఠశాల ప్రిన్సిపల్ అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ బ్రాంచ్ నుండి 168 మంది విద్యార్థులకు గాను 17 మందికి 10/10 , 18 మందికి 9.8, 25 మందికి 9.7, 5 గురుకి 9.5, 109 మంది విద్యార్థులు 9.0 పైగా సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ అనుపమ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - చైతన్యపురి
పక్కా ప్రణాళికతోనే పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించామని చైతన్యపురి భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ పల్లవి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్లవి రెడ్డి మాట్లాడుతూ 139 మంది విద్యార్థులకు గాను 10 మందికి 10/10, 10 మందికి 9.8, 9 మందికి 9.7, 8 మందికి 9.5, 9 జీపీఏ పైగా 60 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదిలో పహాడి షరీఫ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ - బడంగ్ పేట్
పదో తరగతి ఫలితాల్లో మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పహాడి షరీఫ్ ఉర్దు మీడియం పాఠశాలలో 23 మంది విద్యార్థులకు గాను 22 విద్యార్థులతో 96% ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అమతుల్ మహమూది, ఉపాధ్యాయులు సలీం, దస్తగీర్ బీరప్ప జేబ, తస్లీమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో లోటస్ లాప్ ప్రభంజనం



నవతెలంగాణ-తుర్కయంజాల్
పది ఫలితాల్లో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ ప్రభంజనం సృష్టించిందని పాఠశాల చైర్మన్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ మం జుల రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనస్థలిపురం, హయత్ నగర్, కమలానగర్ విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించారని తెలిపారు. 146 విద్యార్థులలో 9 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధిం చారన్నారు. విద్యార్థులు ఈ. అదితి, డి. జస్ప్రితా రెడ్డి, పి.ప్రణ వి, ఎమ్. సాయి హర్షిత, జి.సృజన, జి. లాస్యా రెడ్డి, గురాన్ష్ సింగ్, కె. దీపక్ రెడ్డి, పి. అభిరామ్ 10/10 సాధించినట్లు చెప్పారు. తమ స్కూళ్ల నుంచి 82 శాతం విద్యార్థులు 9 జీపీఏకు పైగా ఉత్తీర్ణత సాధించారన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, జోనల్ ప్రిన్సిపల్స్ ఉషాకిరణ్, అతీకా ఫాతిమా ప్రిన్సిపల్స్ మహాలక్ష్మి, లక్ష్మి ప్రియ, చైతన్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రభంజనం సృష్టించిన మెగా సిటీ స్కూల్



నవతెలంగాణ- సిటీబ్యూరో
పదో తరగతి పరీక్షా ఫలితాలలో మెగాసిటీ స్కూలు అద్భుత ఫలితాలు సాధించిందని మెగాసిటీ స్కూల్ డైరెక్టర్ పి. సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా మా స్కూలు అద్భుత ఫలితాలు సాధిస్తూ వస్తుందని, దీనికి ముఖ్య కారణం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం అన్నారు. విద్యలో ఎటువంటి రాజీ లేకుండా పిల్లలకు భవిష్యత్ గురించి లక్ష్యాలను నిర్దేశిస్తూ... వారికి చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ చదువు పట్ల ఇష్టాన్ని పెంచుతూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు. మా స్కూల్ నుండి ఎంతోమంది పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పడానికి మేము గర్వపడుతున్నామని అన్నారు. పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉంటే విద్య చెప్పినందుకు ఉపాధ్యాయులుగా మాకు తల్లిదండ్రులకు ఎంతో పేరు తెచ్చిన వారు అవుతారని అన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. 10/10 ఐదుగురికి, 9.8 ఎనిమిది మందికి, 9.7 ఏడుగురికి, 9.5 ఆరుగురుకి 9.3 ముగ్గురికి, 9.2 ఆరుగురుకి, 9.0 నలుగురుకి ఫలితాలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసు, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో శ్రీ ఆదిత్య స్కూల్ విజయకేతనం



నవతెలంగాణ- సిటీబ్యూరో
పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని స్కూల్ చైర్మన్ కెవిస్వి సుధాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ముగ్గురికి 10/10, 29 మంది 9 జీపీఏ పైగా, 23 మంది 8 జీపీఏ పైగా సాధించారాని తెలిపారు. ఈ మంచి ఫలితాలకు ముఖ్య కారణం ఉత్తమ విద్యా బోధన, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఒకటి రెండు సార్లు పాఠాలు చెప్పడం, ఎటువంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధిస్తూ ఈ ఫలితాలు సాధించమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ఇచ్చిందేమీ లేదు..

గాడిద గుడ్డు తప్ప..



నవతెలంగాణ - మీర్ పేట్/ చైతన్యపురి
గడిచిన 10 సంవత్సరాలలో మోడీ బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిందేమీ లేదు.. గాడిద గుడ్డు తప్ప అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో, ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ చౌరస్తాలో రోడ్డుషోలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సెమీఫైనల్స్ అని సెమీఫైనల్స్ లో అవినీతి అక్రమాలు పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బండ కేసు కొట్టి ఓడించి గెలిచామని ఇప్పుడు జరుగుతున్న ఎంపీ ఎన్నికలు ఫైనల్స్‌గా అభివర్ణించారు. కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేందుకు హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ జీవితంలో మళ్లీ పదవియోగం లేదని జ్యోష్యం చెప్పారు. కూతురు కవిత బెయిల్ కోసం కేసీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకొని బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపిక చేసి ఆయనను బలి చేస్తున్నారని అన్నారు. ఇక బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయం చేయడం లేదని వ్యాపారం చేయడం కోసం రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. విశ్వేశ్వర్ రెడ్డిని కలవాలంటే అపాయింట్మెంట్ ఉండాలని అలాంటి వ్యక్తికి ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందా అని ప్రజలు ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే బండైనా కొండైనా చిత్తు చేస్తారని అదే రీతిలో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గతంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా ఉండి చేవెళ్ల నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐటిఐఆర్ చేవెళ్ల నియోజకవర్గానికి మంజూరు చేస్తే మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఐటిఐ రద్దు చేశారని అయినా అప్పుడు ఎంపీగా ఉన్న కొండ ప్రశ్నించలేదని ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని తెలిపారు. ఇక తనను తిట్టడానికే ప్రధాని మోడీ ఏడు విమానాలు వేసుకొని తిరుగుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కే ఎల్ ఆర్, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారి జాత నర్సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు షోలో మోడీ, కేసీఆర్‌లపై విరుచుకుపడ్డ సీఎం రేవంత్ రెడ్డి

బద్ధకస్తుడికి.. బాధ్యతాయుతమైన నాకు పోటీ..

ఉద్యమం ముసుగులో పదవులు పొందలేదు..

కొండా పొలిటికల్ టూరిస్టు.. నేను ప్రజాసేవకున్ని

కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో పదవి పొందా..



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
12
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు సంకేతం మేడే

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటై తమ హక్కుల కోసం కార్మికులు రక్తం చిందించి వీరోచితంగా పోరాడి సాధించిన రోజే మేడే.... ఈ రోజు కార్మిక వర్గ చైతన్యానికి ప్రతి రూపం 8 గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886 మే 1న లక్షలాది కార్మికులు పోరాటం ప్రారంభించారు. దీనికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత అమెరికా దేశం చికాగో లోని హే మార్కెట్ లో భారీ ప్రదర్శన నిర్వహించారు.కానీ అదికాస్త ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. విచక్షణ రహితంగా జరిపిన కాల్పులలో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. ఒక పోలీసును హత్య చేశారని నిరాధార అభియోగంతో కార్మిక నాయకులను ఉరితీశారు. అయినా కార్మిక లోకం వెనకడుగు వేయలేదు మార్కెట్లో జరిగిన మారణకాండను నిరసిస్తూ అనేక దేశాల్లో ఉద్యమాలు జరిగాయి. చికాగో మారణకాండలో ప్రాణాలర్పించిన కార్మికులను స్మరిస్తూ ప్రతిఏటా మే 1న కార్మిక దినోత్సవం నిర్వహిస్తున్నారు. అప్పటినుంచి మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు మేడే వేదికగా మారింది.. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేటట్లు నాలుగు కోడ్ లు తెచ్చింది. "సంపదను ఉత్పత్తి చేసే వాడికే సంపద చెందాలి"అనే నినాదం కార్మికులు చేసే పోరాటాలకు మార్గదర్శకం ప్రస్తుతం భారత ప్రజానీకం అనేక సవాళ్లని ఎదుర్కొంటున్న అధికధరలు, నిరుద్యోగం పేదలకు అందని విద్యా,వైద్య సదుపాయాలు కర్మాగారాల మూసివేతలు లాకౌట్ ఇంకా ఎన్నో విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.అతి తక్కువ వేతనాలతో సామాన్యుని బ్రతుకు భారమైంది. కార్మికుల జీవన ప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మరిన్ని కార్మిక పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంట్రాక్టు లేబర్ విధానాన్ని రద్దుచేసి "సమాన పనికి సమాన వేతనం" చెల్లించాలనేది ఏఐటీయూసీ కార్మిక సంఘం ద్వారా కోరుకుంటున్నాం..

చికాగో నందు జరిపిన ఉద్యమ స్ఫూర్తి తో 138 వ మే డే కార్మిక సంఘీభావ దీక్ష దినోత్సవం మేడ్చల్ జిల్లావ్యాప్తంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి తెలియజేసుకుంటున్నాం.... ప్రపంచ కార్మికులారా ఏకంకండి ..కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి...

ఏ.ఐ.టి.యూ.సి.జిల్లా కమిటి.
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా...

కార్మికుల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం





- **శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దపురం మదన్ గౌడ్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సంఘటిత , అసంఘటితరంగ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తానని కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, స్వర్ణ కంకణం సన్మాన గ్రహీత, ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు. 138వ ప్రపంచ కార్మిక దినోత్సవ నేపథ్యంలో... సోమవారం షాపూర్ నగర్‌లోని తన కార్యాలయంలో ముద్ధాపురం మదన్ గౌడ్ నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు... కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, షాపూర్ నగర్‌లోని తన నివాసంలో ఉంటూ... కార్మిక నాయకుడిగా గత 4 దశాబ్దాలుగా కార్మికులకు సేవలు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తన మనసులోని సంతోషం వ్యక్తపరిచారు. జీడిమెట్ల, గాంధీ నగర్, బాలనగర్, పారిశ్రామిక వడలలోని చాలా పరిశ్రమలలో తాను కార్మిక నాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ... పరిశ్రమలలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి అండగా ఉంటూ.. ఆపద సమయంలో ప్రత్యక్షంగా పాల్గొని చేయూత అందించి, ఆ కార్మికునికి, కార్మిక కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందించడమే తన జీవిత లక్ష్యం అన్నారు.

అప్పట్లో రెడ్డీస్ ల్యాబ్ లో నాయిని నరసింహారెడ్డి పై గెలుపు...

కార్మిక నాయకుడు ముద్దపురం మదన్ గౌడ్ ప్రస్థానం గత 40 సంవత్సరాల క్రితం అప్పటి జనతాదళ్ పార్టీ ఎమ్మెల్యే నాయిని నరసింహారెడ్డి పై మొదటిసారి " డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ "కంపెనీ నందు యూనియన్ ఎన్నికలలో పోటీ చేసి ఘన విజయం సాధించడంతో కార్మిక నాయకుడిగా ప్రస్థానం మొదలైంది. షాపూర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాయికి తీసుకురావడంతో విద్యా కమిటీ ఛైర్మెన్‌గా ఎన్నలేని సేవలు అందిచారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందనే భవనంతో 32 సంవత్సరాల క్రితమే సూరారం శివ హిల్స్ లోని " శ్రీ ఉమామహేశ్వర స్వామి " ఆలయం నిర్మించారు. ప్రస్తుతం జీడిమెట్ల, గాంధీనగర్ ,బాలనగర్ లలోని చాలా కంపెనీలలో నాయకత్వం వహించడం జరుగుతుంది. కార్మికులకు సేవలు అందించినందుకు 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ఇచ్చారు. 2012లో దక్షిణ కొరియాలో జరిగిన అంతర్జాతీయ కార్మికుల సదస్సులో మన భారతదేశం తరపున కేంద్ర కార్మిక శాఖ, ప్రధాన కార్యదర్శి వసుంధర శర్మ తో కలిసి ముద్దాపురం మదన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్మిక సదస్సులో 11 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు వేతన ఒప్పందం చేసిన సందర్భంగా జీడిమెట్ల లోని " పోరస్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ " కంపెనీ కార్మికులందరూ కలిసి స్వర్ణ కంకణం తొడిగి సన్మానించారు. కరోనా సమయంలో కార్మికులకు సేవలందించినందుకు " చెన్నై గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ " డాక్టరేట్ అవార్డు తో శ్రీ ముద్దాపురం మదన్ గౌడ్ ని సత్కరించింది. ఆ రోజుల్లో ఐఎన్టీయూసీ కార్మిక నాయకుడిగా ఉన్నప్పటికీ, కార్మికులకు సేవ చేయడం గుర్తించి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉత్తమ కార్మిక నాయకుడిగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రతిదినం.. అనుక్షణం పోరాడుతూ.. కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ.. కార్మికుల ఆనందమే తన తన జీవితంగా భావిస్తున్న.... కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్ గౌడ్. మే డే ను విజయవంతం చేద్దాం : 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం జరగబోయే మేడే ఉత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.



శ్రీనివాస నగర్ కాలనీలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే కాంగ్రెస్‌కు ఓటు వేసి, అభివృద్ధికి బాటలు వేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం శ్రీనివాస నగర్ కాలనీ వాసవి నగర్ కాలనీ గంగపుత్ర కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజసింహారెడ్డి, బలవంత రెడ్డి, నాగేశ్వరరావు , సూర్య కిరణ్ , మధు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అల్వాల్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిం చారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVILJUDGE: RANGA REDDY DISTRICT, AT: MAHESHWARAM
O.S.No.234 OF 2023

Between:
1.Jasty Chandrika Rani, W/o. LateJasty Satyanarayana, Age: 67yrs, Occ:- Housewife, R/o Plot No.36 C, Eshwaripuri Colony, Sainikpuri, Hyderabad-500094.
2.K.Pavani, Wo.Manoj Kumar, D/o.Late Jasty Satyanarayana, Age: 42 Yrs, Occ: Housewife, R/o.H.No:1-1-284/31, Kapra Part, Kapra, Secuendrabad-500062.
...Plaintiffs
AND
All concerned.
...Defendants

NOTICE

Please take notice that the Plaintiffs herein has filed the Suit for Declaration of Legal Heirs of Deceased Late Jasty Satyana rayana. The suit is stands posted **to 27-12-2023** for appearance. If anybody have any right or claim regarding the mentioned suit schedule properties. The Conce rned will be required to present before the Hon'ble Junior Civil Judge at Maheshwaram **on 27-12-2023 at 10:30am,** either in person or through an advocate, failing which the Hon'ble Court shall proceed to determine the matter exparte.

(BY ORDER OF THE COURT)
Advocate for Plaintiffs.

IN THE COURT OF HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.1717 of 2024

Between:
Smt.Kurut Suryamma and others
...Plaintiffs
AND
The Tahasildar, Nampally Mandal and another
...Defendants
To,
ALL CONCERNED
(Defendant No. 2)

Take notice that plaintiffs have filed above suit O.S No.1717 of 2024 on the file of Hon'ble III Junior Civil Judge, City Civil Court, Hyderabad seeking Decree of Declaration against defendants and Hon'ble Court was pleased to permit plaintiffs to publish case summons through this newspaper against Defendant No.2 i.e., All Concerned. Take further notice that above case O.S No.1717 of 2024 is posted **on 3 June, 2024** and the Hon'ble Court directed all concerned to appear in person or through advocate on said date **at 10:30 a.m.** and if failed to do so will be said ex-parte and matter will be decided according to law and procedure.

//BY ORDER OF COURT//
SUDHAKAR RAO KULKARNI
RAJESH KULKARNI
RAKESH KULKARNI
ADVOCATES
H.No. 5-1-193, Jambagh, Hyderabad-95
9959360401, 7799116901, 9885792197

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: L.B.NAGAR
SO.P.No.86 OF 2021

BETWEEN:
A.Dasharath Rami Reddy
...Petitioner
AND
AYVL Narsimha Reddy & 13 Others
...Respondents
To
Dr.Shivashankar Reddy, S/o. K.Premsagar Reddy, R/o.Flat No.101, Plot No.21, Om Sai Sujatha Residency, Doctor's Colony, Saroornagar, L.B.Nagar, Ranga Reddy District.
...Respondent no.4
Vasavi Co-operative Bank, Rep. by its Manager, Malakpet, Hyderabad
...Respondent No.13

Whereas the above named Petitioner filed the above S.O.P for Grant a Succession Certificate in favour of the Petitioner of the Deceased Late A.Amruth Reddy in respect of Petition Schedule Properties as per Will Deed dated 21-06-2021 against the Respondents. The same is stand posted **on 11-06-2024** for your appearance **at 10-30 A.M** before this Hon'ble Court, either in person or through an advocate duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

//BY ORDER OF THE COURT//
M/s.K.SRINIVASA REDDY
M.DEEPIKA REDDY,
Advocates
Flat No.401, 16-2-751/55/21 Tulip Siri, GA-2, SBH Colonies, Gaddiannaram Hyderabad-60
Counsel for the Petitioner

PUBLIC NOTICE

General Public are hereby informed that, my client **M/s.SRI SAI BALAJI PILLING POINT** a Partnership firm having its TAN NO, HYD5701378, PAN NO. AEQF53074L, and Firm No.484 of 2022 having its registered office at Survey No.172/A Solipur Village, Shadnagar By-Pasa, Farooq Nagar, R.R.District T.S. represented by its Partners **SMT.KANTEPUDI SAIDAMMA and ANDRA ANUSHA** have decided to dissolve the said Firm. Any person having any claim or objection m may inform to the undersigned in writing within a week from today failing which my client will proceed with. the dissolution process as if there are no objection or claims from any one.

MOHIR HAMEED KHAN
H.No.1-8-495/19/C. Vikar Nagar. Near Prakash Nagar, Begumpet. Secunderabad, Hyderabad, Telangana Mobile No.9391025702.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT:HYDERABAD
I.A.No.1432 of 2024
in
A.S.SR.No.7348 of 2024

Between:-
1.Matha Devalayam (Pochamma Gudi) Office in the premises of Sri. Ammawari Allaya Palaka Mandali, Rep.by its Chairman Demarshetty Prem Kumar and others.
...Petitioners/ Appellants
AND
1.A.Hanumanthu and others
...Respondents/Respondents
To,
1.A.Hanumanthu, S/o.A.Jangaiah Aged about: 28 yrs, Occ: Business, R/o.H.No.16-4-317, D.C.Patel Colony. Near Community Hall, Hyderabad.
2.M.Anna, S/o. not known, Aged about: 50yrs, Occ: Business, R/o.H.No.22-2-410, Noor Khan Bazar, Opposite Jaffaria Hospital, Hyderabad.

NOTICE

Please take notice that the above named Petitioners/Appellants have filed the above said I.A. under section 5 of Limitation Act in the Appeal before the Hon'ble Chief Judge, City Civil Court at Hyderabad and you were arrayed as Respondents No.1 and 2 in the above said I.A. and that the said I.A.is posted **on 05-06-2024.** Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court **on 05-06-2024 at 10.30 A.M** either in person or through your Advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
Off:5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad

IN THE COURT OF THE HON'BLE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT:: L.B.NAGAR
C.C.No.196 of 2023

BETWEEN:
Patakamuri Rama Rao
...Complainant
And
Sri Venkata Ranganath Chava and others
...opposite parties
To
1.Mrs.V.Krishna Kumari, W/o.V. Ramachandra Rao, Age about 40 yrs, Occ: Pvt Employee, R/o.Flat No.501, 5 th Floor, CVR Residency, Sri Ven Enclave,Street No.6 (Last Building) Gajulara maram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist
(OP No.2 to 4)
2.V.Raghavendra Rao, S/o. Prasad Rao, Aged about 45 yrs, Occ: Pvt Employee, R/o.Flat No.501, 5 th Floor, CVR Residency, Sri Ven Enclave,Street No.6 (Last Building) Gajulara maram Village, Quthbullapur Mandal,Medchal-Malkajgiri Dist
3.Cherukuri Gopi Raju, S/o.Not known,Aged about 35 yrs, Occ: Software employee, R/o.Flat no.502, 5 th Floor, CVR Residency, Sri Ven Enclave,Street No.6 (Last Building) Gajularama ram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District.

Please take notice that the Petitioner has filed the above complaint against you under Consumer Protection Act seeking allotment of car parking and other reliefs. Whereas in the said application, notices sent to you through process of Court and through R.P.A.D, could not be served upon you as the same were returned unserved. Therefore as per Orders of the Honourable Court, this notice is published, the said application stands posted **on 27-05-2024** for your appearance in the above court **at 10.30 A.m.** and in case you do not appear either in person or through an Advocate the petition will be heard and decided in your absence setting you exparte.

(By Order Of The Court)
K.RAMANJANEYULU
GANGADHAR DESHPANDE
ADVOCATES
Flat No. 305, Raghava Towers, Opp.Archana Hospital, Madinaguda, Hyderabad-49
Mob:9848275561

IN THE COURT OF THE HON'BLE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT:: L.B.NAGAR
C.C.No.197 of 2023

BETWEEN:
Madaraboina Ramanjaneyulu
...Complainant
And
Venkata Ranganath Chava and 3 others
...opposite parties
To
1.Mrs.V.Krishna Kumari, W/o. V.Ramachandra Rao, Age about 40 yrs, Occ: Pvt Employee, R/o. Flat No.501, 5 th Floor, CVR Residency, Sri Ven Enclave,Street No.6 (Last Building) Gajularama ram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District.
(OP No.2 to 4)
2.V.Raghavendra Rao, S/o. Prasad Rao, Aged about 45 yrs, occ: Pvt Employee, R/o.Flat No.501, 5 th Floor, CVR Residency, Sri Ven Enclave,Street No.6 (Last Building) Gajularama ram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District.
3.Cherukuri Gopi Raju, S/o.Not known,Aged about 35 yrs, Occ: Software employee, R/o.Flat no.502, 5 th Floor, CVR Residency, Sri Ven Enclave,Street No.6 (Last Building) Gajularama ram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District.

Please take notice that the Petitioner has filed the above complaint against you under Consumer Protection Act seeking allotment of car parking and other reliefs. Whereas in the said application, notices sent to you through process of Court and through R.P.A.D, could not be served upon you as the same were returned unserved. Therefore as per Orders of the Honourable Court, this notice is published, the said application stands posted **on 27-05-2024** for your appearance in the above court **at 10.30 A.m.** and in case you do not appear either in person or through an Advocate the petition will be heard and decided in your absence setting you exparte.

(By Order Of The Court)
K.RAMANJANEYULU
GANGADHAR DESHPANDE
ADVOCATES
Flat No. 305, Raghava Towers, Opp.Archana Hospital, Madinaguda, Hyderabad-49
Mob:9848275561

IN THE COURT OF THE HON'BLE V JUNIORCIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.No 482 of 2024

BETWEEN:
S.V Venu Gopal Rao, S/o S.V. Shivarama Das
...Petitioner/Plaintiffs
AND
The State of Telangana, Rep. by its District Collector, Lakadikapool , Hyderabad.And others
...Respondents/Defendants
To
The State of Telangana Rep. by its District Collector, Lakadikapool , Hyderabad.
The Thasildar Represented by its Himyatnagar Mandal, Hyderabad.GHMC, Represented by Zonal Commissioner, Charminar zone ,Charminar,T.S
All Concerned.

Please take notice that the above named Plaintiff filed an Original Suit Vide O.S. No: 482 of 2023, Before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, At Hyderabad, the notice issued to you through the Court as well as by post was returned un-served. Hence the Hon'ble V Junior Civil Judge, City Civil Court, At Hyderabad ordered substitute service by way of paper publication vide orders dt. 15-04-2024, the case is now posted on dated: 03-05-2024 for your appearance. You are therefore, called upon to appear in the O.S. No 482 of 2024 at the Hon'ble V Junior Civil Judge, City Civil Court, at Hyderabad on dated: 03-05-2024 at 10.30 a.m. either in person or through an advocate. Otherwise the case will be heard and decided as exparte in your absence.

// BY ORDER OF THE COURT //
P.ACHUT RAMA SHASTRY,
Advocate Office at: H.No: 10-389/2A, Satyaraghavendra Colony, Malkajgiri, Hyderabad
LANDLINE: 040-27059840 Mobile No. 9000009840



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమాన్ని వీరారెడ్డి నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ, న్యూ అంబేద్కర్ నగర్ కాలనీల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

నవతెలంగాణ-కాప్రా

Format C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 pf Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate: **DANAM NAGENDER**
Name of political party: **INDIAN NATIONAL CONGRESS PARTY.**
Name of Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**
Name of Constituency: **08- SECUNDERABAD PARLIMENTARY CONSTITUENCY – TELANAGANA STATE**

I DANAM NAGENDER, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	FIR No.with Name and Adress of Police Station Concerned	Case No. withName of the court	Sections of Acts Concerened Acts Brief Description of Offence(s)	Wheather charges have been farmed (mention Yes or No)
1	224/2023 Khairataba Police Station Hyderabad	CC No. 1809/2024 Dated 27.2.2024	181 IPC Compliant Made by Y.Anitha Reddy, Officer	No
2	403/2023 Narayanguda Police Station Hyderabad	PP Opinion Pending	188, 171E IPC Allegation That Sunil Yadav BRS worker Distributing Cash at Himayat Nagar	No
3	379/2023 Narayanaguda Polic station Hyderabad	CC No. 2964/2024	188, 171(H) IPC, Sec 21/76 CP Act. Meeting Running Overttime attended	No
4	254/2023 Khairatabad Police Station Hyderabad	Pending Trail Vide CC No. 1874/2024 Dated 28.02.2024	290, 188 r/w 34 IPC & 67 (A) CP Act. For Obstructing Free flow of Traffic.	No
5	231/2023 Khairatabad Police Station Hyderabad	Pending Trail Vide CC No. 1681/2024 Dated 28.02.2024	341, 290, 171(H) IPC and 21/76 CP Act. For Obstructing Free flow of Traffic	No
6	343/2023 Banjarahills Police Station, Hyderabad	Pending with MP & MLA Court	147, 148, 149, 160, 323, 427 307 & 506 IPC r/w 156(3) Cr. P.C Allegation That Fisted and pushed into Car.	No
7	745/2012 Banjarahills Police Station, Hyderabad	Pending with MP & MLA Court	143, 353, 427, 504, 506, 342 r/w 34 IPC. Allegation of threat to leave the temple premises and not celebrate Sri Krishna Janamshtami	No

(B) Details about cases of conviction for criminal offences

1	Case No & Name of the Court	CC.No. 120/2020 Hon'ble Special Sessions Judge For Trial Of Criminal Cases Relating To Elected MP's & MLA's Of The State Of Telangana, Hyderabad	Not Applicable	Not Applicable
2	Sections of Act/ Codes involved	U/S 323,506 r/w 34 IPC	Not Applicable	Not Applicable
3	Brief description of offence for which convicted	Allegation Of Voluntarily Causing Hurt & Criminal Intimidation	Not Applicable	Not Applicable
4	Dates of orders of conviction	07/07/2021	Not Applicable	Not Applicable
5	Punishment imposed	Simple imprisonment for six months and pay fine Rs 1000/-	Not Applicable	Not Applicable
6	Whether any Appeal has been filed against conviction order (Mention YES or No)	YES	Not Applicable	Not Applicable
7	If answer to (g) above is YES, give details and present status of appeal	CRLA NO. 279/2021 Pending On The File Of Hon'ble High Court Of Telangana, Hyderabad. The Hon'ble High court suspended the sentence imposed by Trial court till the disposal of the CRLA NO 279/2021. The appeal is pending for disposal before the Hon'ble High Court.	Not Applicable	Not Applicable

Sd/- DANAM NAGENDER
08- Secunderabad Parliament Contesting Candidate

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com


సాయి నటరాజ కూచిపూడి నాట్య అకాడమీ గురువు తులసి శిష్య బృందం షిరిడీ సాయిబాబా సన్నిధిలో నాట్య ప్రదర్శన చేశారు.
నవతెలంగాణ-కల్చరల్

మే డే సందర్భంగా వాడ వాడలా ఎర్రజెండాలు ఎగుర వేయాలి



ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ పిలుపు

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద మంగళవారం 138వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఏఐటీయూసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశి యాదయ్య అధ్వర్యంలో విడదల చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 1886 లోపని భద్రత పని గంట లు తగ్గింపు కొరకై పోరాటాలు చేసి అసువులు బాసిన చికాగో అమరవీరుల ఆశయ సాధన కొరకై పోరాడాలని పిలుపు ఇచ్చారు. కార్మిక చట్టాలు కార్మిక హక్కులు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనాలు ,పని భద్రత, ఇఎస్ఐ, పీఫ్,కార్మికులకు సమగ్ర చట్టం, మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు 24 వెయ్యిలా జీతం, ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దుర్గయ్య, జితయ్యా, కృష్ణ, భ్యాగ్యమ్మ, నర్సమ్మ అమృత, యాదమ్మ సత్తమ్మ శంకర్, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయాలి

సీఐటీయూ కూకట్ పల్లి మండల కమిటీ ఎం.శంకర్

నవతెలంగాణ-కేపీహెచ్ బీ



మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను కార్మిక లోకం శ్రామికులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ కూకట్ పల్లి మండల కమిటీ ఎం.శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో 8 గంటల పని ధినం కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మికులు లక్షలాదిమంది వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్భవించారని ఆ పోరాటంలో అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి ఎంతోమందిని పిట్టల కాల్చి చంపిందని ఆ రక్తం నుంచి తమ చొక్కాలు విప్పి ఎర్రజెండాగా మార్చి ఎగరవేసిన రోజే మేడే కార్మిక దినోత్సవం అని అన్నారు. నాటి నుండి నేటి వరకు అన్ని దేశాల్లో మే ఒకటో తారీఖున మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. మహిళలకు ఓటు హక్కు సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు ఈ హక్కులన్నీ సాధించుకున్నారని అన్నారు ఇప్పుడున్నటువంటి ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు 16 గంటలకు పెం చేస్తున్నారని దీంతో కార్మికులపై పనిభారం పెరుగుతుందని అన్నారు కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడులుగా తీసుకొచ్చిందని తెలిపారు ఇప్పటికీ కార్మికులకు కనీస వేతన అమలు కావటం లేదని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం చాలా కంపెనీలో లేదని తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మిక లోకం చైతన్యవంతంగా ఎన్నికల్లో పాల్గొని ఇప్పుడు వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీనీ చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కే కృష్ణా నాయక్, రాములు, రాజులు, సుధాకర్, మహేష్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస సంపుటి కామన్ సెన్స్

తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివ రెడ్డి

నవతెలంగాణ-కల్చరల్



మాధురి వారణాసి రచించిన కామన్ సెన్స్ వ్యక్తిత్వ వికాస సంపుటి అని తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఏల్లూరి శివా రెడ్డి అన్నారు కామన్ సెన్స్‌కు తెలుగులో సరైన అర్థం ఇంగితం లేదా లోకజ్ఞతగా చెప్పవచ్చని అయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో మాధురి వారణాసి రచించిన కామన్ సెన్స్ గ్రంథ పరిచయ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య శివా రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ వారణాసి ఇంటి పేరు అంత పవిత్రం గా కామన్ సెన్స్ గ్రంథం అంశాలు వున్నాయని వివరించారు. భార్యా భర్తలు సంబంధాలు దిగజారుతున్న నేటి కాలంలో బంధాల విలువలు నైతిక సంబంధాలు బోధించే కామన్ సెన్స్ గ్రంథం అర్థవంతంగా వుంది అన్నారు. కవిత్వం కన్నా నవల కథ సమాజాన్ని సంస్కరించేందుకు దోహద పడతాయి అన్నారు. కామన్ సెన్స్ వైవిధ్య రచన అని వివరించారు. కేతవరపు రాజశ్రీ,భారతి రామచంద్రుని సరస్వతి కరవాది కూచి సాయిశంకర్ తదితరులు గ్రంథంలోని అంశాలు విశ్లేషణ చేశారు. వంశీ రామరాజు అధ్యక్షత వహించిన వేదిక పై గ్రంథ రచయిత్రి మాధురి వారణాసి తొలి ప్రతిని రాధ వ్యాస కృష్ణ దంపతులకు అందజేశారు.

రాజకీయాలు మనుషులను విడదీస్తాయి



నవతెలంగాణ-కల్చరల్

రాజకీయాలు మనుషులను విడదీస్తాయనీ సాహిత్యం కలుపుతుందని ప్రముఖ అభ్యుదయ కవి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఊపా ధ్యక్షుడు ఆచార్య ఏస్.వీ.సత్యనారాయణ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై జ్యోత్స్న కళా పీఠం నిర్వహణ లో డాక్టర్ శరత్ జ్యోత్స్న రాణి రచనల ఆవిష్కరణ క్రోధి నామ ఉగాది పురస్కారాలు ప్రదాన సభ జరిగింది ముఖ్య అతిథిగా ఆచార్య సత్యనారాయణ పాల్గొన్నారు. పురస్కారాలు పద్య కవిత్వం లో డాక్టర్ పోతుకూచి భట్టేశ్వర శర్మ కు వచన కవిత్వంలో జూపాక సుభద్ర కు, సాంస్కృతిక రంగంలో వేలూరి రామకృష్ణ రావు కు బహుకరించి మాట్లాడరు జ్యోత్స్న రాణి భిన్న రంగాలలో ప్రతిభావంతులు అన్నారు. ఆమె సాహిత్యం ద్వారా వ్యక్తులను కలిపే ప్రయత్నం చేస్తారని అభినందించారు పురస్కార గ్రహీతలు వారి వారి రంగాల్లో రాణిస్తున్న వారని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన శరత్ జ్యోత్స్న రాణి మాట్లాడుతూ తన రచనలు సందేశంతో పాటు సామాజిక చైతన్యం కలిగించేందుకు మాత్రమే రచిస్తానని పేర్కొన్నారు. సాహితీవేత్త సాధన నరసింహా చార్య, సాంఘీక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి డాక్టర్ గడప నిరూప ఆచార్య సూర్య ధనంజయ తదితరులు జ్యోత్స్న రాణి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ కార్యకర్తలు డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్‌లోని పరిమళ నగర్, పల్లె ఎన్‌క్లేవ్, పల్లె ప్యారడైజ్, మార్కండేయ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, యాదగిరి, రమా తులసి, మురళీ పంతులు, శోభా రాణి, గోలి శ్రీను, చిన్నారావు, కుమార స్వామి, పద్మ, బేతాళ బాలరాజు, గిరి, యాకయ్య, కుమార్ స్వామి, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా


ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో..

పది ఫలితాలలో సెయింట్ ఆంథోని విద్యాసంస్థలు విజయకేతనం

నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కొంపల్లి సుచిత్రలోని సెయింట్ ఆంథోని విద్యాసంస్థలు అద్భుత ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేశారని పాఠశాల డైరెక్టర్ ఎస్ పీ. సుందర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైనటువంటి విద్యార్థులలో జీపీఏ 10/10, 10 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సహకరించిన ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛం అందించి, ప్రత్యేకంగాఅందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

సంతోష్‌మూర్తికి అవార్డు



నవతెలంగాణ-సిటీబ్యూరో

డాక్టర్ కేవీఎన్ఎన్ సంతోష్ మూర్తిలకి 16వ వార్షిక కాన్ఫరెన్స్ సొసైటీ ఆఫ్ వుండ్ కేర్ అండ్ రీసెర్చ్ వుండ్ కేర్ కాన్ 2024లో అవార్డు లభించింది. డాక్టర్ కేవీఎన్ఎన్ సంతోష్ మూర్తి, ప్రతిష్టాత్మక కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్శిటీలో సొసైటీ ఫర్ వుండ్ కేర్ అండ్ రీసెర్చ్ నిర్వహించిన 16వ వార్షిక కాన్ఫరెన్స్ లివుండ్ కేర్ కాన్-2024లో బర్న్స్ పేషెంట్లలో చేప చర్మం గ్రాఫ్టింగ్ గురించి లెక్చర్ ఇవ్వడానికి హైదరాబాద్‌కు చెందిన పాడియాట్రిక్ అండ్ బర్న్స్ సర్జన్ ఫ్యాకల్టీగా ఆహ్వానించబడ్డారు. సంతోష్ మూర్తి భారతదేశంలో కాలిన రోగులకు చేప చర్మంతో గ్రాఫ్టింగ్‌ని ఉపయోగిస్తున్న మొదటి సర్జన్. సంతోష్ మూర్తి కాలిన గాయాలు, పాడియాట్రిస్ స్పెషలిస్ట్, చేపల చర్మాన్ని అంటుకట్టడం, కాలిన గాయాలను నయం చేయడం సామర్థ్యాన్ని హైలైట్ చేశారు. "అధిక ధరల అంటుకట్టుటలను కొనుగోలు చేయలేని వారు, ఈ ఖరీదైన అంటుకట్టడం ప్రక్రియకు ప్రత్యామ్నాయంగా చేప చర్మాన్ని అతి తక్కువ ఖర్చుతో గాయాలపై ప్రయోగించినప్పుడు మంచి ఫలితాలను చూపుతుంది" అని ఆయన తెలిపారు. లక్నోలోని ఈ కాన్ఫరెన్స్ వుండ్ కేర్ కాన్-2024కి హాజరైన భారతదేశ వ్యాప్తంగా ఉన్న సీనియర్ ప్లాస్టిక్ అండ్ బర్న్స్ సర్జన్ల నుంచి డాక్టర్ సంతోష్ మూర్తి చాలా ప్రశంసలతో పాటు అవార్డును అందుకున్నారు.

ఎన్నికల సంఘంతో చేతులు కలిపిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మే 13వ తేదీన జరగబోయే లోక్‌సభ ఎన్నికల కోసం రాష్ట్రం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తమ కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తయారీదారులైన జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, తెలంగాణతో కలిసి, రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ఓటరు భాగస్వామ్యాన్ని, పౌర స్పృహను పెంపొందించడానికి ఒక కార్యక్రమంను ప్రారంభించింది. ఈ సందర్భంగా జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌లో సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ " ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమై తమ ఓటు వేయడానికి అర్హులైన ఓటర్లను చైతన్యపరిచే మిషన్‌లో భాగమయ్యే అవకాశంను జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌కి విస్తరింపజేయాలనే తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నిర్ణయం పట్ల మేం చాలా ఆనందంగా ఉన్నాం. ఓటర్లను ప్రత్యక్షంగా చేరుకోవడం కోసం, బ్రాండెడ్ రీసైకిల్ పేపర్ బ్యాగ్‌లను పంపిణీ చేస్తాం. ఇది ప్రజలు తమ ఓటు వేయడానికి వారి బాధ్యతను గుర్తు చేస్తుంది" అని అన్నారు.

ఎన్నికల్లో అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయండి

- సి-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

బాధ్యతగల పౌరులుగా ఎన్నికల్లో అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలనుకుంటే సి-విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ రూపొందించిన ఈ యాప్‌ను మొబైల్‌లో యాప్‌లో గూగుల్ పే స్టోర్ లో నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, మొబైల్‌లో నెంబర్ ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకుంటే తదుపరి ఓటీపీ వస్తుందనీ, దాన్ని నమోదు చేస్తే సి-విజిల్ యాప్ సిద్ధమైనట్లే అని, దాని ద్వారా ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చు అని తెలిపారు. ఎన్నికల నియమావళికి భిన్నంగా ఉన్న దేనిపైన అయినా ఫిర్యాదు చేయవచ్చు అని, సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లను ప్రలోభ పెట్టినా, మద్యం సరఫరా చేసినా, నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసినా, లెక్కకు మించిన ఖర్చు చేసినా, మతపరమైన ప్రసంగాలు చేసినా, ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి, వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదా వీడియో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. 100 నిమిషాల్లోపే ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సి-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను చేసిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్‌కు తెలుస్తుందనీ, తదుపరి ఐదు నిమిషాల్లోపు క్షేత్ర పరిశీలన అధికారి ఎఫ్ఎస్‌టీ బందం విచారణ నిమిత్తం వస్తుందని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలానికి చేరుకుని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తారనీ, తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారనీ, దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్టు నిర్ధారణ అయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షిస్తామని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సి-విజిల్‌లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలనీ, తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాల్లేకుండా ఉండటం వల్ల సమయం అవుతుందనీ, క్రితంలో ఇలాంటి పొరపాట్లు గమనించినట్టు తెలిపారు. ఆధారాలు, పక్కా రుజువులు ఉన్నప్పుడే ఫిర్యాదులు చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా మంగళవారం వరకు సి-విజిల్ యాప్ ద్వారా 40 కేసులను పరిష్కరించినట్టు తెలిపారు.



పదవ తరగతి ఫలితాల్లో విజయభేరి మ్రోగించిన శ్రీ చైతన్య



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పదవ తరగతి ఫలితాల్లో వివేకానంద నగర్ డేస్ శ్రీ చైతన్య విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు.10 జీపీఏ సాధించిన విద్యార్థులు 36 మంది, 60 మంది 9.8 ఆపైన సాధించిన విద్యార్థులు 9.7 ఆపైన సాధించిన విద్యార్థులు 75 మంది,9.5 ఆపైన సాధించిన విద్యార్థులు 84 మంది,9. ఆపై సాధించిన విద్యార్థులు 119 మంది తో మొత్తం క్యాంపస్ వంద శాతం ఉత్తీర్ణత తో విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ సూర్య కళ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో డీన్ రవి, ఇన్‌చార్జి శోభన్ బాబు, విద్యార్థులను పుష్ప గుచ్చాలతో అభినందించారు. జీఎం శివరామ కృష్ణ, ఆర్ఐ పద్మజ, కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులనూ, ఉపాధ్యాయులను అభినందించారు.

కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో ప్రజలకి అండగా నిలుస్తుంది

- నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గంలో నేడూ సాయంత్రం 6 గంటలకి జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో, మూసాపేటలో కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయుటకు బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటిరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పనిచేస్తుందని, కాంగ్రెస్ కు ఓటు వేసి మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని ఎంపీగా గెలిపించినట్లే సునీతా మహేందర్ రెడ్డి ని కూడా కూకట్ పల్లి ప్రజలు భారీ మెజారిటీ అందించాలన్నారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందని ఓట్లు వేయాలని ప్రశ్నించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ ఇంటింటికి విస్తృత ప్రచారం



నవతెలంగాణ-దుండిగల్

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా మంగళవారం ఉదయం శ్రీరామ్ కుంట, కోలన్ నారాయణ రెడ్డి కాలనీ పార్క్‌లో ప్రచారం నిర్వహించారు. పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కొలను శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



నవతెలంగాణ-దుండిగల్

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో... మంగళవారం ప్రగతి నగర్ అంబీర్ చెరువు లేక్ నిజాంపేట్ ఎన్టీఆర్ పార్క్‌లో వాక్ విత్ వాకర్స్ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి వాకర్స్‌తో మాట్లాడుతూ వారికి ఉన్న సమస్యలను తెలుసుకొని, ఆ సమస్యలకు సంబంధించి, అధికారులతో మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం తెలిపారు. మీ సమస్యలన్నిటికీ త్వరలోనే పరిష్కారం దొరుకుతుంది.. అలానే మన సునీతమ్మకు ఓటేసి గెలిపించుకొని సమస్యలు అనేవి లేకుండా చేద్దాం అని తెలిపారు.

సునీతా మహేందర్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ఈనెల 2, 6, 9వ తేదీలలో జరగనున్న మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్ షోలను విజయవంతం చేయడం కోసం మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో 130 డివిజన్ సూరారం సాయిబాబా నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ శోభ రాణి, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చేసిన తప్పులను ముఖ్యమంత్రి సరిచేస్తున్నాడు

- **కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్**



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పదేండ్లు ముఖ్య మంత్రిగా చేసిన కేసీఆర్ పోతూ పోతూ తెలంగాణ నెత్తిన రూ. 7 లక్షల కోట్ల అప్పు పెట్టి పోయాడని, కేసీఆర్ తప్పులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరిచేస్తున్నాడని, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణలో 26 కులాలను రేవంత్ మళ్లీ బీసీల్లో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా, ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం రాత్రి కూకట్‌పల్లి డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించారు. కూకట్‌పల్లి డివిజన్ ఏవీబీ పురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని, ఇక్కడ ఎవ్వరూ ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెబుతుందని చెప్పిందే చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ మళ్లీ ఇస్తానని ఓ పక్క బీఆర్ఎస్ మోసం చేస్తే, ప్రతీ వ్యక్తికి రూ పదిహేను లక్షలు బ్యాంకులో వేస్తామని బీజేపీ మోసం చేసిందని రమేష్ ఘాటుగా విమర్శించారు. ఏబీవీ పురంలో ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువా కప్పి బండి రమేష్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు ఇక్కడ ఉన్న దివంగత నాయకులు పీ. జనార్దన్ రెడ్డి, సుదర్శన్ రావు విగ్రహాలకు రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సుదర్శన్, రవి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాల అవగాహన పెంపొందించాలి



నవతెలంగాణ-దుండిగల్

విద్యార్థిని, విద్యార్థులకు చిన్నతనం నుంచే విద్యకు ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నామో, ఇంట్లో తల్లిదండ్రులు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల అంతటి ప్రాముఖ్యత ఉండే విధంగా పిల్లల పట్ల శ్రద్ధ వహించి, వారికి అవగాహన పెంపొందించాలని డాక్టర్ విఆర్ శర్మ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్‌లో మంగళవారం "కథలు విందాం చెబుదాం"ప్రగతి చిల్డ్రన్స్ క్లబ్ 24 నిర్వహణలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ విఆర్ శర్మ హాజరయ్యారు. పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక యుగంలో తెలుగు సంప్రదాయాలు కనుమరుగు అవుతున్నాయని తాతలు, తండ్రుల నాటి సాంప్రదాయ ఆటలు పాటలు ఇప్పటి పిల్లలకు తెలియవని ఇప్పటికే సెల్ ఫోన్, కంప్యూటర్‌లలో తల్లిదండ్రులు తెలియజేస్తున్నా రన్నారు. మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఆనాటి ఆటలు పాటలు ప్రతి ఇంటిలో తల్లిదండ్రులు వారికి తెలియచేసే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పూర్వపు ఆటలు పాటల గురించి పాటల ద్వారా ఆటల గురించి తెలియజేశారు. నిత్య జీవితానికి పిల్లల మానసిక అభివృద్ధికి దగ్గరగా ఉన్నటువంటి కథలను చెప్పారు. పిల్లలతో చెప్పించారు. కథలు చెప్పిన పిల్లలకు బహుమతులు అందజేశారు. చదువుతోపాటు సంస్కృతి - సాంప్రదాయాలు తల్లిదండ్రులు, పెద్దలు, గురువులను గౌరవించడం, నైతిక విలువలు ఎలా ఉండాలో వారి వివరంగా పిల్లలకు అర్థమయ్యేట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా సుందరయ్య భవన నిర్వాహణ కమిటీ కన్వీనర్ సిహెచ్ఎం చారి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో మానసిక ఉల్లాసం కోసం పిల్లలకు ఆటలు, పాటలు, మాటలు అనేక అంశాల పై నిపుణులచే శిక్షణ ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమాలు 5సంవత్సరంల నుంచి 15 సంవత్సరముల పిల్లలకు విజ్ఞాన అంశాలపై ఏప్రిల్ ఏప్రిల్30 నుంచి 9వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన నిర్వహకుడు మల్లేష్‌తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రగతి ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఫోరం కో కన్వీనర్ రోజారాణి, ప్రగతి కల్చరల్ అసోసియేషన్ కన్వీనర్ శంకరరావు, సోషల్ మీడియా కో కన్వీనర్ శివప్రసాద్, పిఆర్ఓ సుబ్బారావు, ఉపేందర్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో ఎం.బి. గ్రామర్ స్కూల్ ప్రభంజనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ టెన్త్ - 2024 ఫలితాలలో ఎం.బి. గ్రామర్ స్కూల్ విజయదుందుభి మోగించింది. ప్రతీ సంవత్సరం లాగానే ఎం.బి. గ్రామర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 100 శాతం ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేశారు. 1995 సంవత్సరంలో స్థాపించిన ఎం.బి. గ్రామర్ స్కూల్.. 29 సంవత్సరాలుగా ఎస్ఎస్‌సి ఫలితాలలో ప్రభంజనం సృష్టిస్తూ.. విద్య వ్యవస్థలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను టాప్ ర్యాంకులుగా తీర్చిదిద్దుతూ... విజయకేతనం ఎగురవేస్తున్నారు. 2024 ఫలితాలలో... వై దేవి తనిషా , ఏ అభిరామ్, ఎం సాయి శరణ్య, కే స్మిత్ , ఎస్ భవ్య శ్రీ , ఎం ప్రణవి విద్యార్థులు 10/10 గ్రేడ్స్ సాధించారు. 57 మంది విద్యార్థులు 9.0/10 గ్రేడ్స్ సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్ గాయత్రి , స్టాఫ్ మరియు విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సి.హెచ్ మల్లారెడ్డిని యూనివర్సిటీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.5000 నగదు బహుమతి కానుకగా ఇచ్చి, విద్యార్థులందరినీ అభినందించి, ఆశీర్వదించాడు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయుల బృందాన్ని, స్టాఫ్‌ను అభినందించారు.



ఎర్లీబర్డ్ పథకం సూపర్ సక్సెస్

- జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రత్యేక చొరవ
- అంచనాలకు మించి పన్ను చెల్లింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ఎర్లీబర్డ్ పథకం సూపర్ సక్సెస్ అ యింది. ఎర్లీ బర్డ్ పథ కంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో పెద్దఎత్తున నగరవాసులు ముందుకొచ్చి ఆస్తి పన్ను చెల్లించి 5శాతం రిబేటు పొందారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల హడావుడి ఉన్నా ఏమాత్రం తగ్గకుం డా ఆస్తిపన్ను వసూళ్లలో రికార్డులు తిరగరాశారు. జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రత్యేక ప్రణా ళికలతోపాటు సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం, దిశానిర్దేశం చేయ డంతో గతేడాది కంటే మించి ఆస్తిపన్ను వసూలైంది. ఈ సారీ ఆస్తి పన్ను వసూ ళ్లలో గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ ఎంసీ) 2023-24 సంవత్సరానికి రికార్డ్ స్థాయిలో అద్భుతమైన వసూళ్లను సాధించిన విషయం తెలిసిదే. 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకం అమలుతో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈఏడాది రూ.261 కోట్లకుపైగా ఆస్తి పన్ను అదనంగా వసూలైంది. గత సంవత్సరం 2022-2023లో ఆస్తి పన్ను సేకరణ రూ.1660.38 కోట్లు కాగా,2023-2024సంవత్సరం 1921.58కోట్ల రూపా యల పన్ను వసూలైంది. ఇదే తరహాలో ఎర్లీబర్డ్ పథకం సైతం సూపర్ సక్సెస్ అయింది. గతేదాడి ఎర్లీబర్డ్ కింది రూ.785 కోట్లు రాగా, ఈ ఏడాది రూ. 820 లకో ట్లకు పైగా ఆస్తిపన్ను బల్దియా కజా నాలో జమైంది. ఈ సారీ ఆస్తిపన్ను వసూళ్లు కావడంలో జీహెచ్ఎంసీ కమి షనర్ రోనాల్డ్ రోస్ ప్రత్యేక దృష్టి, పట్టుదలే కారణమని పలు వురు ఉద్యోగులు, ఉన్నతాధికారులు, నగరవాసులు అభిప్రాయ పడ్డారు. అంచనాలకు మించి ఆస్తిపన్ను వసూలు కావడంపై సంతోషం వ్యక్తం చేశారు.

'ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులకు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు'

- యువత, విద్యార్థులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి
- బీజేపీ, బీఆర్ఎస్ హఠావో-దేశ్ కీ బచావో అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులకు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని యువత, విద్యార్థులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడిద్దామని, ఆ పార్టీల అభ్యర్థులకు ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో "ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపిద్దాం" పేరిట రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. క.ధర్మేంద్ర మాట్లాడుతూ యువత, విద్యార్థులను మోసం చేయడంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు సిద్ధహస్తుల య్యారని విమర్శించారు. ఒక వైపు మే నెలలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ దేశ విచ్ఛిన్నకర విధానాలను ఓటర్లపై రుద్ది మళ్ళీ అధికారాన్ని పొందాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. .దేశ వ్యాప్తంగా సమగ్ర యువజన విధానాన్ని అమలు చేయాలని, అందరికీ విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తున్న మోడీను గద్దె దింపుదామని, మత విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి రాజకీయాలను ఎండగడదామని, పౌర హక్కులు కాలరాస్తూ సీబీఐ, ఈడీలను రాజకీయా స్వప్రయో జనాల కోసం వాడుకుంటున్న బిజెపికి వ్యతిరేకంగా పోరాడుదామని, ఫెడరలిజం స్ఫూర్తిని దెబ్బతి స్తున్న దళిత, మైనారిటీ, ఆదివాసీ, మహి ళా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న మోడీ, షాలను ఓడిద్దామని, విభజన హామీలను నెరవేర్చని మోడీని ఓడించాలన్నారు.అదే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్ని రకాలుగా అన్యాయం చేసిందని, బీజేపీ బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అందుకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారన్నారు.బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్టేనని ఉద్ఘటించారు.రాష్ట్రంలో మత రాజకీయాల పట్ల యువత, విద్యార్థులు సైద్ధాంతిక అవగా హనను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ఉపాధి, ఉద్యోగం కోసం యువత పిడికిలి బిగించి పోరాటం సాగిం చాల్సిన చారిత్రక కర్తవ్యం ఉందన్నారు. ఈ ప్రధాన డిమాండ్లతో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుండి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బీజేపీ, బీఆర్ఎస్ అభ్య ర్థులకు ఓడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపా ధ్యక్షులు టి.సత్య ప్రసా ద్, శ్రీమాన్ పాల్గొన్నారు.

ఓయూను విధ్వంసం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-ఓయూ



ఓయూలో నీటి సమస్య, కరెంటు కొరతపై బీఆర్ఎస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా రాజకీయం చేస్తున్నాయని ఏఐఎస్ఎఫ్- ఓయూ కౌన్సిల్ తెలిపింది. ఈ సందర్భంగా మంగళ వారం వాస్తవాలపై ఏఐఎస్ఎ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో పొలిటికల్ సైన్స్ డిపార్టు మెంట్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓయూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య మా ట్లాడుతూ ఓయూ చీఫ్ వార్డెన్ నిన్న ప్రతి సంవ త్సరం విద్యాసంవత్సరంలో భాగంగా మే1వతేదీ నుంచి 31వ తేదీ వరకు హాస్టల్ మెస్‌లను మూసివేస్తున్నామని ఇచ్చిన నోటిఫి కేషన్‌ను బీఆర్ఎస్ పార్టీ అధినేత ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఉద్దేశ పూర్వకంగానే రాజకీయం కోసం వాడుకుంటూరని అన్నారు. గత సం వత్సరం వాటర్, కరెంటు కొరత కార ణంగా 2023వ సం వత్సరం మే 5 తేదీ నుండి జూన్ 6వ వరకు సెల వులు ప్రకటించారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఓయులో సమస్యలు వచ్చాయని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే ఓయూను ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ స్థాయిలో తీర్చిదిద్దు తానని మాట ఇచ్చి తప్పారని, గత పది సంవ త్సరాల కాలంలో ఒక్క రోజుకూడా ఓయూను సందర్శించలేదని ఓయూ పైన ఒక్క రివ్యూ మీ టింగ్ కూడా జరపలేదని ఓయూ 100 సంవ త్సరాల ఉత్సవాల సమ యంలో కనీసం మాట్లాడలేదన్నారు.గతపది సంవత్సరాలుగా ఓయూకు అవసరమైన నిధులు కేటాయించకుండా టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా మౌలిక వసతులు కల్పి ంచకుండా కొత్త హాస్టల్, భవ నాలు నిర్మించకుండా విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వ కుండా ఫీజులు పెంచి ప్రభుత్వ విశ్వ విద్యాలయ లను నిర్వీ ర్యం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కావున బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ఓయూ విద్యా ర్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓయూ పేరుతో రాజకీ యాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. ఈ మీడియా సమా వేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి ఆరెకంటి భగత్, నాయకులు అంజి, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థులను ఆదరించండి



- పెద్దపల్లి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రొఫెసర్ శ్రీనివాస్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నిస్వార్థంగా ప్రజాసేవ చేసే లక్ష్యంతో స్వతంత్ర అభ్య ర్థులుగా బరిలో దిగుతున్న అభ్యర్థులను ఆదరిం చాలని పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న పంతుకాల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేయాల్సిన నాయకులు పూటకో పార్టీ మారతుండడం ప్రజలను తీరా విస్వయానికి గురిచేస్తుందన్నారు. అధికారమే లక్ష్యంగా దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు సైతం అడ్డగోలుగా హామీలు గుప్పిస్తున్నారని అ న్నారు. పారదర్శ కంగా జరగాల్సిన ఎన్నికలను నోట్ల మా యం చేసిగెలిచిన అనంతరం దేశ సంపదలను దోచు కుం టున్న వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. దేశంలో గతంలో ఎన్నడు లేనివిధంగా ఒక పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసి చివరి క్షణంలో నామి నేషన్ ఉపసంహరిం చుకోవడమే కాక ప్రత్యర్థి పార్టీలోకి మారడం ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురవుతుందన్నారు.

ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రక్రియపై విరక్తి చెందిన ప్రజలు ఓటింగ్ సైతం ఆసక్తి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివి ప్రజా సేవే లక్ష్యంగా పెద్దపల్లి నుంచి పోటీ చేస్తున్న తనతో పాటు స్వతం త్రులుగా పోటీ చేస్తున్న వారిని ఆదరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

17

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

లాలగూడా రైల్వే వర్క్‌షాప్ వద్ద కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం లాలాగూడ రైల్వే వర్క్ షాప్ వద్ద కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గేట్ మీటింగ్‌లో రైల్వే ఉద్యో గులతో కలిసి మాట్లాడుతూ నరేంద్ర మోడీ సమర్థవంతమైన పరిపాలనను రైల్వే ఉద్యో గులు అందరు బలపరచాలని కోరారు. తనను సికింద్రా బాద్ పార్లమెంటు నుంచి మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని అభ్యర్థించారు.అనంతరం అడ్డ గుట్ట పరిధిలోని సాయి నగర్ చంద్రశేఖర్ నగర్ తదితర బస్తీలో కిషన్ రెడ్డి పాదయాత్ర చేశారు. స్వయంగా ఓటర్లను కలుసుకొని కమలం పువ్వు గుర్తు కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, జిల్లాఅధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

నియోజకవర్గ పరిధిలోని పలు వురు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం సికింద్రాబా ద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేం దర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పు చ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మా మిడి నర్సింగరావు, కాటూరి రమేష్, సీనియర్ నాయకులు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షితోకలిసి సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి అడ్మిన్ గురుదీప్ సత్పల్ సింగ్, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్,ఏఐసీసీ సెక్రటరీ పీసీ విష్ణునాథ్, అంబర్ పేట ఇన్‌చార్జి రోహిణ్‌రెడ్డి,జూబ్లీహిల్స్‌అజాహరుద్దీన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



'డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్‌కు అమెరికా ప్రొఫెసర్లుచే సన్మానం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రముఖ సంఘ సేవకులు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ను మే 3వ తేదీన అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఘనంగా సత్కరించను న్నట్లు ప్రొఫెసర్ డేవిడ్ ఏడైని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సన్మానిస్తున్నట్టు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ శాంతి, జాతీయ సమైక్యత, మతసామరస్యం, క్షయ, ఎయిడ్స్ నివారణ, క్యాన్సర్, గుండె, మధుమేహం, ధూమపానం, న్యాయ చట్టాలపై అవ గాహన శిబిరాలు, కాలుష్యం నియంత్రణ, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, సమాజాభివృద్ధి సంక్షేమం, హైపర్ టెన్షన్ వంటి తదితర అంశాలపై గత 40 ఏళ్లుగా నిర్విరామంగా నిరంతరం కృషి చేస్తూ ప్రజలను సదస్సులు, ర్యాలీల ద్వారా కొన్ని వేల కార్యక్రమాలు నిర్వహించినందుకుగానూ ఆయనను గుర్తించి సన్మానిస్తున్నట్టు తెలిపారు.ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వాలు, గవర్నర్లు, రాష్ట్ర హైకోర్టు జడ్జిల ద్వారా ఎన్నో అవార్డులు అందుకున్నారు.వైద్య రంగంలో గత 30 ఏళ్లుగా అపార సేవలు అందించి ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో ఆగస్టు 2020లో పదవి విరమణ చేశారని గుర్తు చేశారు. గతంలో హైకోర్టు లోక్ అదాలత్ సభ్యుడిగా న్యాయ శిబిరాలను ఎన్నో నిర్వహించి హైకోర్టు జడ్జిల ద్వారా అవార్డులు, ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా మేధావులు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు టిసిసి మేధావుల ఫోరం సభ్యులు ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధురాలి చెవి కమ్మలు దొంగిలించిన నిందితుడు అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు



నవ తెలంగాణ-ఓయూ

రోడ్డుపై నడుస్తున్న మహిళపై దోపిడీకి పాల్పడ్డ నిందితున్ని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు నిందితుడి వద్ద నుంచి రూ, 20.000 విలువచేసే (ఇయర్ రింగ్స్, మాటీ లు) బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్న ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. మంగళవారం రాత్రి ఓయు ఏసీపీ కార్యలయంలోఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఏసీపి గ్యారజగన్ వివరాలు వెల్లడిం చారు. నార్త్ లాలాగూడ, ఇందిరానగర్ కు చెం దిన వి.శాంతమ్మ (65) ఏప్రిల్ 27న, ఉద యం 10గంటలకు ఇంటి నుంచి నడుచుకుం టూ లాలాపేట సమీ పంలోని కళ్ళు దుకాణా నికి వెళ్లి కల్లు తాగి తార్నాక వైపు వెళ్లి, అక్కడి నుండి అడిక్ మెట్ వైపు నడుచుకుంటూ వెళ్ళి ంది. తిరిగి సాయంత్రం ఐదు గంటల ప్రాం తంలో తిరిగి వస్తుండగా హెచ్‌పి పెట్రోల్ బం క్ సమీపంలోకి రాగానే నిందితుడు మాణికేశ్వరినగర్ ప్రాంతానికి చెందిన ఓర్సుగిరి (38) మహిళకు కట్టెలు ఇస్తాను అంటూ ఓ యూలోకి తీసుకువెళ్లి వృద్ధిరాలి ఇయర్ రింగ్స్, మాటీ లను లాక్కొని పరారైనట్లు తెలిపా రు. దీంతో ఆమె చెవులకు గాయాల యి రక్తం కారడంతో పెట్రోల్ బంక్ వద్ద స్పృహ కోల్పో యి పడిపో యింది. స్థానికులు గమనించి 108 కు సమా చారం అందించి, గాంధీ ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు ప్రారంభించి, మంగళవారం మధ్యా హ్నం సమయంలో నిందితుని తన ఇంటి వద్ద పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వెల్లడించారు. నిందితుడు లేబర్ కావడంతో మద్యానికి అలవాటు పడిచెడు అలవాట్లకు బా నిసయ్యాడు. తన అవసరాలకు డబ్బులు సరి పోకపోవడంతో సులభంగా సం పాదించా లని ఆలోచనతో నేరాలకు పాల్పడ్డట్టు తెలిపారు. ఓయూ క్రైమ్ టీంను ఏసీపీ అభినం దించి వారికి రివార్డు ప్రకటించారు. ఈ సమావేశం లో ఓయూ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, డీఐ ప్రదీప్ కుమార్, ఎస్సై రవికుమార్ ,క్రైమ్ టీం ప్రభా కర్, కృష్ణ, రామకృష్ణ, రామారావు, వెంకటేష్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు అండగా ఉంటాం

వలిగొండ నరసింహ



నవతెలంగాణ-ఓయూ

ఓయూ విద్యార్థులకి అండగా నిలిచిన ముఖ్య మంత్రికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకిఅండగా ఉంటామని వలిగొండ నర సింహఅన్నారు.మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళా శాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడతూ ఓయూలో కు ట్రపూరితంగా నీటి కొరత విద్యుత్ సమ స్యలతో ఓయూ విద్యార్థులు ఇబ్బంది పడ్డా రన్నారు. బీఆర్ఎస్ ఏజెంట్ ఓయూ వీసీ రవీందర్ యా దవ్ నిర్ణయంతో ఆందోళనకు గురైన ఓయూ విద్యార్థులకు అండగా నిలబడడం కోసం తక్షణ మే స్పందించిన ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలియ జేశారు. భట్టి విక్రమార్క బిజీ షెడ్యూల్‌లో ఉన్న ప్రత్యేకంగా చొరవ తీసుకొని యూని వర్సిటీలో విద్యార్థులకు అభయమిచ్చేలా హాస్టల్లో కొనసాగుతాయని, విద్యార్థులు నిర్భ యంగా చదు వుకొని ఉన్నత శిఖరాలు అధిరోహి ంచాలన్నారు. ఓయూ గురించి గానీ విద్యార్థి సంక్షేమం గురించి గాని ఏనాడు మాట్లాడని మాజీ సీఎం సోమవారం ఓ సమావేశంలో మాట్లాడు తూ ఓయూలో నీటి కొరత కరెంటు సమస్య ఉం దని గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని మండిప డ్డా రు. పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో యూనివ ర్సిటీ నిర్వీర్యం చేసి మేదో చర్చలు లేకుండా నిర్బం ధాలు విధించి, ఎటు వంటి నోటిఫికేషన్లు నియామకాలు జరపకుం డా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల జీవి తాల ను సర్వనా శనం చేశారన్నారు. వచ్చే పార్ల మెంట్ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీని మెజార్టీ సీట్లు గెలిపించుకోవడం కోసం ప్రజల చైతన్యవంతం చేస్తా మ న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్థు, నందు, శివ ,వీరేష్, మ హేష్, సాయి, పవన్, పాల్గొన్నారు.

అట్టహాసంగా శ్రీగణేష్ రోడ్ షో



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ మం గళవారం రాత్రి న్యూ బోయినపల్లి పెన్షన్‌లైన్, అంబేద్కర్ చౌర స్తా, ఏడుగుళ్ళు, పెద్ద తోకట ప్రాంతాలలో రోడ్ షో నిర్వహిం చారు. ఈ ప్రచారానికి భారీ స్పందన లభిం చిందని, అడుగడు గునా ప్రజలు స్వాగతం పలుకుతూ నినాదాలు చేశారని కాం గ్రెస్ పార్టీ పార్లమెంటు ఇన్‌చార్జి మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్, పాల్గొని ఓటర్లను ఉద్దేశించి ప్రసం గించారు. కాంగ్రెస్ అభ్య ర్థులను గెలిపించాలని కాంగ్రెస్ ద్వారా నే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియో జకవర్గ ఇన్‌చార్జి వెన్నెల గద్దర్, ఆర్టీసీ మాజీ



చైర్మెన్ కొత్త సంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిబి దేవు డు, నక్క ప్రభాకర్‌గౌడ్, జంపన్న ప్రతాప్, ముప్పిడి మధుకర్, ముప్పిడి మధుకర్,మహిళా నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | మే 1, 2024 | www.navatelangana.com

పది ఫలితాల్లో బోడుప్పల్ నారాయణ విజయదుంధుభి



నవతెలంగాణ-బోడుప్పల్

పదో తరగతి ఫలితాల్లో బోడుప్పల్ నారాయణ విద్యార్థులు 15/10 సీజీపీఏతో పాటు 100% ఉత్తీర్ణతా శాతంతో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల ఏజీఎం బాలపరమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరం పాటు తపస్సు లాగా విద్యను అభ్యసిస్తూ పాఠశాల నిర్వహించే ఎన్నో పరీక్షలను రాసి అన్ని సబ్జెక్టులలో పట్టు సాధించి వార్షిక పరీక్షల్లో ఉన్నత స్థానంలో నిలవడం ఆనందదాయకంగా ఉందన్నారు. అకాడమిక్ డీన్ ఆజాద్,పాఠశాల ప్రిన్సిపాల్ సత్యవాణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థుల ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పుష్ప పుష్పగుచ్చాలతో సత్కరించి భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి ఫలితాలను సాధించాలని చెబుతూ ఈ విజయానికి ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులను వారు అందించిన అమూల్యమైన సహకారానికి అభినందనలు తెలియజేశారు.

కార్మికుల ఐక్యతకు గుర్తు మేడే

- మేడే సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం
- కార్మికుల శ్రమ లేకుండా ఏ మానవ కళాఖండం సృష్టించబడ లేదు
- మే..డే కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతకు గుర్తు
- నగరానికి ఏటా పెరుగుతున్న కార్మికుల వలస

నవతెలంగాణ - జవహర్‌నగర్

కార్మిక, కర్షక, శ్రామికుల దినోత్సవంగా మే ఒకటో తేదీ నిలిచింది. బానిసత్వం, వెట్టిచారికికి వ్యతిరేకంగా, శ్రమదోపిడీని ఎదురిస్తూ, శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనం, రోజుకు 8 గంటల పని హక్కులను కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు. ప్రపంచంలోని అనేక దేశాల్లో మేడేను నిర్వహిస్తున్నారు. విప్లవ దినోత్సవం గానూ కొందరు మేడేను అభివర్ణిస్తారు. ఏది ఏమైనా ప్రపంచ కార్మిక దినోత్సవంగా మే 1వ తేదీ జేజేలు అందుకుంటోంది. మేడే ని కార్మికుల త్యాగానికి ప్రతీకగా జరుపుకోవడం సంప్రదాయంగా మారింది. కార్మిక దినోత్సవాన్ని సూచించే ఎర్ర జెండాను మేడే రోజు ఎగురవేస్తారు. ప్రపంచ కార్మిక దినోత్సవం అనేది కార్మికులు తమ సాధారణ విధుల నుంచి విరామం తీసుకోవడానికి కేటాయించిన రోజు. కార్మికుల హక్కుల కోసం వాదించడానికి, ఇతర కార్మికులకు సంఘీభావంగా నిలబడటానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికుల విజయాలను జరుపుకోవడానికి ఇది ఒక అవకాశం. మేడే రోజున కార్మిక హక్కులను గుర్తు చేసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

మేడే నేపథ్యం..

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే పుట్టుకకు కార్మికుల పోరాటాలు, ఉద్యమాలే కారణం. తమ పనిగంటలు తగ్గించమని కోరుతూ 1886లో షికాగోలో హే మార్కెట్‌లో కొంతమంది కార్మికులు ఉద్యమించారు. ఆ పోరాటమే మేడే ఆవిర్భావానికి కారణంగా చెబుతుంటారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలుగా ఉండాలనేదే అప్పటి కార్మికుల ప్రధాన డిమాండ్. షికాగోలో చనిపోయిన కార్మికులకు గుర్తుగా మేడేని జరుపుకోవాలని కొందరు కార్మిక నాయకులు నిర్ణయం తీసుకున్నారు. అలా మేడే ఉద్భవించింది. ప్రపంచంలో దాదాపుగా అన్ని దేశాల్లో మేడే జరుపుకుంటారు. మన దేశంలో కూడా మేడే కు ప్రత్యేక స్థానం ఉంది. ఇతర దేశాల్లోలాగానే మన దేశంలో కూడా పెద్ద ఎత్తున కార్మిక పోరాటాలు జరిగాయి. మన దేశంలో 1862లో కలకత్తాలో కార్మికుల పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్‌లో సమ్మె చేశారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడింది. ఈ ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికుల్లో చైతన్యం పెరిగింది. తొలిసారిగా భారతదేశంలో మొదటి కార్మిక దినోత్సవాన్ని 1923న చెన్నైలో జరుపుకున్నారు.

పక్క దేశమంతా ఎండలు భగ భగ మండుతున్నాయి. మండుతున్న సరుకుల ధరలు ఆకాశానికి ఎగుస్తున్నాయి. ఈ మంటలకు భారతదేశ శ్రామికులు కుతకుత ఉడికిపోతున్నారు. మరో పక్క, దేశం ప్రయివేటీకరణ వెల్లువలో కొట్టుకుపోతోంది. గుప్పెటడు పెట్టుబడిదారుల చేతుల్లోకి ప్రజా సంపద అంతా ప్రవహిస్తోంది. సంపదను దోచుకుంటున్న నూతన భూస్వామ్యం, దళారీ వ్యవస్థలు 75 ఏండ్ల నుంచి రాజ్యమేలుతున్నాయి. ఈ అప్రజాస్వామిక, శ్రామిక వ్యతిరేక పాలనకు, అణచివేతకు, వ్యతిరేకంగా దేశంలో ఏదో చోట నిత్యం ప్రజలు తమ ఆందోళనను, నిరసనను తెలియ చేస్తున్నారు. గ్రామాల నుండి వేలాది మంది కార్మికులు పొట్టకూటి కోసం నగరానికి వలస వస్తున్నారు.

అమలు కాని కార్మిక చట్టాలు, నేటికీ అందని సంక్షేమ ఫలాలు



కార్మికుల శ్రమకు తగ్గ ఫలితమే కాదు, కనీస భద్రత లేకుండా పోయింది. ప్రపంచ కార్మికుల పండుగ మేడే వస్తుంది, పోతుంది. ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. కానీ కార్మికుల బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఉపాధి, భద్రత కలగానే మిగులుతోంది. కండల్ని కరిగించినా కనీస వేతనం వారికి దక్కడం లేదు. సమాన వేతనాలు. క్రమబద్ధమైన పనివేళలు వారంతపు సెలవులు ఇలాంటివి నేటికీ వారికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో కార్మిక హక్కులు కనుమరుగవుతున్నాయి. లక్షలాది మంది కార్మికుల ఉపాధికి గండిపడుతోంది.

-శ్రీనివాస్ నాయక్ ,సీఐటీయూ నాయకులు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



ప్రతీ కార్మికుడికి ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, కల్పించాలి.బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తమ కష్టాలు పరిష్కారం కావాలని కార్మికులు సమ్మెలు ఆందోళనలు చేశారు. సమ్మె చేస్తున్న కార్మికులను పిలిచి చర్చలు చేయకపోగా, పనికిమాలిన సంఘాలంటూ అవమానపరిచింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో కార్మికులకు లబ్ధి చేకూరుతుందని కార్మికులు భావిస్తున్నారు. కంపెనీలలో పనిచేసే కార్మికులకు రెగ్యులర్ చేసేంతవరకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యాలను కల్పించాలి. దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న సుమారు మూడు లక్షల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని అన్నారు.

-ఉయ్యాల ప్రవీణ్, ఐఎఫ్‌టీయూ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్

మేడే రోజు ఎగరేయాల్సిది ఎర్ర జెండా మాత్రమే



మేడే రోజు ఎగుర వేయాల్సిన జెండా ఎర్ర జెండా. మేడే పోరాటంలో పాల్గొన్న కార్మికుల్ని పాలకవర్గ దుర్మార్గులు పోలీసులను ఉసిగొల్పి కాల్పులు జరిపితే ఆ కాల్పుల్లో కార్మికులు శరీరం చిద్రమై కారిన రక్తంలో తడిసి ముద్దయిన జెండా ఎర్రజెండా. ఎవరైనా మేడే రోజు ఎర్ర జెండానే ఎగురవేయాల్సిందే. కానీ నేడు బూర్జువా ట్రేడ్ యూనియన్లు ఎర్రజెండాను కాకుండా (పంచరంగుల) వారి పార్టీ జెండాలను ఎగురవేస్తు న్నారు. ఇది ద్రోహపు చర్య. మేడే జెండా దిమ్మలకు కొబ్బరికాయలు కొట్టడం లాంటివి పాటిస్తున్నారు. విదేశీ బడా కార్పొరేట్లకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించే ందుకు కార్మిక చట్టాలను, కార్మికుల హక్కులను నాలు గు లేబర్ కోడ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. "మేడే" స్ఫూర్తితో పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చడానికి కార్మికులు ఒక్కరే కాకుండా రైతాంగం, వ్యవసాయ కార్మికుల్ని కూడా ఉద్యమాలకు కదిలించాలి.

దర్శనం యాదగిరి,ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం. మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి.

'పది' ఫలితాల్లో 89.61శాతం ఉత్తీర్ణత

- 27వ స్థానంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 89.61శాతం ఉత్తీర్ణత సాధించింది. రాష్ట్రంలో జిల్లా 27వ స్థానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 896 ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల్లోని 46,736 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 41,879 మంది ఉత్తీర్ణులు అయ్యారు. అబ్బాయిలు 21,131 మంది పరీక్షలు రాయగా.. 21,131 మంది పాస్ అయ్యారు. 22,544 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా.. 20,748 మంది పాస్ అయ్యారు. పాసైన మొత్తం విద్యార్థుల్లో 1,652 మంది విద్యార్థులు జీపీఏ 10/10 సాధించారు. జిల్లాలో మేడిపల్లి మండలం 93.52 శాతం ఉత్తీర్ణతలో మొదటి స్థాన ంలో నిలవగా.. మల్కాజి గిరి 86.68 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది.

మండలాల వారీగా ఫలితాలు ఇలా..

మండలం	హాజరు	ఆబ్సెంట్	ఫెయిల్	పాస్	మొత్తం	పర్సంటేజ్
మేడిపల్లి	2,160	6	140	2,020	2,166	93.52
కూకట్‌పల్లి	7,585	13	540	7,045	7,598	92.88
మేడ్చల్	2,626	7	225	2,401	2,633	91.43
బాచుపల్లి	1,469	3	133	1,336	1,472	90.95
దుండిగల్	1,536	4	146	1,390	1,540	90.49
కుత్బుల్లాపూర్	8,321	16	812	7,509	8,337	90.24
ఉప్పల్	6,458	18	765	5,693	6,476	88.15
అల్వాల్	1,523	3	181	1,342	1,526	88.12
కీసర	2,675	5	319	2,356	2,680	88.07
ఘట్‌కేసర్	1,712	4	208	1,504	1.716	87.85
శామిర్‌పేట	1,387	3	173	1,214	1,390	87.53
కాప్రా	3,073	3	393	2,680	3,076	87.21
బాలానగర్	2,533	5	332	2,201	2,538	86.89
మల్కాజిగిరి	3,678	7	490	3,188	3,685	86.68
మొత్తం	**46,736**	**97**	**4,857**	**41,879**	**46,833**	**89.61**

వైభవంగా వీజేఎంటీ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల అల్లరి, ఆకట్టుకున్న ప్రదర్శనలతో విద్యాజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తన వార్షిక ఫెస్ట్-2024ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, క్రీడల్లో విశ్వవిద్యాలయం తరుపున ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ.సాయి బాబారెడ్డి అభినందించారు. ప్రముఖ నటుడు, దర్శకుడు సుధీర్ బాబు, సుడిగాలి సుధీర్, "రాజు యాదవ్" మూవీ టీమ్ గెటప్ శ్రీను, నటి అంకితా ఖరత్ ఈ ఫెస్ట్‌కు అతితులుగా హాజరయ్యారు. వీజేఎంటీలోని విద్యార్థులు, ప్రదర్శనలు, మంత్రముగ్ధులను చేసే జానపద నత్యాల ద్వారా "ఇండియా టూర్" కార్యక్రమం కొనసాగింది. విద్యార్థులు ఉత్సాహంతో రాబోయే చిత్రం "హరోమ్ హర" వెనుక బందం వేదికపైకి వచ్చింది. చలనచిత్రం తారాగణం, సిబ్బంది ఉనికి మెస్మెరియా-24కి ఒక ప్రత్యేక కోణాన్ని తీసుకొచ్చింది. గ్లిట్జ్, గ్లామర్ మధ్య, వీజేఎంటీ తన సరికొత్త వెంచర్, వీజేఎంటీ డ్యాన్స్ క్లబ్ 'తరంగ్'ని ప్రారంభించే అవకాశాన్ని కూడా ఉపయోగించుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఈ.సాయిబాబా రెడ్డి, డీన్ డా.ఎ.పద్మజ, కాడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటాచలం, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరో సెల్‌బే షోరూమ్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణకు చెందిన అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీబ్రాండ్ రిటైల్ చైన్ సెల్‌బే, యజమాన్యం చేతుల మీదుగా తూప్రాన్ పట్టణంలో తన కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తూప్రాన్ ప్రజలు సెల్‌బే షోరూమ్‌ను కలిగి ఉండటం గొప్ప అవకాశం అన్నారు, ఇది మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల అన్ని అవసరాలను తీరుస్తుందన్నారు. తూప్రాన్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ సెల్‌బే షోరూమ్‌ని సందర్శించి వారికి ఇష్టమైన మొబైల్ హ్యాండ్‌సెట్ స్మార్ట్ టీవీ లేదా ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేయాలని, ప్రారంభ ఆఫర్లను పొందాలని కోరారు. బ్రాండెడ్ నెక్ బాండ్ కేవలం రూ. 99, మొదటి 3 వేలు కస్టమర్లకు, ఆండ్రాయిడ్ టీవీ ప్రారంభ ధర కేవలం రూ.7, 999, కొన్ని ప్రత్యేక బ్రాండెడ్ టీవీలతో సౌండ్ బార్ విత్ ఉఫర్ ఉచితంగా లభిస్తుందన్నారు. కేవలం రూ.5,999కే ఆండ్రాయిడ్ హ్యాండ్‌సెట్ లభిస్తుందన్నారు.



సెల్‌బే సంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు మాట్లాడుతూ అత్యుత్తమ ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా తన వినియోగ దారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందించడంలో సెల్‌బే ఎల్లప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పారు. అర్హత గల కస్టమర్లు మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, టీవీలు, ల్యాప్ టాప్‌లను కొనుగోలు చేయడానికి ఫైనాన్స్ ఆప్షన్‌లను పొంద వచ్చని ఆయన చెప్పారు. కంపెనీ తన సేవలను దక్షిణ భారత దేశంలోని మూల మూలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, అందుకే 3 టైర్ నగరాల్లోకి

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 26 డివిజన్ తిరుమల నగర్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. తర్వాత బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్ గూడ గ్రామంలో పలు డివిజన్లో తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న కాలనీలలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథలో భాగంగా ఏర్పాటు చేసిన నూతన వాటర్ ట్యాంక్ సందర్శించి.. త్వరగా ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఈ నీటి సమస్యపై ముందుగానే అంచనా వేసి మన నియోజకవర్గంలో 9 రిజర్వాయర్లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రామిడి కవిత రాంరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, పార్టీ నాయకులు, అధికారులు, వివిధ కాలనీల అధ్యక్షులు, పలు కాలనీవాసులు పాల్గొన్నారు.



అవార్డుల ప్రదానోత్సవంలో ఉప్పల



నవతెలంగాణ- సిటీబ్యూరో

రవీంద్ర భారతిలో కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగవారం నిర్వహించిన ఉగాది ఫెస్టివల్ సెలబ్రేషన్స్ అవార్డ్స్ ప్రజెంటేషన్ -2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా కళలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయం సాధించిన వారికి అవార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కీర్తి ఆర్ట్స్ అకాడమీ వారికి అభినందనలు తెలిపారు. తెలంగాణ యాసను, భాషను, కళలను కాపాడుకునేందుకు అందరం కలిసి కృషి చేద్దామని అన్నారు. కళాకారులకు కూడా తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీసీలైమెడ్ నుమెరాలజిస్ట్ శ్రీ దైవన్య శర్మ, సోషల్ ఆక్టివిస్ట్ డాక్టర్ వివి వసంత రాయలు, శ్రీవిద్య, చైతన్య కంబాల నవ్య శ్రీ, కీర్తి ఆర్ట్స్ అకాడమీ బిందు లిమ్మ, మాల్క కొమురయ్య, మురళి, రంజని, రాధిక, అంకి రెడ్డి, భవచ్చరు, అమరేశ్వరి, వెంకట రావు, రోజ రమణి పాల్గొన్నారు.

కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం



- అధ్యక్షుడు పెండ్యాల నగేష్

నవతెలంగాణ - చైతన్యపురి

చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆర్కేపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్-3 లో శ్రీ దుర్గా మల్లికార్జున స్వామికి పూజల అనంతరం కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా గడపగడపకూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లీక్కి ఉర్మిలా రెడ్డి, సాజిద్, కోళ్ల మహేందర్, సిద్దగోని వెంకటేష్ గౌడ్, కిన్నెర కుమార్, కట్కూరు శ్రీకాంత్ గౌడ్, రహీం, సోమన్న, నయీమ్, ఇస్మాయిల్, మనీషా కౌసల్య, అనురాధ, సుశీల, జయమ్మ, యశోద, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ నగర్ ఫేజ్-1లో పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేజ్ -1లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు ఎస్కే మహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్ నేత, ఎల్లయ్య, ఎండి రఫీ, ఎండి హైమద్, ఎండి గౌస్, యూసఫ్ ,లింగయ్య పి, హైమద్, జహంగీర్, జాకీర్, ఫాతిమా, సల్మా, బిబి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడుగురు (బీఆర్ఎస్-4, కాంగ్రెస్- 3) కార్పొరేటర్లు, ఒక కో ఆప్షన్ సభ్యులు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో మంగళవారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాబోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీలో చేరిన 2వ డివిజన్ కార్పొరేటర్ కొంద్రు గౌరి శంకర్, 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, 31వ డివిజన్ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్, 44వ డివిజన్ కార్పొరేటర్ దరంకార్ జ్యోతి కిషోర్, కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలో చేరిన 28వ డివిజన్ జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, 32వ డివిజన్ కార్పొరేటర్లు వేముల నర్సింహా, 36వ డివిజన్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యురాలు వేముల ఎల్లమ్మలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొలను శంకర్ రెడ్డి, గాజుల మధు, సోమేశ్వర్, మద్ది రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు కరుణానిధి, నీలా రవి నాయక్, పెండ్యాల శివపార్వతి, శ్రవణ్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించండి



- ఈటల రాజేందర్

నవతెలంగాణ -నాగోల్

దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలంటే బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి, కమలం పువ్వు గుర్తుకు ఓటేయ్యాలని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కోరారు. మంగళవారం నాగోల్ డివిజన్లోని శుభం కన్వెన్షన్‌లో జరిగిన మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్ మాట్లాడారు. గడిచిన పది సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ విభాగాలలో ఎంత పురోగతి సాధించారో సైనికులుగా మీకు పూర్తి అవగాహన ఉందని గుర్తు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నీటి సుభాష్ రెడ్డి, వివిధ హోదాలలో భారత దేశ రక్షణ శాఖలలో పనిచేసి పదవి విరమణ పొందిన మాజీ సైనిక అధికారులు, మాజీ సైనికులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో ఈటలను గెలిపిద్దాం

- కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా

నవతెలంగాణ - చైతన్యపురి

మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపిద్దామని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా అన్నారు. మంగళవారం చైతన్యపురి డివిజన్‌లో ప్రభాత్ నగర్ ప్రాంతంలో ఈటలను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్ యాదవ్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రుద్రారపు శంకర్, రాంమోహన్, కులదీప్, యశోద, జానకి, వెంకటరమణ పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు మేయర్ పరామర్శ





నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్‌లోని గుడ్ల శ్రీనివాస్ మాతృమూర్తి గుడ్ల దానమ్మ మంగళవారం మృతి చెందారు. ఆమె మృతదేహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట గట్టు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ అల్మాస్గూడలోని రామిడి మల్లారెడ్డి కాలనీకి చెందిన రామిడి భిక్షపతి రెడ్డి(55) మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భిక్షపతి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మేయర్ వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి'



నవతెలంగాణ - హయత్ నగర్

ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరిలో ఓటు అడిగే హక్కు లేదన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు ప్రజలారా ఆలోచించండి, ఆగంకాకండి, ఒక్కసారి అవకాశం ఇవ్వండని కోరారు. ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, యస్దని, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మైనంపల్లి హనుమంతరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల వేళ ముద్రబోయిన శ్రీనివాసరావు కాంగ్రెస్‌లో చేరడంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలిందని చెప్పవచ్చు. గతంలో లింగోజిగూడ డివిజన్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో ముద్రబోయిన శ్రీనివాసరావుకు పోటీ చేసే అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ బీజేపీని బలపరిచింది. దీంతో అప్పటినుండి శ్రీనివాసరావు బీఆర్ఎస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేశారు. లింగోజిగూడ డివిజన్‌లో కాంగ్రెస్ కార్పొరేటర్ ఉన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది.

లింగోజిగూడ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి మెజార్టీ రావడంలో ముద్రబోయిన శ్రీనివాసరావు కీలకంగా వ్యవహరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో శ్రీనివాసరావుకు అనుచర గలము ఉన్నది. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల వేళ శ్రీనివాస్ రావు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ మరింత బలోపేతం అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి. ఎల్బీనగర్‌లో బీసీ నాయకునిగా ముద్రబోయిన శ్రీనివాసరావుకు మంచి గుర్తింపు ఉంది. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ముద్రబోయిన శ్రీనివాసరావును కాంగ్రెస్ లోనికి తీసుకురావడానికి కీలకంగా వ్యవహరించారు.

గతంలో శ్రీనివాసరావు టీడీపీలో కౌన్సిలర్‌గా పని చేశారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ముఖ్య అనుచరునిగా గతంలో ఉన్నారు. టీడీపీలో పనిచేసిన సమయంలో సీఎం రేవంత్ రెడ్డితో పరిచయాలు ఉన్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కార్పొరేటర్స్ గా గెలిచిన వారిలో ఇప్పటి వరకు ఇద్దరు కాంగ్రెస్ లో చేరారు. అప్పుడు సామ రమణా రెడ్డి, ఇప్పుడు ముద్రబోయిన శ్రీనివాస్ రావులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేశారు.

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- చామల కిరణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ - తుర్కయంజాల్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మునగనూర్‌లోని వివిధ కాలనీల అసోసియేషన్ వారితో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలమైన పార్టీగా అవతరించిందన్నారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమైందని మెజార్టీ కోసం మాత్రమే ప్రయత్నం చేయాలని కోరారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఎద్దేవా చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని, మత రాజకీయాలు చేస్తూ ప్రజల్లో లేని అపోహలు సృష్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్మన్ అనురాధ రామిరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చిలుక మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరెందర్ రెడ్డి, మంగమ్మ శివకుమర్, బొక్క రవీందర్ రెడ్డి, నాయకులు కుంట గోపాల్ రెడ్డి, గుత్త వెంకట్ రెడ్డి, నక్క శ్రీనివాస్ గౌడ్, నక్క రమేష్ గౌడ్, దోమలపల్లి అంజయ్య, వాసు, నక్క రాజు గౌడ్, మేతరి దర్శన్, సామ భీంరెడ్డి, పన్నాల మధుసూదన్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిలోన్నర గంజాయి స్వాధీనం

- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న నాగోలు పోలీసులు



నవతెలంగాణ - నాగోల్

కిలోన్నర గంజాయిని స్వాధీనం చేసుకుని.. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగోలు డివిజన్లోని లక్ష్మీనరసింహా స్వామి కాలనీ రోడ్ నెంబర్ 12 సమీపంలో మూసీ నది ప్రాంతంలో మర్రిచెట్టు వద్ద గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలిసింది. వెంటనే నాగోల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ టి.శ్రీనివాస్ పీఎస్ సిబ్బందితో ఘటనా స్థలా నికి చేరుకున్నారు. నిందితులు కోలాటం వెంకట సాయి, బద్ధితి సైమన్, నరేష్ గౌడ్ ముగ్గురు యువకులు గంజాయిని సేవించి, విక్రయ కార్యకలాపాలను జరుపుతుండగా పోలీ సులు దాడి చేశారు. నరేష్ గౌడ్ అనే యువ కుడు పారిపోగా మిగతా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎల్బీనగర్ డీసీపీ సీహెచ్ ప్రవీణ్ కుమార్, ఏసీపీ కృష్ణయ్య గౌడ్ కు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

పదిలో సత్తా చాటిన హైదరాబాద్ లోకల్ జోన్ శ్రీ చైతన్య విద్యార్థులు



నవతెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ శ్రీ చైతన్య హైదరాబాద్ లోకల్ జోన్ పదో తరగతి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారని జోనల్ ఏజీఎం సయ్యద్ ఖాసిం అలీ హర్షం వ్యక్తం చేశారు. డైరెక్టర్లు మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య మంగళవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. స్టేట్ ఎగ్జిక్యూటివ్ అకాడమిక్ కో-ఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ ఉదయని, సిరి, నమన్ ప్రవీణ్ షిండే, సంశ్రిత, సంఘమిత్ర, ఝాన్సీ, శ్రీనిధి, శశాంక్ కీర్తన్, బన్నీ, లిఖిత, కార్తికేయ, నవ్యశ్రీ, అర్జున్ భార్గవ్, సాయి సుధ, 10 జీపీఏ సాధించారని తెలిపారు. జోనల్ అకాడమిక్ కో-ఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ 9 మంది 9.8జీపీఏ, 17 మంది 9.7జీపీఏ, 21 మంది 9.5జీపీఏ, 61 మంది 9జీపీఏకి పైగా సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సుమలత, కళ్యాణి, రాజేందర్, ప్రకాష్ నాథ్, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీనారాయణ ప్రసాద్, నాగరాజు, అకాడమిక్ డీన్స్ రాకేష్, హేమంత్, సాయి, మల్లికార్జున్, సైదులు, శ్రీకాంత్, బి.మల్లికార్జున్, టెన్త్ క్లాస్ ఇన్చార్జులు రాధ, బాలు, అహ్మద్, వెంకన్న, రాము, నరేష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.4లక్షలతో ఉడాయించిన పెట్రోల్ బంక్ హెడ్ క్యాషియర్

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ పీఎస్ పరిధిలోని సాయినగర్‌లో గల కైలాస్ ఫిల్లింగ్ స్టేషన్ లో పనిచేసే హెడ్ క్యాషియర్ రూ.4లక్షలతో ఉడాయించాడు. కైలాస్ ఫిల్లింగ్ స్టేషన్ మేనేజర్ యుధిష్టర్ రెడ్డి కథనం ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన సతీష్ ఆరేండ్లుగా కైలాస్ ఫిల్లింగ్ స్టేషన్లో హెడ్ క్యాషియర్గా పనిచేస్తున్నాడు. మరో క్యాషియర్ వీరేష్ సెలవుపై వెళ్లాడు. బ్యాంకులు సెలవులు ఉంటే డబ్బు పెట్రోల్ బంకు కార్యాలయంలోనే భద్రపరుస్తారు. ఏప్రిల్ 27, 28 బ్యాంకులు సెలవు. ఏప్రిల్ 28 మధ్యరాత్రి దాటిన తర్వాత సతీష్ డబ్బు పెట్రోల్ బంక్ కార్యాలయంలో భద్రపరిచానని వీరేష్కు ఫోన్ చేసి చెప్పి తాళాన్ని కార్యాలయంలో వదిలేసి వెళ్లాడు. 29వ తేదీన ఉదయం మేనేజర్ యుధిషర్ రెడ్డి, వీరేష్లు కార్యాలయంలో డబ్బును లెక్కిస్తే ఉండాల్సిన రూ 8.లక్షల్లో రూ.4లక్షల పైగా డబ్బు తక్కువగా ఉందని తెలింది. దీంతో యుధిష్ఠిర్ రెడ్డి నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుకున్న విలేకర్లు వివరాలు సేకరించే ప్రయత్నం చేయగా నాగోల్ పోలీసులు నిరాకరించారు. కేసు విషయంపై ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యను సంప్రదించగా సాయినగర్ పెట్రోల్ బంకులో క్యాషియర్డ్ డబ్బుతో ఉడాయించాడనే ఫిర్యాదు నాగోల్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిందన్నారు.

'అభివృద్ధి చూసి ఓటేయ్యండి'



నవతెలంగాణ - ఓల్డ్ మలక్‌పేట్

హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని మలక్‌పేట్ ఎమ్మెల్యే బలాల అన్నారు. ఓల్డ్ మలక్‌పేట్‌లోని పలు ప్రాంతాల్లో హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మలక్‌పేట్ అభివృద్ధే లక్ష్యంగా మజ్లిస్ పార్టీ కృషి చేస్తుందని, మరింత అభివృద్ధి కోసం మరోసారి మజ్లిస్ పార్టీని గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు సైఫుద్దీన్, సయ్యద్ అలిమ్, కార్పొరేటర్ ముజఫర్ పాల్గొన్నారు.

కర్మన్ ఘాట్ శ్రీ చైతన్యలో ప్రభంజనం



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు విజయ ఢంకా మోగించారని ప్రిన్సిపల్స్ సయ్యద్ ఖాసిం అలీ, ఫణి మాధవి హర్షం వ్యక్తం చేశారు. దులారి యాదవ్, దీప్తి, యశశ్రీ, అనూష, నేహా గౌడ్, అనుశ్రీ, ఉమిగ్న, శ్రీహిత, భవ్యశ్రీ, సుందర రుచిత 10జీపీఏ సాధించారని అకాడమిక్ డీన్ వెంకటరమణ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ రఘు వంశీ, ఇంచార్జిలు సంధ్య, సతీష్ తెలిపారు. రీజినల్ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 16 మంది 9.8జీపీఏ, 14 మంది 9.7జీపీఏ, 35 మంది 9.5జీపీఏ సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుందర్ సింగ్, కవిత, కల్పన, అజయ్ సింగ్, సోమాచారి, రమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా మంగళవారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. అల్మాస్‌గూడ గ్రామంలోని 24వ డివిజన్ పరిధిలో ఉన్న బూత్ నం: 254, 255, 256లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి వైస్సార్ కాలనీలో గడప గడపకూ తిరుగుతూ గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు జి లక్ష్మయ్య గౌడ్, శ్రీనుచారి, శంకర్, పరమేష్ చారి, కృష్ణ, తిరుపతయ్య శ్రీను, అశోక్, మహేష్ తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి జిల్లా బీజేవైఎం యువ మోర్చా ఉపాధ్యక్షునిగా విజేందర్ రెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా బీజేవైఎం యువ మోర్చా ఉపాధ్యక్షులుగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన లిక్కి విజేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించిన తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మహేందర్‌కు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డికి, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు టి.యధిష్‌కు, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా ఉద్యమాలను స్మరించుకునేదే

మేడే..



నవతెలంగాణ - నాగోల్

పెట్టుబడిదారుల చేతుల్లో శ్రమ దోపిడికి గురైన శ్రామికులు చేసిన ఎన్నో ప్రజా ఉద్యమాలను ఈ మే డే దినోత్సవం స్మరించుకునేలా చేస్తుంది. ఎంతోమంది శ్రామికులు పోరాటం చేసి తమ రక్తాన్ని చిందించి కార్మికులు హక్కులను సాధించుకున్నారు. ప్రపంచంలో ఏ మూలనైనా తమ రెక్కల కష్టంతో పని చేసే వాళ్లంతా కార్మికులే ప్రతి కార్మికుడి సంక్షేమ ముఖ్యం.. వారికంటూ కొన్ని హక్కులు ఉన్నాయి.. వాటి కోసం నిర్దిష్ట పని వేళలు ఉన్నాయి. రోజు కష్టపడి విధులను నిర్వహించే శ్రమజీవుల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి వారు రోజు వారిగా చేసే కష్టాన్ని గుర్తించే లక్ష్యంతో ప్రపంచ వ్యాప్తంగా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే గా పాటిస్తారు. ఈ మేడే ఎన్నో ప్రజా ఉద్యమాలను స్మరించేలా చేస్తుంది. ఈ పోరాటాల ఫలితంగా సాధించు కున్న హక్కులను గుర్తు చేసుకుంటూ వాటిని సక్రమంగా అమలు పరిచేందుకు ఈ మేడే ఉత్సవాలలో కార్మికులకు, కర్షకులకు అవగాహన కల్పిస్తారు. శ్రామికుల ప్రధానమైన హక్కు 8గంటల పని ఒక్కప్పుడు పని వేళలు, విశ్రాంతి అనేది ఉండేవి కాదని ఈ వెట్టి చాకిరి మేము చేయలేమంటూ ఎదిరించి 'పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని నినదించి కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయడం వల్లనే నేడు ప్రతి వేతన జీవి 8గంటలు పని చేసి మిగతా సమయం విశ్రాంతిని పొందుతున్నాడని చెప్పవచ్చు. ఇది శ్రామికుల ఐక్య పోరాటాల వలన సాధించుకున్న విజయాలుగా పరిగణించవచ్చు. కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ వారి పక్షాన నిలుస్తూ కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు ఎల్లవేళలా వెన్నంటూ ఉంటూ ముందు వరసలో నిలుస్తున్నాయి. తమ రెక్కల కష్టాన్ని దోచుకోకుండా శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాల్సిందేనని కోరుతూ అన్ని రంగాలలో పనిచేసే కార్మికులంతా మే డే రోజు కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసు కుంటారు.

మే డే ఎందుకు..?

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఎన్నో ఏండ్లుగా శ్రామిక జన సంఘీభావ చిహ్నంగా.. జీవనాన్ని ఆకాంక్షిస్తూ మేడే జరుపుకుంటున్నాం. అయితే ఈరోజునే ఎందుకు జరుపుకుంటున్నాం అంటే ఆమెరికా, యూరప్ దేశాలలో 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా భారీ పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఈ పరిశ్రమల్లో పనిచేయడానికి కార్మికుల అవసరం ఏర్పడింది. దీంతో ఉత్పత్తి రంగంలో పెట్టుబడిదారులు, కార్మికులు అనే రెండు వర్గాలు పుట్టాయి. పెట్టుబడిదారులు అధిక లాభాలకోసం కార్మికులు శ్రమను దోచుకోవడం మొదలు పెట్టారు. పెట్టుబడిదారులు కార్మికులచే బానిసల్లా పనిచేయించేవారు. పిల్లలు, మహిళలు అనే విచక్షణ లేకుండా గొడ్డు చాకిరీ చేయించేవారు. కనీస వసతులు అని అందరూ భావించే తిండి, బట్ట, గూడు వంటివి కూడా ఉండేది కాదు. రోజుకు 16గంటలపైగా పని చేయించేవారు. కార్మికుల చేత గొడ్డు చాకిరీ చేయించే వారు. ఈ దారుణ చర్యల నేపథ్యంలో కార్మికులలో క్రమక్రమంగా తిరుగుబాటు మొదలైంది. కార్మికులు కోపంతో యంత్రాలను ధ్వంసం చేశారు. ఈ దెబ్బకి ప్రభుత్వాలను వారంతా ఆశ్రయించారు. ఆస్తుల రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. యంత్రాలను ధ్వంసం చేసిన వారికి మరణ శిక్ష విధిస్తూ చట్టం చేసింది. ఈ క్రమంలో కార్మికులు సంఘటి తమయ్యారు. కార్మిక సంఘాల నిర్మాణం ప్రారంభించారు. ఫిలడెల్ఫియా లో మెకా నిక్స్ యూనియన్ 1827లో తమకు 8 గంటల పనిదినం కోసం పోరాటం ప్రారంభించాయి. ఈ ఉద్యమం దావాలంగా వ్యాపించింది. ఈ పోరాటం ఉధృతం కావడంతో యాజమాన్యం దిగివచ్చింది. ప్రభుత్వం 1837లో 10గంటల పని దినాన్ని చట్ట బద్ధం చేసింది. అలా 1886 మే 1న చికాగోలో 8 గంటల పనిదినం కోసం సమ్మె జరిగింది. మూడున్నర లక్షల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో కార్మికులపై మే 3న కాల్పులు జరిపింది. ఆరుగురు కార్మికులు అమరులయ్యారు. కొందరిని పట్టుకొని ఉరి తీశారు. మే 1న ప్రారం భమైన ఈ ఉద్యమం బాల్టిమెన్, న్యూయా ర్క్, వాషింగ్‌టన్, పిట్సు, డెట్రాన్ వంటి పెద్ద నగరాలకు దావానలంలా వ్యాపించింది. కార్మికుల హక్కుల కోసం వీరోచితంగా పోరాటాలు, త్యాగాలు చేశారు. 1889న సోషలిస్టు అంతర్జాతీయ మహాసభ రెండవ ఇంటర్‌నేషనల్ మే 1వ తేదీ కార్మిక దినోత్సవం ప్రకటించింది. ఆ రోజు అన్ని దేశాలలోని కార్మికులు ఏకకాలంలో తమకోర్కెలు ప్రకటించాలని ఆదేశించింది. 1890 మే 1వ తేదీన ఐరోపా దేశాల్లో తొలిసారిగా మేడే జరపడం జరిగింది. అప్పటి నుంచి ఈ రోజు మే డే జరుపుకుంటున్నారు.

కేంద్రానివి
కార్మిక వ్యతిరేక విధానాలు

బీఆర్ఎస్ ఆర్కేపురం కార్మిక విభాగం అధ్యక్షుడు శ్రీరాములు



నవతెలంగాణ - చైతన్యపురి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీరాములు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 12 గంటల పని విధానాన్ని పెంచాలని చూస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యవస్థలకు అప్ప చెప్పడంతో పాటు ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. దేశంలోని కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు ఎవరు కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలతో సంతోషంగా లేరన్నారు. దేశభక్తి గురించి కబుర్లు చెబుతూ ఆచరణలో దేశ విధ్వంసకర విధానాలను కేంద్రం అమలు చేస్తుందని ఆరోపించారు. కూలీలకు జీవన ఆధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా పోరాటాలతోనే
సమస్యలు పరిష్కారం

కార్మిక నాయకులు గౌడెల్లి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

ప్రజా పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని చేవెళ్ల నియోజక వర్గం కార్మిక విభాగం అధ్యక్షులు గౌడెల్లి దామోదర్ రెడ్డి అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయటంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. కార్మికుల చట్టం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. నిరంతరం కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పరిశ్రమల్లో పనిచేయటం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన అనేక కంపెనీలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తూ కార్మికులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం అన్యాయమన్నారు. కార్మికుల చట్టం అమలు చేయకపోవటంతో కార్మికులు అన్యాయానికి గురవుతున్నారని మండి పడ్డారు. దేశ అభివృద్ధికి కార్మికుల కృషి ఎంతో అవసరమన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పోరాటాలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని తెలిపారు.



'కొండ'కు మద్దతుగా
ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడ గ్రామంలో చేవెళ్ల బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.